

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com



పాలకుర్తిలో ప్రత్యర్థులుగా
రేవంత్,ఎర్రబెల్లి



- విభేధాలు మరోమారు బహిర్గతం
- 'ఎర్రబెల్లి' పై రేవంత్ తీవ్ర ఆరోపణలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో పోటీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల మధ్యగా మారింది. గురువారం పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ బహిరంగసభలో రేవంత్‌రెడ్డి 'ఎర్రబెల్లి'పై తీవ్ర ఆరోపణలు చేశారు. 'ఎర్రబెల్లి' వల్లనే నేను జైలు పాలయ్యానని ఆరోపించడమే కాకుండా, నాడు డీలర్‌గా వున్న దయాకర్‌రావు ఇప్పుడు డాలర్ దయాకర్‌రావు అయ్యాడన్నారు. ఝాన్సీ రెడ్డి 80 ఎకరాలు కాలేజీలు, ఆసుపత్రుల కోసం కొనుగోలు చేస్తే 'ఎర్రబెల్లి' వివాదాలు సృష్టించి అడ్డుకున్నాడని ఆరోపించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పాలకుర్తిలో చాకలి ఐలమ్మ స్పూర్తితో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రేవంత్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. టిడిపిలో పనిచేసిన వీరిద్దరి మధ్య వున్న విభేధాలు పాలకుర్తి ఎన్నికల్లో మరోమారు చర్చనీయాంశంగా మారాయి. టిడిపిలో పనిచేసే క్రమంలో రేవంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావుల మధ్య వున్న విభేధాలు రాజకీయంగా కొనసాగుతూనే వున్నాయి. తాజా రాజకీయాల్లో టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి వుండగా, ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్ఎస్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ఇద్దరు వేర్వేరు రాజకీయ పార్టీల్లో కీలక స్థానాల్లో వున్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలు ఇద్దరికీ ప్రతిష్టాత్మకంగా మారాయి. పాలకుర్తి నియోజకవర్గంలో 'ఎర్రబెల్లి'ని ఓడించడానికి తీవ్రంగా కసరత్తు చేశారనేది బహిరంగ రహస్యమే. గత ఎన్నికల్లో 'ఎర్రబెల్లి' 50 వేల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈసారి 'ఎర్రబెల్లి'ని ఓడించడానికి గట్టి అభ్యర్థిని రంగంలోకి దించాలని పక్కా స్కెచ్‌తో రేవంత్ ప్లాన్ చేసి మరీ యశస్వినీరెడ్డి రంగంలోకి దింపడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

పాలకుర్తిలో రచ్చ..

పాలకుర్తి నియోజకవర్గ పోరు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ప్రతిష్టాత్మకంగా మారింది. ఇక్కడి నుండి 7వసారి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పోటీ చేస్తున్నారు. ఇప్పటికే 'ఎర్రబెల్లి' వర్ధన్నపేట నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించి, పాలకుర్తిలోనూ మూడుసార్లు విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు పాలకుర్తిలో 7వసారి పోటీ చేస్తున్నారు. పాలకుర్తి

▸ మిగతా 2లో...



పాలకుర్తి ప్రజలు
కాంగ్రెస్‌పై తిరగబడాలి

- రేవంత్ రెడ్డి బ్రోకర్, ఐటెం సాంగ్
- కేసీఆర్ తర్వాత ఎక్కువసార్లు గెలిచింది నేనే
- ఝాన్సీరెడ్డిని విమర్శించను
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

▸ వివరాలు 5లో...



కాంగ్రెస్‌ని గెలిపిస్తే...
మంచి పాలన అందిస్తాం

కాంగ్రెస్‌ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రజలకు మంచి పాలన అందిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో సీతక్క ప్రజలతో సమావేశం అయ్యారు. ఆ వీధికి చెందిన ఎర్రబెల్లి మనోజ్ కుమార్ పార్టీ కార్యకర్తలకు ఆకర్షితులై పార్టీలో చేరడంతో సీతక్క కండవా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం 200 మంది ప్రజలు పార్టీలో చేరగా సీతక్కవారిని కండువాలు గోపి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీతక్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పది సంవత్సరాల కాలంలో

జిల్లా ఎన్నికల
పోలీస్ పర్యవేక్షకుడిగా 'అంజన్ చక్రబోర్తి'



నవతెలంగాణ- ములుగు

తెలంగాణ శాసనసభ స్థానాలకు జరగనున్న ఎన్నికలలో పోలీసుల యొక్క పాత్ర పనితీరును పర్యవేక్షించుటకు భారతఎన్నికల సంఘం ద్వారా ములుగు

▸ మిగతా 2లో...

జోరుగా నామినేషన్ల పర్వం

- ఒక్క రోజే 111 నామినేషన్లు
- నేటితో ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ



నవతెలంగాణ-వరంగల్

సార్వత్రిక శాసనసభ ఎన్నికలు-2023 నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 12నియోజకవర్గాలకు గాను గురువారం ఒక్కరోజే 111 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు వరంగల్ తూర్పు నియోజ కవర్గంలో నామినేషన్లు గురువారం చాలామంది అభ్యర్థులు ఆర్వోకు దాఖలు చేశారు. మొదటినుండి బుధవారం వరకు నామినేషన్ ప్రక్రియలో నామ మాత్రంగా నామినేషన్లు వేయగా గురువారం ఎక్కువ మొత్తం లో నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి కొండా సురేఖ, స్వతంత్ర అభ్యర్థిగా కొండా మురళీధర్ రావు బిజెపి పార్టీ నుండి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, స్వతంత్ర అభ్యర్థిగా రాజనాల శ్రీహరి, బీ ఎస్పి పార్టీ నుండి పుష్పి తలయ తదితరులు నామినేషన్లు వేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో భరిలో నిలిచే అభ్యర్థులు నేటితో నామినేషన్లు ప్రక్రియ ముగిస్తుంది కనుక ఒక్క రోజు ముందు చాలా మంది నామినేషన్లు దాఖలు అందజేయడానికి అసక్తి కనబరిచారు. బీఆర్ఎస్ రెబల్ రాజనాల శ్రీహరి అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థి రాజనాల శ్రీహరి మొదటగా రెండు సెట్లు వేశారు ప్రస్తుతం రాజనాల శ్రీహరి మరొకసారి స్వతంత్ర అభ్యర్థిగా మూడవ సెట్ దాఖలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు మొదటగా ఒక సెట్టు దాఖలు చేసిన అనంతరం మరొక సెట్టు దాఖలు చేశారు. ప్రధానంగా ఆర్వో నామినేషన్ దాఖలు క్షుణ్ణంగా పరిశీలించి

▸ మిగతా 2లో...



ప్రజాసేవకే అంకితం

- రాజకీయంగా ఎదుర్కోలేకనే ఎర్రబెల్లి కుట్రలు
- కల్వకుంట్ల కుటుంబం చేతిలో తెలంగాణ బంది
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి

▸ వివరాలు 2లో...



పరకాలలో 17న
సీఎం ఆశీర్వాద సభ

- సభాస్థలంను పరిశీలించిన ఎమ్మెల్యే చల్లా

▸ వివరాలు 2లో...

అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం నవంబర్ 10, 2023 www.navatelangana.com

కాంగ్రెస్‌ని గెలిపిస్తే మంచి పాలన అందిస్తాం

మొదటిపేజీ తరువాయి...

ములుగు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉన్నానన్నారు. ప్రతి పల్లెకు గుడిసె గుడిసెకు తిరిగి నా వంతు సహకారాన్ని వారికి అందించానన్నారు. వరదల సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పల్లెల్లోకి వెళ్లి వరద ప్రాంతాల్లోకి దూసుకెళ్లి బాధితులను ఆదుకున్న అన్నారు. ఇతర దేశాల నుండి కూడా నిధులు తెప్పించి నా ప్రజల కోసం ఆ నిధులను ఖర్చు చేశానన్నారు. వరదలు వచ్చి తగ్గుముఖం పెట్టాక అప్పుడు బీఆర్‌ఎస్ నాయకులు గానీ ఇతర పార్టీల నాయకులు గాని గ్రామాల్లోకి వెళ్లి కంటి తుడుపు చర్యలు చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ఒంటరి మహిళ అయిన నేను ఏకపక్షంగా పోరాడుతుంటే ఆయా పార్టీలకు చెందిన నాయకులు నన్ను ఓడించాలని టార్గెట్ చేయడం వారిలో భయంపుచ్చుకుందన్నారు. అయినా వారు చేసేదేమీ లేదన్నారు. చివరికి గెలిచేది కాంగ్రెస్ అని ప్రజలకు భరోసా ఇచ్చారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు గానీ ఇతర పార్టీలు గానీ ఎంత ఇచ్చిన ప్రజలు తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సీతక్క తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు రద్దవుతాయని బీఆర్‌ఎస్ నాయకులు ప్రజల్లో భయం కల్పిస్తున్నారని ప్రజలు వాటిని నమ్మొద్దు అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. వీటితోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ గాంధీ ఆరోగ్య భీమా కింద పది లక్షల రూపాయలను ఇస్తామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మా పార్టీ తరపున సంక్షేమ పథకాలను అందించే విధంగా చర్యలు చేపడతామని భరోసా కల్పించారు. ఇప్పటికే ప్రజలు ములుగు నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీపై నిరాశ నిస్పృహలతో ఉన్నారని ఇక పార్టీ అడగండి పోవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇరుస వడ్ల వెంకన్న జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ ఖాన్ జిల్లా కార్యదర్శి దేవేందర్ టౌన్ అధ్యక్షుడు ఎండి సులేమాన్‌తో పాటు ఆయా మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరకాలలో 17న సీఎం ఆశీర్వాద సభ

నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన దశ్య పరకాల నియోజకవర్గం పట్టణ కేంద్రంలో ఈనెల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న రానున్నట్లు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డు సమీప ప్రాంతంలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణ స్థలాన్ని గుర్తించి ఆశీర్వాద సభ సభకు అనుకూలంగా ఉంటుందని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కానీ విరుగని విధంగా ఆశీర్వాద సభ విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు బాగుండాలని అన్నారు. అందుకు తగినట్లుగా జనాలను సమీకరించే విధంగా నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 17న జరిగే భారీ ఆశీర్వాద సభ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

మళ్లీ విజయం నాదే : చల్ల

త్వరలో జరగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుండి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం తథ్యమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం చల్లా దంపతులు అసెంబ్లీ నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఏడవ రోజు అయినప్పటికీ మంచి ముహూర్తం కావడంతో ఎమ్మెల్యే మొదటగా వరంగల్‌లోని భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పరకాల నియోజకవర్గం మండల కేంద్రాల్లోని అన్ని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పరకాలలోని మలక్పేట గ్రామం లోని శ్రీ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయం లో ఆలయ పూజారి సంపత్ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం తన నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సమేతంగా పట్టణంలోని స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని మొదటగా ఎమ్మెల్యే చర్ల ధర్మారెడ్డి నామినేషన్ వేయగా రెండో సెట్‌గా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్ల జ్యోతి మరో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో భారీగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల పోలీస్ పర్యవేక్షకుడిగా 'అంజన్ చక్రబోర్తి'

చక్రబోర్తి నియమించబడ్డారు. గురువారం జిల్లాకు వచ్చిన అంజన్ చక్రబోర్తి కి జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రస్తుతం వీరు వెస్ట్ బెంగాల్ క్యాడర్‌లో ఏసిబి డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ ఎలక్షన్ ప్రక్రియ ముగింపు వరకు ములుగు జిల్లాలోనే ఉండి చెక్ పోస్టు, ఎన్నికల్లో పోలిస్ శాఖ పనితీరును పర్యవేక్షిస్తానని అవకతవకలు జరిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అవకతవకలు నిరూపణ అయితే చర్యలు తీసుకుంటానని తెలిపారు. అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి రవీందర్,సిఐ కిరణ్, అడ్మిన్ ఆర్ఐ సతీష్, ఆర్ఐ హెూంగార్డ్స్ వెంకటనారాయణ, ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో ప్రత్యర్థులుగా రేవంత్, ఎర్రబెల్లి

మొదటిపేజీ తరువాయి...

నియోజకవర్గం పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, పెద్దవంగర, రాయపర్తి మండలాలున్నాయి. గత ఎన్నికల్లో 'ఎర్రబెల్లి'కి అన్ని మండలాల్లో భారీ ఆధిక్యత వచ్చింది. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి అయ్యాక తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో పాలకుర్తిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఎన్‌ఆర్ఐ ఝాన్సీరెడ్డిని ఆయన రంగంలోకి దించారు. ఝాన్సీ పౌరసత్వం జారీలో వచ్చిన సాంకేతిక కారణాల నేపథ్యంలో ఆమె కోడలు యశస్వినీరెడ్డిని రంగంలోకి దించారు. గత నెల రోజులుగా ఝాన్సీరెడ్డి నియోజకవర్గవ్యాప్తంగా ఒంటరిగానే తన ప్రచారాన్ని సాగించింది. ప్రజల్లో వస్తున్న స్పందనను తమవైపు మళ్లించడానికి యశస్వినిరెడ్డి సైతం తన వాక్చాతుర్యంతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు.

రేవంత్ ఆరోపణలతో వేడెక్కిన రాజకీయం

పాలకుర్తి బిఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఝాన్సీరెడ్డి 80 ఎకరాలు సేవా కార్యక్రమాలకు కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తే 'ఎర్రబెల్లి' వివాదం సృష్టించాడని చేసిన ఆరోపణలు చర్చకు దారితీశాయి. రేవంత్‌రెడ్డి 'ఎర్రబెల్లి'పైనే కాకుండా సీఎం కేసీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. 2009లో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంతోపాటు రాజ్యసభ సీట్లను అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. పోలింగ్‌కు మరో 22 రోజులు గడువుండడంతో రాజకీయాల్లో మరింత తీవ్రమైన ఆరోపణలు తెరపైకి వచ్చే అవకాశం లేకపోలేదు.

ప్రజాసేవకే అంకితం

రాజకీయంగా ఎదుర్కోలేకనే ఎర్రబెల్లి కుట్రలు

కల్వకుంట్ల కుటుంబం చేతిలో తెలంగాణ బంది

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

అమెరికాలో కాదు ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకే అంకితమౌతానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. గురువారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మండల కేంద్రంలో గల ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం జరిగిన భారీ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఝాన్సీ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే కుట్రలు చేశాడని మండిపడ్డారు. పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధి ధ్యేయంగా అమెరికాను వదిలి పాలకుర్తి ప్రాంతానికి వచ్చానని తెలిపారు. గతంలో అమెరికాలో ఉన్నప్పటికీ ఝాన్సీ రెడ్డి కుటుంబం పాలకుర్తి నియోజకవర్గ అభివద్ధితో పాటు తొర్రూరులో విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత నిస్తూ ప్రజలకు సేవలు అందించిందని తెలిపారు.ప్రజలను మోసం చేసేందుకే ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్రలు చేస్తున్నాడని ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మంత్రిగా చలామణి అవుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ ప్రాంత ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులకు ఏమి చేయలేదని ఆరోపించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజల పక్షాన అసెంబ్లీలో ప్రశ్నిస్తానని తెలిపారు. ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించాలని, ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని ప్రజల కోసమే ఖర్చు చేస్తానని తెలిపారు. పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసి విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. 40 ఏళ్లుగా ఎర్రబెల్లి దయాకర్ రావు దోచుకున్నాడని నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రజలు దయాకర్ రావును పర్వతగిరికి పంపించాలని కోరారు. ప్రజలను మరోమారు మోసం చేసేందుకే గహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు పేరుతో ప్రజల మధ్యకు వస్తున్నాడని, మోసాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని తెలిపారు. 1200 మంది బలిదానాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రాలేదని కల్వకుంట్ల కుటుంబంలో ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. నిరుద్యోగ, యువతీ యువకులకు ఉద్యోగాలు రావాలంటే కల్వకుంట్ల కుటుంబం ఉద్యోగాలను రద్దు చేయాలని కోరారు. వైయస్సార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిందని, ఏకకాలంలో రుణమాఫీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండి ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. పాలకుర్తి ప్రజల ఆడబిడ్డగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల మధ్యకు వచ్చానని ప్రజలు ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చాడని విమర్శించారు. పాలకుర్తి ప్రజలే కాంగ్రెస్ పార్టీ కుటుంబమని ఈ ప్రాంత ప్రజలకు గత 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పౌరసత్వాన్ని అడ్డుకున్నప్పుడే కాంగ్రెస్ పార్టీ నైతికంగా విజయం సాధించిందని, ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమిని అంగీకరించాడని తెలిపారు. అంతకు ముందు జరిగిన ర్యాలీలో మహిళలు కోలాటాలు బతుకమ్మలతో యశస్విని రెడ్డికి ఝాన్సీ రెడ్డికి స్వాగతం పలికారు. డప్పు చప్పులతో పాలకుర్తి పురవీధులతో పాటు సభా ప్రాంగణం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా నామినేషన్ల పర్వం

మొదటిపేజీ తరువాయి...

అన్ని సరిగా సరైన పత్రాలు ఉంటేనే తీసుకుంటున్నారు. నామినేషన్ ప్రక్రియ విషయంలో ఆర్వో, ఏ ఆర్ ఓ నామినేషన్ సిబ్బంది బాధ్యత యుతంగా విధులు నిర్వర్తిస్తున్నారు.

కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు

మొదటినుండి బుధవారం వరకు నామినేషన్ ప్రక్రియ నామమాత్రంగా జరిగినప్పటికీ గురువారం ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేస్తారన్న విషయం తెలుసుకొని ఎసిపి బోనాల కిషన్ ఆధ్వర్యంలో ఎక్కువమంది పోలీసులతో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. నేటితో నామినేషన్ ప్రక్రియ ముగియడంతో గురువారం కంటే ఎక్కువగా కేంద్ర భారీ పోలీసు బలగాలను దింపి శాంతియుతంగా నామినేషన్ల ప్రక్రియ జరుగుటకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

మరిపెడ : మహబూబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడవ రోజు నాలుగు నామినేషన్లు దాఖలు అయినట్లు ఆర్వో నరసింహారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 1)సిరోలు మండలం తాళ్ల సంకీస, బిల్యాతాండ గ్రామవాసి బాదావత్ రాజేష్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పీఐ) తరపున నామినేషన్ వేసినట్లు పేర్కొన్నారు. అట్లాగే 2)మరిపెడ మండలం వెంకట్యా తండా గ్రామపంచాయతీ వాసి భాహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి గుగులోతు పార్వతి నామినేషన్ వేశారు. 3)మరిపెడ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాటోత్ రామచంద్రనాయక్ తరపున ఆయన సతీమణి ప్రమీల నామినేషన్ వేశారు , 4)పోరిక ప్రేమీల కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు నాయకులు,ఎన్నికల సహాయ అధికారి తాహా సిల్దార్ సైదులు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నర్సంపేట నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌లు 2, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ 3 మొత్తం 5 నామినేషన్లు దాఖలయ్యాయి.

ములుగు : ములుగు నియోజకవర్గంలో 4 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 1,దనసరి అనసూయ సీతక్క - కాంగ్రెస్,, 2, చంద్రు నాయక్ నునావత్ -మార్క్ లిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్), 3, భూక్య జంపన్న-సమాజ్ వాది పార్టీ, 4, అజ్మీర ప్రహ్లాద్ - భారతీయ జనతా పార్టీ నుంచి నామినేషన్లు వేశారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గం నుంచి 6 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

హనుమకొండ : వరంగల్ పశ్చిమలో స్వతంత్ర అభ్యర్థిగా గుర్రం జక్కయ్య, ధర్మసమాజ్ పార్టీ కోగిల రూప, ఫరూక్ అహ్మద్ హసన్, కాంగ్రెస్ రెబల్ జంగా రాఘవరెడ్డి, బిజెపి నుండి రావు పద్మ,మొత్తం ఈ రోజు 18 నామినేషన్లు మొత్తం 31 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

పరకాల : పరకాల జోరుగా అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ల పర్వంతో గురువారం మంచి రోజు కావడంతో 11 మంది అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు వేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈనెల మూడు నుండి సాధారణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలై నేటికీ ఏడవ రోజు కావడంతో వివిధ పార్టీలను తోపాటు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 27 మంది నామినేషన్లు వేసినట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా గురువారం ఒక్కరోజే 11 మంది నామినేషన్లు వేయగా అందులో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఒక్కొక్కరు రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులు వారి నామినేషన్లను పూర్తి బయోడేటా తో వేసినట్లు తెలిపారు. నేటితో సాధారణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగియనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు

మహబూబాబాద్ : మహబూబాబాద్ నియోజకవర్గంలో 8 నామినేషన్లు గురువారం నాడు దాఖలు అయ్యాయి. ఇంతకుముందు ఆరు నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 14 నామినేషన్లు దాఖలు అయ్యాయి

జనగామ : 2023 సాధారణ ఎన్నికలకు జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఆరో రోజు గురువారం జిల్లాలో లోని మూడు నియోజకవర్గాల్లో 44 నామినేషన్లు దాఖలయ్యాయి. జనగామ నియోజకవర్గంలో 15 స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 15 పాలకుర్తిలో 14 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్లు వేయడానికి ఒకేరోజు మిగిలి ఉండడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఆయా నియోజక వర్గాలలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఎం, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

వర్ధన్నపేట : రాష్ట్రంలో ఈ నేల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను వర్ధన్నపేట అసెంబ్లీ నియోజక వర్గం(107) పోటీ చేసేందుకు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు శుక్రవారం వర్ధన్నపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థానిక సంస్థల అదనప జిల్లా కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడేకు అభ్యర్థులు సమర్పించారు. శుక్రవారం ఒక్కరోజే పదిమంది అభ్యర్థులు నామినేషన్‌లో దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే తెలిపారు. నామినేషన్ సమర్పించిన వారిలో అధికార పార్టీకి చెందిన వర్ధన్నపేట శాసనసభ్యులు బీఆర్‌ఎస్ తరఫున నామినేషన్ సమర్పించారు. భారతీయ జనతా పార్టీ తరుపున కొండేటి శ్రీధర్, భారత చైతన్య యువజన పార్టీ తరుపున ఐత ప్రవీణ్ కుమార్, రొడ్డ మురళి కష్ణ , ధర్మ సమాజ్ పార్టీ, కేఆర్ నాగరాజు తరుపున ఎండీ ఆఫ్సర్ కాంగ్రెస్ పార్టీ, గోల్కొండ కుమార్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ, తాటికాయల సతీష్ బాబు స్వతంత్ర అభ్యర్థిగా, పోతారాజు నర్సింహారాజు స్వతంత్ర అభ్యర్థిగా, ఆర్ నీనా ప్రేమ్ రెడీ రిపీక, తండ్రి వెంకటయ్య ఆమ్ ఆద్మీ పార్టీ, పెద్ద లింగన్నగారి బిక్షపతి తెలంగాణ ద్రావిడ ప్రజల పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పించారు.

బీట్ బజార్‌లో తూర్పు ఎమ్మెల్యే విస్తృత ప్రచారం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 28వ డివిజన్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, నన్నపునేని నరేందర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తో కలిసి వాణిజ్య సముదాయాలకు నిలయమైన పాత బీట్ బజార్లో ఒక్కొక్క దుకాణం మెట్లు ఎక్కుతూ ఓటును అభ్యర్థించారు. ఐదు సంవత్సరాల నుండి తాను చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించిన ఆయన దుకాణాలలో పనిచేసే కూలీలను గుమస్తాలను పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. దుకాణాల యజమానులను కలుసుకొని మళ్ళీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపెడతానని పని చేసే నాయకునికి అవకాశం కల్పించాలన్నారు. ఆయనతోపాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి : పెద్ది

నవతెలంగాణ-చెన్నారావుపేట



బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నివర్గాలను అభివృద్ధి చేసి ఓట్లు అడగడానికి వచ్చానని, మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలో అమ్మినాబాద్, పత్తినాయక్ తండా, సూర్యపేట తండా, ఖాదర్‌పేట, లింగాపురం, కోనాపురం, ఉప్పరపల్లి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారంపెద్దఎత్తున కార్యకర్తలు, మహిళలు బతుకమ్మలతో, డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సాధారణ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా తనను చెన్నారావుపేట ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించారని రెండోసారి కూడా కేసీఆర్ ఆశీర్వాదంతో, నర్సంపేట టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గత పది ఏళ్లుగా ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండి కడుపులో పెట్టుకొని చూసుకున్నానని, తెలంగాణ ఏర్పాటు తర్వాత మారుమూల తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకొని అభివృద్ధికిబాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, బాల్య వెంకన్న, బుర్రి తిరుపతి, జక్క అశోక్, రామ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మురారి రవి, కృష్ణ చైతన్యరెడ్డి, సర్పంచ్ గుండె మల్లయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఓటింగ్‌శాతం పెంపులో విద్యార్థులే కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

పట్టణ ప్రజల్లో ఉత్సాహవంతంగా ఓటుహక్కు వినియోగించుకునేలా విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ప్రావీణ్య ఐఏఎస్ సూచించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖకు సెంట్రల్ బ్యూరోఆఫ్ కమ్యూనికేషన్, వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల స్వీప్ సమన్వయంతో గురువారం ఆంధ్ర విద్యాభివర్ధిని (ఏవీవీ) కాలేజీలో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ రోజు యువత క్రియాశీల పాత్ర పోషించి అందరూ ఓటు వేసేలా చేయాలని ఆమె కోరారు. అర్హత కలిగిన విద్యార్థులు ఓటు నమోదులో ఉత్సాహం కనబరచడం సంతోషంగా ఉందని పేర్కొంటూ అదేరీతిలో పోలింగ్‌రోజున ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. తక్కువ ఓటుశాతం ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం పూర్తి ప్రజాభిప్రాయానికి పరిగణనగా నిలువదని ఆమె తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 90శాతం ఓటు వినియోగం నమోదు అవుతుండగా పట్టణ ప్రాంతాల్లో రాష్ట్ర సగటు కంటే తక్కువ ఓటింగ్ నమోదు అవడాన్ని ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిణి ప్రస్తావించారు.ఈనేపథ్యంలో యువత తాము ఓటు వేసేందుకు ముందు ఉండటమే కాకుండా ఇతరులను సైతం ఓటు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. వృద్ధులు, ఇతరులు ఓటు వేసేందుకు సహకరించాలని సూచించిన జిల్లా ఎన్నికల అధికారిణి ఇలాంటి సహాయక చర్యల్లో పాల్గొనే వారికిఈ మేరకు గుర్తింపుపత్రం సైతం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహకులు సీబీసీ వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, సూరునేని ఐఐఎస్ ఈ సందర్భంగా ప్రారంభ ఉపన్యాసం చేస్తూ గత ఎన్నికల్లో రాష్ట్ర సగటు కంటే తక్కువ ఓటింగ్ శాతం నమోదైన ప్రాంతాలలో మిషన్ 29 పేరుతో ఎన్నికల కమిషన్ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొనగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ తరపున ఏవీవీ కాలేజీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరంగల్, హన్మకొండ జిల్లాలలో ఓటింగ్ శాతం పెరిగేందుకు తొలిసారిగా ఓటు హక్కు పొందిన వారు, యువత కీలక పాత్ర పోషించాలనిసూచించారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగం గురించి కరపత్రాలు సంకల్ప పత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి, డీపీఆర్ఓ ఆయుబ్‌అలీ, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహమూర్తి, కళాశాల కార్యదర్శి, వరంగల్ స్వీప్ ఐకాన్ డాక్టర్ చందా విజయ్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో ఇందిరమ్మ రాజ్యం

- వాగ్ధానాల అమలులో సీఎం కేసీఆర్ విఫలం
- కాంగ్రెస్ పార్టీ నర్సంపేట అభ్యర్థి దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట



ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తుందని నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియా పాయింట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దొంతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను మోసగించాడన్నారు. మరోసారి ఎన్నికల్లో అనేక హామీలను ఇచ్చి ఓట్లేయించుకొని అధికారంలో రావడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో ఆరుగ్యారెంటీ పథకాలను అమలు చేసితీరుతామని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, ఒర్సు తిరుపతి, వేముల సాంబయ్య, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీ భారతి, దండెం రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో 11 మంది స్వతంత్రుల విజయం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1962 నుండి ఇప్పటి వరకు జరిగిన శాసనసభ ఎన్నికల్లో 11 మంది నేతలు స్వతంత్ర ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 1962లో ముగ్గురు, 1967లో నలుగురు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా ప్రధాన పార్టీలపైనే విజయం సాధించారు. 1985, 1989లలో జరిగిన ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి మద్దికాయల ఓంకార్ ఇండిపెండెంట్‌గా రెండుసార్లు విజయం సాధించారు. సీపీఐ(ఎం) నుండి బయటకు వచ్చిన ఓంకార్ ఎంసీపీఐ ప్రాంతీయ పార్టీని స్థాపించి, ఆ పార్టీపైనే పోటీ చేశారు. తాజాగా 2014 లో నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ టికెట్‌ను ఆశించి భంగపడ్డ దొంతిమాధవరెడ్డి రెబల్‌గా రంగంలోకి దిగి తన సమీప టీఆర్ఎస్ ప్రత్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిపై విజయం సాధించారు.

సంవత్సరం	నియోజకవర్గం	గెలిచిన అభ్యర్థి	సమీప ప్రత్యర్థి	పార్టీ
1962	హసన్‌పర్తి	చాడా వాసుదేవరెడ్డి	కె. రత్నమ్మ	కాంగ్రెస్
	వరంగల్	బి. నాగభూషణ్‌రావు	మీర్జాబేగ్	కాంగ్రెస్
	వర్ధన్నపేట	కె. లక్ష్మీనర్సింహారెడ్డి	పిఆర్.రావు	సిపిఐ
1967	వరంగల్	టి.ఎస్. మూర్తి	బి.నాగభూషన్‌రావు	కాంగ్రెస్
	వర్ధన్నపేట	టి. పురుషోత్తంరావు	పి. ఉమారెడ్డి	కాంగ్రెస్
	ములుగు	సంతోష్‌చక్రవర్తి	పి. రామనర్సయ్య	సిపిఎం
	స్టేషన్‌ఘన్‌పూర్	తోకల లక్ష్మారెడ్డి	టి.హయగ్రీవాచారి	కాంగ్రెస్
1972	చెన్నూరు	కె. మధుసూదన్‌రెడ్డి	ఎన్.విమలాదేవి	కాంగ్రెస్
1985	నర్సంపేట	ఎం. ఓంకార్	ఎం.ఉపేందర్‌రావు	కాంగ్రెస్
1989	నర్సంపేట	ఎం. ఓంకార్	ఇ.జనార్ధన్‌రెడ్డి	కాంగ్రెస్
2014	నర్సంపేట	దొంతి మాధవరెడ్డి	పి.సుదర్శన్‌రెడ్డి	టిఆర్ఎస్

వరంగల్‌కు చేరుకున్న ఎన్నికల జనరల్

నవతెలంగాణ-వరంగల్



అసంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ జిల్లాకు కేటాయించిన ఎన్నికల జనరల్ సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముఘరాజన్ వరంగల్ కు చేరుకున్నారు. హన్మకొండ గురువారం ఎన్ఐటి అతిథిగృహంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య ఆయనను కలిసి పూల మొక్క అందించిస్వాగతం పలికారు.

ప్రధాన రహదారిపై గుంత పూడ్చివేత

'నవ తెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-చెన్నారావుపేట



నర్సంపేట-నెక్కొండ ప్రధాన రోడ్డు పాతముగ్దంపురం గ్రామ శివారు లోగల లోలెవెల్ బ్రిడ్జిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని రోడ్డుపై ప్రయాణిస్తున్నారు అనే నవతెలంగాణ కథనానికి అధికారులు స్పందించి గురువారం మరమ్మత్తులు చేపట్టారు.

వరంగల్ తూర్పులో కాంగ్రెస్ గెలుపు ఖాయం : కొండా

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థిని కొండా సురేఖ అన్నారు. గురువారం వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నుండి కొండా సురేఖమురళి, ఆర్ఓ షేక్‌రి జ్వాన్‌బాషాకు నామినేషన్ దాఖలు అందజేసిన అనంతరం విలేకరుల సమక్షంలో మాట్లాడారు.ప్రజలకోసం పనిచేస్తున్నాం, వారే చేయి గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపిస్తారన్నారు. వరంగల్ తూర్పులో మేమున్నప్పుడే అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణలో కెసిఆర్ రాబంధుల కుటుంబానికే లాభం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. అసలైన ఉద్యమకారులు క్యాబినెట్లో లేరని అన్నారు. కెసిఆర్ రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్నారని అన్నారు.బీ ఆర్ఎస్ కు ఓటు వేస్తే, భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. కాంగ్రెస్ మీటింగ్ ఉంటే ముందు రోజే నాయకులను బెదిరిస్తూ కాల నీలో తిరగకుండా ఇళ్లల్లోనే ఉండాలని కాంగ్రెస్ మీటింగ్‌కు ఎవరు వెళ్లొద్దని బీ అర్ ఎస్ నాయకులు చెప్పడంతోపాటు సంక్షేమ పథకాలు రావని భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, బీ ఆర్ ఎస్ నాయకులది సరైన పద్ధతి కాదన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి 38వ డివిజన్లో బోర్లు వేయిస్తున్నారన్నారు. ప్రజల తీర్పు ముందుందని అన్నారు.

అభివద్ధి బాగు కోసం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ వైపు ఓటర్లు ఉంటారని అన్నారు. ఎమ్మెల్యే తప్పుడు కేసులు పెట్టి నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రేషన్ షాపుల్లో పది రకాల వస్తువులు ఇవ్వాలని, పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని ప్రజలు కోరుకుంటే, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. ఎక్కడి నిధులు అక్కడే ఆగిపోయాయనీ, కోట్ల రూపాయలు అప్పుతేవడంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మనిషికి రెండున్నర లక్షల అప్పు తెచ్చి పెట్టాడని అన్నారు. తూర్పు ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ సుస్మితపటేల్, నల్గొండ రమేష్, మీసాల ప్రకాష్, మోతిలాల్ నాయక్, దాసరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
హనుమకొండ
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

ఆశీర్వాద సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజక వర్గం కేంద్రంలో సీఎం కేసీఆర్ ఈనెల 17న ప్రచార కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో సమావేశ స్థలిని గురువారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. గురువారం పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డు సమీప ప్రాంతంలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణ స్థలాన్ని గుర్తించి ఆశీర్వాద సభకు అనుకూలంగా ఉంటుందని పరిశీలించారు ఈ సందర్భంగా రాష్ట్రంలో కనివినిఎరుగని విధంగా ఆశీర్వాద సభ విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు బాగుండాలని అందుకు తగినట్లుగా జనాలను సమీకరించే విధంగా నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ డీడీ క్లియరెన్స్‌కు రంగం సిద్ధం

- ఎన్‌పీడీసీఎల్ కార్పొరేషన్‌కు రూ.1.42 లక్షల ఆదాయం
- విద్యుత్ స్తంభం పునరుద్ధరించాలని యజమానికి నోటీసులు
- నాగారం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ తరుణ్ వెల్లడి

నవతెలంగాణ-హసన్‌పర్తి


ఎన్‌పీడీసీఎల్‌లో అధికారుల లంచావతారం
- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పులో చేతివాటం
- డీడీల పేరుతో ఘరానా మోసం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

'ఎన్‌పీడీసీఎల్‌లో అధికారుల లంచావతారం'.. విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ మార్పులో చేతివాటం.. డీడీల పేరుతో ఘరానా మోసం... చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు శీర్షికన 'నవతెలంగాణ' దినపత్రికలో గురువారం ప్రచురితమైన వార్తా కథనానికి విద్యుత్ ఏఈ తరుణ్‌కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన 'నవతెలంగాణ' దినపత్రిక విలేఖరి సంజీవ్‌తో మాట్లాడారు. నాగారం సబ్ స్టేషన్ పరిధి పెంబర్తి ఐపీఎస్ స్కూల్ ముందు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ షిఫ్టింగ్ కోసం పాఠశాల యజమాని పేరు మీద షిఫ్టింగ్ కోసం తీసిన రూ. 1.42లక్షల డీడీ క్లియరెన్స్ కోసం ఎన్‌పీడీసీఎల్‌కు పంపడం జరిగిందని తెలిపారు. పని ఒత్తిడి వల్ల డీడీ క్లియరెన్స్, ఎస్టిమేషన్, వర్క్‌ఆర్డర్, టెండర్, అగ్రిమెంట్ చేయించలేక పోయామని త్వరలోనే వాటికి సంబంధించి పూర్తి ఫార్మాలిటీస్ పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే హసన్‌పర్తి మహాత్మాగాంధీ పూర్వ పాఠశాల సమీపంలో డీసీఎం వ్యాను ఢీకొని విద్యుత్ స్తంభం విరిగి లారీ డ్రైవర్ వల్ల జరిగిన నష్టానికి రూ.12వేలకు పైచిలుకు చెల్లించేందుకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా విరిగిన విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త విద్యుత్ స్తంబంతో పాటు విద్యుత్ తీగలను పునరుద్ధరించి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యుత్ స్తంభం విరగడానికి కారణమైన లారీ యజమానికి విద్యుత్ పునరుద్ధరణకు కావాల్సిన ఖర్చులను ఎస్టిమేషన్ వేసి నోటీసులు జారీ చేసినట్లు ఏఈ తరుణ్ కుమార్ తెలిపారు. ఈ చెల్లింపులపై త్వరలోనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉరివేసుకొని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉరివేసుకొని బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థినీ ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం హసన్‌పర్తిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి కథనం ప్రకారం మండలంలోని బిగుళ్ల అశోక్ పెద్దకూతురు వర్ష (21) నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. ప్రస్తుతం గత రెండునెలలుగా ఇంటివద్దే ఉంటూ ఆన్‌లైన్ తరగతులకు హాజరవుతుంది. బిటెక్ పూర్తిఅవుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు వర్షకు పెళ్లి చేసేందుకు సిద్ధపడ్డారు. దీంతో తనకు పెళ్లి ఇప్పుడే అవసరం లేదని వర్ష వారించింది. తనకు ఇప్పుడే పెండ్లి అవసరం లేదని తేల్చిచెప్పడంతో తల్లిదండ్రులు పెండ్లి సంబంధాలు చూస్తుండడంతో గత వారం రోజులుగా మనస్థాపంతో బాధపడుతోంది. ఈ క్రమంలోనే ఈ నెల 8వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బయటకు వెళ్లి తిరిగి వచ్చిన తల్లిదండ్రులకు వర్ష కొనఊపిరితో ఫ్యానుకు వేళాడుతూ కనిపించింది. దీంతో వెంటనే 108 అంబులెన్స్ వాహనానికి ఫోన్ చేసి చికిత్సకోసం ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

అనుమతులు లేని ఇల్లు కూల్చివేత

నవతెలంగాణ-దామెర



దామెర మండల కేంద్రంలో సర్వే నెంబరు 328/డి/2 లో శ్రీమతి పోల్సాని విమల భర్త రవీందర్‌రెడ్డి గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం పనులు చేపట్టడం జరిగినది. నిర్మాణ పనులకు సంబంధించి గ్రామపంచాయతీ నుండి నోటీసులు జారీ చేసినప్పటికీ వారు అనుమతులు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడం వలన అట్టి అక్రమ నిర్మాణాన్ని జెసిబి సహాయంతో మండల పంచాయతీ అధికారి రంగాచారి ఆధ్వర్యంలో తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ బొబ్బిలి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'పశ్చిమ' ప్రజలు మరోసారి ఆశీర్వదించాలి : దాస్యం వినయ్

- మీ దీవెనలతో నేడు బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నా



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఐదవసారి నేడు నామినేషన్ వేస్తున్నానని ప్రజలు మరోసారి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని వల్లే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ విజ్ఞప్తి చేశారు.గురువారం హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇప్పుడు రానున్న రోజుల్లో ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉంటానని పార్టీ పటిష్టతకై పాటుపడుతూ నిబద్ధతతో పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలా పనిచేస్తున్నానన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నా నిబద్ధతను గుర్తించి 2009 నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశాలు ఇస్తున్నారని ఐదోసారి నన్ను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు గెలిపించాలని కోరారు. స్వరాష్ట్ర సాధనకై కేసీఆర్ పిలుపుతో ఎమ్మెల్యే పదవికి సైతం రాజీనామా చేసి రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో భాగస్వామ్యుడను అయినందుకు గర్విస్తున్నానని అన్నారు.ఉద్యమంలో రైల్ రోకో, సడక్‌బంద్, వంటావార్పు, అసెంబ్లీపై నల్ల జెండా పాతి వినూత్న రీతిలో ఉద్యమాన్ని ఉధృతం చేశానని కోట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమాన్ని జొడెద్దులుగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఒక విభిన్నమైనదని మేధావులు, ఉద్యోగులు,వ్యాపారులు, జర్నలిస్టులు కూలీలు, ఆటో డ్రైవర్, కార్మికులు నియోజకవర్గంలో ఉన్నారని ఇప్పుడు తిరుగుతున్న ప్రతిపక్ష పార్టీలు కరోనా సమయంలో ఏ ఒక్కరినీ పట్టించుకున్న పాపన పోలేదని గుర్తు చేశారు.హనుమకొండ నగరం ఇప్పుడు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని అప్పటికి ఇప్పటికీ రోడ్లు డ్రైనేజీలు, పార్కులు, కమ్యూనిటీ హాలు డివిజన్ లలో కాలనీల సుందరీకరణ చేశామన్నా రు. హనుమకొండ నగరాన్ని ఎడ్యుకేషన్ హబ్, ఐటీహబ్, హెల్త్‌హబ్‌తో పాటు ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దామని నియోజకవర్గంలో దాదాపు ప్రతి ఇంటికి కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమం అందిందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కొన్ని వేలమందికి సీఎం సహాయనిధి కింద ఆర్థిక భరోసాను అందించామని ఇప్పుడు ఏదో ఎన్నికలు వచ్చాయని ప్రతిపక్ష పార్టీలు పిచ్చిపిచ్చి వేషాలువేస్తూ పొంతనలేని ప్రకటనలు చేస్తున్నారన్నారు.

ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన మోడీ మొన్నసభలో ప్రసంగిస్తూ మా సభలో పకోడీలు గారెలు అమ్ముకుని బతికేవాళ్లే చాలామంది ఉన్నారు అంటున్నారరని, నిన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఒక ఇంటర్వ్యూలో చిరు వ్యాపారస్తులు అందరిని ఒక కాంప్లెక్స్ పెట్టి 8 గంటల చొప్పున షిఫ్ట్‌లవారిగా విధులు వేస్తామంటూ వారి మనోభావాన్ని దెబ్బ తీసే విధంగా హేళన చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానే అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జన్ను జఖర్యా, నర్లగిరి రమేష్, కపిలవాయి రాంబాబు, నల్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశాం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండలంలోని దామెర, చింతలపల్లి, ఇంద్రనగర్, గోపాల్పూర్, బావుపేట్, ఆరెపల్లి, గుంటూరుపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో సతీష్ కుమార్, మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి సతీష్ కుమార్‌కు మంగళ హారతులతో డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం తెలంగాణ రాకముందు హుస్నాబాద్ ప్రాంతం మెట్టప్రాంతంగా ఉండి, పంటలకు నీరు అందేది కాదు కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పంటలకు నీళ్లు అందిస్తూ రైతుల కండ్లల్లో ఆనందాన్ని చూసామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందించి అన్నివర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కేసిఆర్ కృషి చేశారని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు, గృహలక్ష్మి రైతులకు 24 గంటల ఉచిత కరెంటు లాంటి అనేక పథకాలను ప్రజల అందించామన్నారు.

తెలంగాణ రాకముందు హుస్నాబాద్ నియోజకవర్గం ఎలా ఉండే తెలంగాణ వచ్చిన తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గం ఎలా ఉంది అని ప్రజలు ఒక్కసారి గమనించాలని కోరారు. ప్రజలంతా మరోసారి తనను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీ మేకలస్వప్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, రైతు బంద్ సమన్వయ సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి,, వివిధ గ్రామాలపార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ గల్లంతే

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అడ్రస్ గల్లంతవుతుందని టీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని హైబత్‌పల్లి గ్రామం నుండి వివిధ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో చేరడంతో వారికి పార్టీ కండువాకప్పి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వస్తే నియంత పాలన వస్తుందని త్వరలోనే కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పార్టీ అని అన్నారు గత కాంగ్రెస్ పార్టీ నాయకుల వల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయిందని అన్నారు ఈ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేది టీఆర్ఎస్ పార్టీని కారు జోష్ ను ఎవరు ఆపలేరు అని ప్రజలంతా ఐక్యత బాధ్యతతో మీ ధర్మారెడ్డిని గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు అసంబ్లీ నియోజకవర్గంలో ఈరోజు (గురువారం) 14 మంది అభ్యర్థులు 16 నామినేషన్లు వేశారు.నామినేషన్ ప్రారంభం నుండి నేటి వరకు మొత్తం 24 మంది అభ్యర్థులు 27 నామినేషన్లు దాఖలు చేశారు.గురువారం వరంగల్ (తూర్పు) నియోజక వర్గం నుండి న్యూ ఇండియా పార్టీ (ఎన్ఐపి)తరపున పనికేల శ్రీనివాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్సి)పార్టీ తరపున కొండా సురేఖ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్సి)పార్టీ తరపున కొండా మురళీధర్ రావు, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వావిలాల రాజేందర్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బోళ్ళ రామకష్ణ, బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, స్వతంత్ర అభ్యర్థి రాజనాల శ్రీహరి వేరువేరుగా మరొక సెట్ దాఖలు అందజేశారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి గా ట్రాన్స్ జెండర్ పుష్పిత లయ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి గా సిద్దం నరేష్, స్వతంత్ర్య అభ్యర్థి గా పల్లకొండ మల్లీశ్వరి, స్వతంత్ర్య అభ్యర్థి గా పబ్బా భాను లక్ష్మణ్, స్వతంత్ర్య అభ్యర్థి గా ఎదులాపురం కార్తీక్, స్వతం త్ర్య అభ్యర్థి గా ఆడేపు నగేష్, ధర్మ సమాజ్ పార్టీ తరపున కడల ప్రసాద్, ఇండిపెండెంట్ అభ్యర్థులు గా తోట లింగమూర్తి, పోలేపాక చంద్రకళ నామినే షన్లు అందజేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జనగామ

శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

ఎన్నికల జనరల్ అబ్జర్వర్‌గా రవిష్ గుప్తా నియామకం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికలు-2023 కోసం స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా ఐఏఎస్ అధికారి రవిష్ గుప్తాను ఎన్నికల సంఘం నియమించింది. గురువారం ఆయన జిల్లా కేంద్రానికి రావడంతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యతో కలిసి ఆయన జిల్లాలోని ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా స్థితిగతుల గురించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు ఏసిన వీడియో సర్వేలైన్ సిస్టం, మీడియా సెంటర్, కంట్రోల్ రూంలను తనిఖీ చేసి నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెయిడ్ ఆర్టికల్స్ గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్‌కుమార్, చంద్రశేఖర్, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ ఎఒ రవీందర్ పాల్గొన్నారు.

పాలకుర్తి ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడాలి

- రేవంత్ రెడ్డి బ్రోకర్, ఐటెం సాంగ్
- కేసీఆర్ తర్వాత ఎక్కువ సార్లు గెలిచింది నేనే
- ఝూన్సీ రెడ్డిని విమర్శించను : మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ప్రజలు కాంగ్రెస్‌పై తిరగబడి నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో సాక్షాత్తు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కార్యకర్తలను తన్నడాన్ని ఖండించారు. పాలమూరు నుండి వచ్చిన రేవంత్ రెడ్డి పాలకుర్తి ప్రజలను తన్ని అవమాన పరిచాడని తెలిపారు. ప్రజలను తన్నిన రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తూ బ్రోకరిజం పేరుతో పెయింటర్‌గా పనిచేస్తూ కోట్లకు పడగలెత్తాడని తెలిపారు. రేవంత్ రెడ్డికి రేటెంత రెడ్డి అనే బిరుదు ఉందన్నారు. రేవంత్ రెడ్డి మొదటినుండి ఐటెం సాంగ్‌గా వ్యవహరిస్తాడని ప్రజలను మోసం చేయడంలో రేవంత్ రెడ్డిని మించిన వ్యక్తి మరొకడు లేడని విమర్శించారు. తరాలనుండి మా కుటుంబం భూస్వాముల కుటుంబమేనన్నారు. సీఎం కేసీఆర్ తర్వాత ఎక్కువసార్లు గెలిచింది తానేనని తెలిపారు. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ వ్యవసాయ రంగానికి అందిస్తున్నామని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మూడు నుండి ఐదు గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అమెరికాలో తెలంగాణ రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుంది తెలిపారని పాలకుర్తి బహిరంగ సభలో 24 గంటల కరెంటు ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడంపై తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పాలకుర్తిలో అభివృద్ధి జరగలేదని ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి కారులో తిరిగితే అభివృద్ధి కనబడదని హెలికాప్టర్‌లో తిరిగి అభివృద్ధిని చూడాలని తెలిపారు. ప్రస్తుతం పాలకుర్తి ప్రజలు తన వెంటే ఉన్నారని భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని అన్నారు. మహిళల సంక్షేమానికి మహిళలను ఆర్థికంగా ఎదిగించాలని లక్ష్యంతో ఉచిత కుటుంబ కేంద్రాలను ఏర్పాటు చేశామని యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించామని తెలిపారు. ఝూన్సీ రెడ్డిని విమర్శించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, జీసిసి మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీ నాయక్, పాలకుర్తి,కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు,ముస్కు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, చిక్కుడు రాములు, డాక్టర్ మేడారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది : ఉషా దయాకర్

ప్రజాసంక్షేమమే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుందని ఎర్రబెల్లిట్రస్టు చైర్‌పర్సన్ ఉషా దయాకర్ తెలిపారు. గురువారం మండలంలోని వల్మిడి,ముత్తారం గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో మంత్రి ఎర్రబెల్లి అభివృద్ధి చేశాడని తెలిపారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్కు దక్కిందన్నారు. మంత్రి ఎర్రబెల్లి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో ఏడు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-పాలకుర్తి

సాధారణ ఎన్నికల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏడు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆర్వో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి మామిడాల యశస్విని రెడ్డి, బిజెపి నుండి లేగ రామ్మోహన్ రెడ్డిలతో పాటు వివిధ పార్టీల నుండి పులిగిల్ల బిక్షపతి, నుణావత్ రాజ్ కుమార్,వాంకుడోత్ నరేందర్, భూపాల్ గౌడ్, బానోతు భాస్కర్‌లు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నుండి 17 మంది నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం నేలపోగుల గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీకి చెందిన కురుమ సంఘం అధ్యక్షుడు నోముల సత్తయ్యతో పాటుగా మరికొంత మంది నేతలను బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సముద్రాల అబ్బయ్య, మరాఠీ అబ్బాసాయిలు, తుర్పాటి ఆంజనేయులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుసరి గణపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెంతన ప్రభాకర్, వట్టిపల్లి సంపత్, గుగ్గిల హరికృష్ణ, బక్కి రాజు, బెల్లంకొండ శ్రీను, వడ్లకొండ పెంటయ్య ఉన్నారు.

పీడిత ప్రజల గొంతుక సీపీఎం

- మోకు కనకారెడ్డిని గెలిపించండి
- బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించండి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబాస్



నవతెలంగాణ-జనగామ

పీడిత ప్రజల గొంతుక సీపీఎం అని ఆపార్టీ అభ్యర్థి మోకు కనుక రెడ్డిని గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబాస్ కోరారు. సీపీఎం పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కనకారెడ్డి నామినేషన్ సందర్భంగా కామాక్షి ఫంక్షన్ హాల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా అబ్బాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఎం అభ్యర్థిని ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని, తద్వారా ప్రజా పోరాటాలకు మరింత బలం చేకూరుతుందన్నారు. సీపీఎం జనగామ శాసనసభ నియోజకవర్గంలో పోటీ చేస్తుందని, అభ్యర్థిగా నిరంతరం పోరాటాలలో అనేక ఉద్యమాలు నిర్మించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మోకు కనకారెడ్డి పోటీ చేస్తున్నారని, ఎన్నికల్లో సీపీఎంను గెలిపించండి శాసనసభకు పంపించండి, వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక, సామాజిక పోరాడే శక్తులను బలపరచండి, బీజేపీ దాని మిత్రులను ఓడించండి అనే మూడు నినాదాలతో పోటీ చేస్తుందన్నారు.నాడు జరిగిన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డమీద ఎర్రజెండా నాయకత్వంలో అనేక ప్రజా పోరాటాలు నిర్మిస్తున్నామని విజయాల సాధిస్తున్నామన్నారు. ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి మోకు కనకారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, కాసు మాధవి, సిద్దిపేట జనగామ జిల్లాల కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి కళావతి, ఇర్రి అహల్య, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, సాంబరాజు యాదగిరి, రాళ్ల బండి శశిధర్, బీ శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండలాల, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, భూక్యా చందు నాయక్, జోగు ప్రకాష్, సుంచు విజయేందర్, బోడ నరేందర్, బెల్లంకొండ వెంకటేష్, ఉపేందర్, చిట్యాల సోమన్న, పొదల నాగరాజు, ఎండి అజారుద్దీన్, కే.వెంకటేష్, సిహెచ్ రవికుమార్, కే.యాకయ్య, ఏ.యాదగిరి, బి.కృష్ణారెడ్డి, ఎస్.భాస్కర్, ఆర్.నాగరాజు, దాసరి ప్రశాంత్, సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, ఎండి దస్తగిరి, మండల కార్యదర్శి జి.మహేందర్, పి.అంజయ్య, సాధం రమేష్, మాచర్ల సారయ్య, భూక్య యాకన్న, రాథోడ్, కళ్యాణ లింగం, సానుభూతిపరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తా

- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి
- కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి సింగపురం ఇందిర



నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ, నిరంతరం అభివృద్ధికి పాటుపడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని స్టేషన్‌ఘన్పూర్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కేజీ తండా, టీబి తండా, కస్నాతండా, దుర్గానాయక్ తండ, రేగడి తండా, ఏబి తండా, తిమ్మంపేట, తమ్మడపల్లి, ఉప్పుగల్లు గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి తండాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ 6గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందో...? టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చెప్పాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు ముక్తర్ అలీ, ఆయాగ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనపై ప్రజలు విరక్తి చెందారు

స్టేషన్‌ఘనపూర్ : కేసీఆర్ అరాచక పాలనపై ప్రజలందరూ విరక్తి కలగడంతో కాంగ్రెస్‌లో ఎక్కువ సంఖ్యలో చేరుతున్నారని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు, జేఏసీ చైర్మన్ రహ్మతుల్లా, మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పెద్దపూండ్ర స్వాతి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో గురువారం చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ బీఆర్ఎస్ మోసపూరిత హామీలు నమ్మొద్దన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కత్తుల కట్టయ్య, ఎంపిటిసి సింగపురం దయాకర్, జ్యోతి రెడ్డి, వడ్లూరి మౌనిక, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-లింగాల గణపురం

మండల కేంద్రంలో సేషన్‌ఘన్పూర్ అభ్యర్థి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు సింగపూర్ ఇందిర ఆదేశాల మేరకు గ్రామ శాఖ శాఖ అధ్యక్షుడు బొట్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాదం విజయ మనోహర్, ఎంపిటిసి కేమిడి బిక్షపతి, లింగాల గణపురంమాజీ సర్పంచ్ కామెడీ సాయి మల్లయ్య, పడితే కృష్ణ, ఓబి సెల్ అధ్యక్షుడు బెజ్జం ఆంజనేయుడు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గుమ్మడవెల్లి ఆంజనేయులు,పెంట శ్రీనివాస్, మైనారిటీ నాయకులు ఇస్మాయిల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో గురువారం చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు శివకుమార్, అనిల్, మోహన్, సంపత్, దీలీప్‌రెడ్డి, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు

వైఎస్ఆర్‌పీసీ నుండి చేరికలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వైఎస్ఆర్ కాంగ్రెస్ జనగామ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్‌లో గురువారం భారీగా కార్యకర్తలు, నాయకులు చేరారు. వైఎస్ఆర్ సిపి500 మంది కార్యకర్తలకు కొమ్మూరి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో స్థానికులకు మాత్రమే అవకాశం ఉంటుందని, స్థానికేతరులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్‌సత్యనారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ రాందయాకర్‌రెడ్డి, జమాల్ షరీఫ్, గిరి కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అట్టహాసంగా కొమ్మూరి నామినేషన్

- కార్యకర్తల భారీ ర్యాలీ, సర్వమత ప్రార్థనలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కుటుంబ సభ్యుల ఆశీర్వచనాలతో మహిళలు మంగళహారతులు పట్టగా మద్దతుదారులతో, కార్యకర్తలతో భారీ ర్యాలీగా వెళ్ళి కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్థానిక ఆర్డీఒ కార్యాలయంలో ఆర్డీఒ మురళీకృష్ణకు అట్టహాసంగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా తన నివాస గృహంలో భార్య అరుణ, కుమారుడు ప్రశాంత్‌రెడ్డి, కోడలు దివ్య మరో కుమారుడు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి తదితర మహిళలు మంగళహారతులు పట్టారు. అక్కడే ముస్లిం పెద్దలు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. నాయకులు, కార్యరకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని దారి పొడువునా ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఈ సారి ఎన్నికల్లో సీపీఐ పార్టీ మద్దతు ఇస్తుండడంతో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు సిహెచ్ రాజారెడ్డి కూడా నామినేషన్ సమయంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వెంట ఉన్నారు. మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు సత్యనారాయణరెడ్డి, సుధాకర్, మాజీ వైస్ చైర్మెన్ కంచె రాములు, మాజీ కౌన్సిలర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకు ముందు వైఎస్సార్‌సిపి జనగామ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

మానుకోట కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ దాఖలు చేసిన రమేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా గూడూరు మండలానికి చెందిన నునావత్ రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ నామినేషన్ వేయడం నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గూడూరు మండలం రాముల తండాకు చెందిన రమేష్ నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రమేష్ నాయక్ గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కలిగిన నాయకుడిగా ఉన్నారు. గత మూడు దశాబ్దాలుగా ఏ పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్‌లోనే ఉన్నాడు. రమేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా,రాములు తండా సర్పంచ్‌గా, మండలం పరిషత్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి నామినేషన్ వేయడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొంత అయోమయ పరిస్థితి నెలకొంది.



మానుకోటలో ఎనిమిది నామినేషన్లు

14కు చేరిన మొత్తం నామినేషన్లు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం మొత్తం ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి గతంలో ఆరు నామినేషన్లు కాగా గురువారం ఎనిమిది నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 14 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా గూడూరు మండలానికి చెందిన నునావత్ రమేష్ నామినేషన్ వేశారు. భారతీయ జనతా పార్టీ తరపున రెబల్ అభ్యర్థిగా భూక్య బాలు నాయక్ నామినేషన్ వేశారు. బహుజన సమాజ్ పార్టీ నుంచి గుగులోత్ శేఖర్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా భూక్య కమ్యూనిస్టు పార్టీ నామినేషన్ వేశారు. కమ్యూనిస్టు పార్టీ తరపున జాటోత్ బిచ్చ నాయక్ నామినేషన్ వేశారు.స్వతంత్ర అభ్యర్థిగా ధరావతి వెంకన్న నామినేషన్ వేశారు. ధర్మసమాజ్ పార్టీ నుంచి జాటో చక్రవర్తి నామినేషన్లు దాఖలుచేశారు. .

ఏడవ రోజు అసెంబ్లీకి నాలుగు నామినేషన్లు: ఆర్వో

నవతెలంగాణ-మరిపెడ





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడవ రోజు నాలుగు నామినేషన్లు దాఖలు అయినట్టు ఆర్వో నరసింహారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిరోలు మండలం తాళ్ల సంకీస, బిల్యాతండా గ్రామవాసి బాదావత్ రాజేష్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ) తరపున నామినేషన్ వేసినట్టు పేర్కొన్నారు. అట్లాగే మరిపెడ మండలం వెంకట్యా తండా గ్రామపంచాయతీ వాసి భాహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి గుగులోతు పార్వతి నామినేషన్, మరిపెడ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాటోత్ రామచంద్రనాయక్ తరపున ఆయన సతీమణి ప్రమీల నామినేషన్, పోరిక ప్రేమీల కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు నాయకులు, ఎన్నికల సహాయ అధికారి తాహసిల్దార్ సైదులు సిబ్బంది పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా మెస్సు ఉషారాణి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా మండల కేంద్రానికి చెందిన మెస్సు ఉషారాణి గురువారం నామినేషన్ పత్రాలను ఇల్లందు రిటర్నింగ్ అధికారికి అందించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు, తాను గిరిజన ఆదివాసి బిడ్డ అని, ఆదర్శ వివాహం చేసుకున్నట్లు, తన భర్త గౌడ కులస్థుడని తెలిపారు. గిరిజనేతరుల సమస్యల పై కొట్లాడుతానన్నారు. గిరిజనేతరుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లానని ప్రజలు వారి అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి రాజీనామా

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-చిన్నగూడూరు

బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మరిపెడ డివిజన్ మాజీ ఆత్మ చైర్మన్ వల్లూరి కృష్ణారెడ్డి, తెలంగాణ ఉద్యమ నేత కమ్మగాని కృష్ణ గౌడ్, ప్రసాద్, వల్లూరి సుధీర్ రెడ్డి, వెంకన్నలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి స్థానిక విలేకరులకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందన్నారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూన్నారు. పరికి మద్దతు ధర ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రకటించడంతో ప్రజలు కూడా నమ్ముతున్నారన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో ప్రజల్లో పూర్తి నమ్మకం, చైతన్యం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 పథకాల గ్యారంటీని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. వీరి వెంట కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ఉన్నారు.



బీజేపీ, కాంగ్రెస్ గిరిజన వ్యతిరేకులు : మంత్రి సత్యవతి రాథోడ్

11న గిరిజన సదస్సును విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

భారతదేశ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో బిజెపి, కాంగ్రెస్‌లు గిరిజనులకు తీరని అన్యాయం చేశారని ఆరెండు పార్టీలు గిరిజన వ్యతిరేకులని గిరిజన సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో ఎంపీ మాలోతు కవిత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాలోతు కవితతో కలిసి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే గిరిజనులకు ఆత్మాభిమానంతో స్వేచ్ఛగా జీవించే అవకాశం ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారన్నారు. భారతదేశ చరిత్రలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు గిరిజనులకు దేశవ్యాప్తంగా ఏడున్నర శాతంరిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయని జనాభా దామాషా ప్రకారం మారిజర్వేషన్లు పెంచడానికి కాంగ్రెస్, బిజెపి ఏలాంటి ప్రయత్నం చేయలేదని విమర్శించారు. 1956 నుంచి 1976 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలంగాణ గిరిజనులకు ఎలాంటి ఎస్టీ హోదా లభించలేదన్నారు.1976లో గిరిజనులు ఎస్టీలుగాగుర్తించబడినారని అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు గిరిజనుల రిజర్వేషన్లను రెండు శాతం నుంచి 6 శాతం పెంచారన్నారు. అలాగే కేసీఆర్ జనాభా ధమాషా ప్రకారం 2022లో గిరిజనుల రిజర్వేషన్లను ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచారన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం ద్వారా గిరిజనులు ఆత్మాభిమానంతో జీవించేలా హక్కు కల్పించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30000 మంది గిరిజన ప్రజాప్రతినిధులు నేడు ఆత్మ అభిమానంతో జీవిస్తున్నారన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న హైదరాబాద్ శంషాబాద్‌లో నిర్వహించే గిరిజన సదస్సును జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈసదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి తన్నీరు హరీష్‌రావులు హాజరవుతారన్నారు. ఈసదస్సుకు తెలంగాణ వ్యాప్తంగా సర్పంచ్ నుంచి పై స్థాయిలో ఉన్న గిరిజన ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గిరిజనులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు పరకాల శ్రీనివాస్‌రెడ్డి, బండి వెంకటరెడ్డి, రాము నాయక్, పిచ్చిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, రవినాయక్ రామ చంద్రయ్య, నెహ్రూనాయక్, ఎర్ర నాగేశ్వరరావు రాజు నాయక్, లాలయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వర్గ విభేదాలు వీడి పార్టీ కోసం పనిచేయాలి : ఎంపీ కవిత



నవతెలంగాణ-మరిపెడ

మనలో మనకు ఎన్ని పంచాయతీలు ఉన్నా మీ మనసులో ఉన్న బాధలను వర్గ విభేదాలను పక్కనపెట్టి పార్టీ కోసం పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత అన్నారు.గురువారం తానంచర్ల గ్రామంలో ఓఫంక్షన్‌కు హాజరైన ఆమె పనిలో పనిగా తానంచర్ల, మూలమర్రి తండ పరిధిలో ఉన్న బిఆర్ఎస్ ముఖ్యనేతలను మరోసారి మర్యాదాపూర్వకంగా కలిశారు.సత్యవతి రాథోడ్ అనుచరులు, రెడ్యానాయక్ అనుచరులతో కలిసి పనిచేస్తారని మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఇద్దరు ఇటీవల కాలంలో ఎడ్జెర్ల గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభలో ప్రకటించిన విషయం తెలిసిందే. తదనంతరం ఎంపీ కవిత రంగంలోకి దిగడంతో ఆమె పర్యటన చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధ్యక్షురాలుగా ఆమె తీసుకుంటున్న ప్రతినిర్ణయం అధిష్టానానికి అందే అవకాశం ఉండడంతో ఆమె పర్యటన చర్చనీయాశంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రచారంలో వెనుక బడుతున్న నాయకులను మరోసారి ఆమె కలిసినట్లు తెలిసింది. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం కోసం మనమందరం ఐకమత్యంతో పనిచేసి పార్టీ పరువును, ప్రతిష్టను కాపాడాలని కోరినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే నాలుగేళ్ల తర్వాత మేము మీకు గుర్తుకొచ్చామా..? అని కొంత మంది కార్యకర్తలు పెదవీ విరిచినట్లు వినికిడి. ఏదేమైనా పార్టీ నిర్ణయానికి నాయకులు, కార్యకర్తలు కలిసి ఉంటారా అనేది చర్చ జరగడం విశేషం.

ఓటు వేయకపోతే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు హరించుకుపోతాయి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటు హక్కు వినియోగించుకోకపోతే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు హరించుకుపోతాయని ప్రజా స్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోతామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించి పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన పర్యవేక్షణతో పాటుగా భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటరు చైతన్యం అవగాహన కార్యక్రమంలో భాగంగా స్వీప్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని యువతను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది జన్మ హక్కుల భావించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకపోతే వ్యక్తిగత భావ స్వేచ్ఛను విడనాడినట్లేనని ప్రజాస్వామ్యంలో విలువ కోల్పోతామన్నారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని అంది వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మార్పు అనేది యువతనుండే మొదలవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మతాలు కులాలు వర్గాలు భాషలు ఎన్నైనా భావం ఒకటేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు మనదేశంలో 141 కోట్ల జనాభా ఉందన్నారు అందులో కేవలం 60 శాతం మాత్రమే ఓటు నమోదు అయిన్నట్లు ఇది యువత ఆలోచించవలసిన విషయం అన్నారు. ఎన్నికలలో సరైన నాయకుడుని ఎన్నుకునే హక్కు యువతకే ఉందని ఆ రీతిలో విశ్లేషణ చేయాలన్నారు. బావి భారత పౌరులని అమూల్యమైన ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తాత్కాలిక తాయిలాలకు అత్యంత విలువైన ఓటు హక్కును విక్రయించుకోరాదని ప్రలోభాలకు లొంగిపోరాదని ఒత్తిడికి గురికారాదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 80సంవత్సరములు దాటిన వయోవృద్ధులు దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై తక్షణం స్పందిస్తామని సమస్యలు ఉంటే తెలపాలని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథులు ఓటు హక్కు పొందటం వినియోగించుకోవడం వంటి పలు అంశాలపై పాటలు పాడి యువతను ఆలోచింపజేశారు. అంతకుముందు మండలంలోని బేరువాడ, కాట్రపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ర్యాంపు నిర్మాణాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీల్‌చైర్ వచ్చి వెళ్లేలా ర్యాంపులు ఉండాలని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న లైటింగ్ సౌకర్యాలను పరిశీలిస్తూ త్రీ పిన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వెబ్ కాస్టింగ్ నిర్వహణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి, కేసముద్రం తాసిల్దార్ దామోదర్, ఎంపీడీవో రవీందర్, సిడిపిఒ డెబోరా, అంగన్వాడి సిబ్బంది, కేసముద్రం కలవల గ్రామాల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, దివ్యాంగులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సభకు, కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. సభకు వెళ్లే వాహనాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పాలన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై బీఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రంగు మురళి, బీసు హరికృష్ణ, పూర్ణచందర్, శ్రీరాం జగదీష్, జగ్గా నాయక్, పొడిశెట్టి సైదులు, గద్దల ఉప్పలయ్య, చిలుక దేవేందర్, చిలుక సంపత్, ధర్మారపు వెంకన్న, సుంకరి అంజయ్య, సుంకరి రమేష్, చెరుకు యాకయ్య తదితరులు తరలివెళ్లారు.

నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

- బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభంలో కాకులమర్రి



నవతెలంగాణ- మంగపేట

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. గురువారం మండలానికి వచ్చిన ఆయన కమలాపురం గ్రామంలో పార్టీ ఎన్నికల నిర్వహణ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు , కార్యకర్తలు ప్రజలలోకి వెళ్లి కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరించి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ములుగు జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు పచ్చ శేషగిరి రావు ,బి ఆర్ టియు ములుగు డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.కె కుర్బన్ అలీ, వాలీబాబా,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల ముఖ్య నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య, యూనిస్, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి,మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి ,ఉపాధ్యక్షురాలు పంపాన పార్వతి, తదితరులు పాల్గొన్నారు.



మంథనిలో ఖాళీ అయిన తెలుగుదేశం పార్టీ

- సైకిల్ దిగి కారెక్కిన తెలుగు తమ్ముళ్లు
- పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మల్హర్ రావు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఖాళీ అయింది. అనేక ఏండ్లుగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాయకులంతా ఆ పార్టీని వీడారు. రెండు రోజుల క్రితం మంథనిలో జరిగిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సమక్షంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ మాదాటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈక్రమంలో రెండు రోజుల గడువు లోనే ఆ పార్టీలో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు టీడీపీకి గుడ్ బై చెప్పారు. మంథనికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు మెండే రాజయ్య, మెండే లక్ష్మి, బడుగు మహేష్, మట్ట శంకర్, మంథని సమ్మయ్యతో పాటు పలువురు నాయకులు సైకిల్ దిగి కారెక్కారు. గురువారం వారికి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అట్టహాసంగా గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్





నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా గండ్ర వెంకట రమణారెడ్డి గురువారం భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం రేగొండ మండలం కొడవటాంచ ఆలయంతో పాటు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి జయశంకర్ విగ్రహం వరకు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తల తో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో మధ్యాహ్నం సరిగ్గా 11:38 గంటలకు నామినేషన్ పత్రాలను ఆర్డీవో రమాదేవికి నామినేషన్ పత్రాలు అందించారు. ఆయన వెంట రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు సిరికొండ, మధుసూదనా చారి, బస్వరాజు సారయ్య, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్, బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఉన్నారు.

ఎమ్మెల్యే గండ్ర నామినేషన్‌కు తరలిన నాయకులు

గణపురం :

భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా గణపురం మండల నాయకులు తరలివెళ్లారు. మండల కేంద్రంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కొనియాడారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పోతర్ల మల్లికార్జున్, నాయకులు మార్క కుమార్‌గౌడ్, యువజన నాయకుడు గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

గండ్ర జ్యోతి ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్‌భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి గురువారం రాత్రి నగరంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర రమణారెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అభివృద్ధి గురించి వివరించారు. రమణారెడ్డి గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్, నాయకులు పాల్గొన్నారు.



గ్యారంటీలపై కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ఇప్పలపల్లి, కొండంపేట, నాచారం,రుద్రారం గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తతంగా ప్రచారం నిర్వహించారు. నిరుపేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇందుకు మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబునే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ ఇస్మపు రవి, ఎంపీటీసీలు ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, చొప్పరి గట్టయ్య,తూటి దేవేందర్,శనిగరం సంతోష్, రమేష్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలంలోని ప్రధాన రహదారి అంగడి బజార్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. అలాగే సూరారం ఎంకపల్లిగ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్ ఖాన్, జెడ్పిటిసి అరుణ-శ్రీనివాస్, ఎంపీపీ రాణి భాయ్-రామారావు, సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, ఎంపిటిసి అకుతోట సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తన్నీరు రాఘవేంద్ర, శంకర్, ఓబీసీ మండల అధ్యక్షులు పోలు మొండయ్య, మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వామన్ రావు,తదితరులు పాల్గొన్నారు.



మోసం చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం

- భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-రేగొండ

ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని పిసిసి సభ్యులు, భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు. గురువారం మండలంలోని బాగిర్తి పేట, దుంపిల్లపల్లి, గూడెపల్లి, కోటంచ, మడతపల్లి, పొనగల్లు , లింగాల, గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ప్రజా దీవన యాత్ర నిర్వహించారు. కోటాంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గండ్ర సత్యనారాయణ రావు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రజా దీవెన యాత్ర కార్నర్ మీటింగుల్లో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను ఆదరించాలని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు నిండుగా ఉన్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని మొరంచపల్లి గ్రామంతో పాటు చాలా గ్రామాల్లో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లను కొనుగోలు చేయడానికి వస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తనకు ఒక్కసారి ఓటు వేసి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, నాయినేని సంపత్ రావు, బండి మహేందర్, అప్పం కిషన్, పున్నం రవి, గుటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, బాబురావు, ఇప్పకాయల నరసయ్య, మేకల బిక్షపతి, కొలెపాక సాంబయ్య, పట్టేం శంకర్, బండారి దేవేందర్, బొయిని వినోద్, బొజ్జం రవి, వెంకట స్వామి, శాంతి కుమార్, కుసుంబా నరహరి, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం చొరవతో సద్దుమణిగిన వీరాపూర్ నాయకులు వివాదం



నవతెలంగాణ-తాడ్వాయి

వీరాపూర్ బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు, కార్యకర్తల మధ్య తలెత్తిన వివాదం, బీఆర్ఎస్ అధిష్టానం చొరవ తో సద్దుమణిగింది. నాలుగు మండలాల ఎన్నికల ఇన్చార్జి, టిఎస్ ఆర్ డి సి చైర్మన్ మెట్టు శ్రీనివాస్, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు (బాబు), సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి రామస్వామి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు ప్రదీప్ రావు అక్కడికి చేరుకొని వారితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఎన్నో రోజుల నుండి మా సమస్యలను జడ్పీ చైర్మన్ నాగజ్యోతికి తెలిపిన పట్టించుకోవడంలేదని, మా గ్రామాన్నే పట్టించుకోవడంలేదని నాయకులకు విన్నవించారు. వెంటనే స్పందించి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారు. ఈ సందర్భంగా వీరాపూర్ గ్రామస్తులు నాయకులు పెనుక విశ్వనాథం, ఊషం వెంకటేశ్వర్లు, గ్రామస్తులు మాట్లాడుతూ మేము ఏ పార్టీకి పోయేది లేదని, అధిక మెజార్టీతో ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఇకనుండి మా గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఉంటుందని, గ్రామానికి మా సమస్యపై వచ్చి సమస్య పరిష్కరించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



బీఆర్ఎస్ లోకి గోపాలపురం ఉపసర్పంచ్

- ఆహ్వానించిన బడే నాగజ్యోతి

నవతెలంగాణ -ములుగు

కొత్తగూడ మండలం గోపాలపురం గ్రామ ఉపసర్పంచ్ బీఆర్ఎస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ కల్తీ రత్న సారంగపాణి గురువారం ములుగు ఎన్నికల ఇంచార్జ్ ఏరువ సతీష్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగుజ్యోతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క తమ గ్రామానికి చేసిన అభివద్ధి ఏది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు భూక్యదేవ్ సింగ్,దివంగత మంత్రి చందులాల్ తనయుడు అజ్మీర ధరమ్ సింగ్, గోపాలపురం సర్పంచ్ పూనం సోయమ్మ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వట్టం సంపత్, పార్టీ సీనియర్ నేతలు భూక్య సాంబలక్ష్మి, దాసం పాపయ్య, మేడ వినీత్, నగేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన యువత

మల్హార్‌రావు : మంథని నియోజకవర్గం ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్‌లోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మండల కేంద్రమైన తాడిచెర్లలోని యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఇందారపు సిద్దార్థ, మల్లారం గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షుడు గాదనవేని దేవేందర్‌తోపాటు పలువురు యువత గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బొగ్గు నాణ్యతపై ఉద్యోగులు దృష్టి సారించాలి : ఏరియా జీఎం

నవతెలంగాణ -కోల్ బెల్ట్



బొగ్గు ఉత్పత్తిలో ముఖ్య భూమిక పోషించే ఉద్యోగులు బొగ్గు నాణ్యతపై కూడా దృష్టి సారించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణిలో ఈనెల 9 నుండి 15 వరకు నిర్వహిస్తున్న బొగ్గు నాణ్యతా వారోత్సవాల్లో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో ఆయన క్వాలిటీ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు నాణ్యత పై దష్టి సారించడం వల్ల సంస్థకు అధిక లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, క్వాలిటీ డీజీఎం కవీంద్ర, ఏజీఎం ఎస్ జ్యోతి, డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారం తదితరులు పాల్గొన్నారు.

సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రతీ పౌరుడికి ఉచిత, సమాన మరియు సత్వర న్యాయం అందిచడమే లక్ష్యం అని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు అన్నారు. గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1987లో న్యాయసేవాధికార సంస్థ చట్టం ఏర్పాటు అయిందని, 9న 1995లో మనుగడలోనికి వచ్చింది అన్నారు. పేద బలహీన వర్గాలవారికి, చిన్న పిల్లలకి, మహిళలకు న్యాయసేవాధికార సంస్థ అన్ని వేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామ్ చంద్రారావు, భూపాలపల్లి డిఎస్పీ రాములు, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ఆనందరావు, భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహారెడ్డి , అన్ని కోర్టుల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖాయం

- భూపాలపల్లి లో రమణారెడ్డిని గెలిపించాలి
- మంత్రి సత్యవతి రాథోడ్
- ఆశీర్వదించండి మరింత అభివద్ధి చేస్తా..
- ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్రంలో 100 సీట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని మూడవసారి ముచ్చటగా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని భూపాలపల్లిలో కూడా గండ్ర వెంకట రమణారెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ వేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జయశంకర్ విగ్రహం ఆవరణలో జరిగిన కార్నర్ మీటింగ్ లో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో అంచెలంచెలుగా అభివృద్ధి సాధించారని అన్నారు. అనేక మంది పేదలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. భూపాలపల్లి అభివృద్ధి చెందాలంటే, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడారు. భూపాలపల్లిని మరింత అభివృద్ధి చేసేందుకు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. 2018లో మీరు అవకాశం ఇస్తే గెలిచానని ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేర్చానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో బైపాస్ రోడ్డు సాంక్షన్ చేయడం జరిగిందని 100 కోట్ల నిధులతో భూపాలపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనాచారి సహాయ సహకా రాలు ఉంటాయని ప్రచారంలో సైతం పాల్గొంటారని తెలిపారు. తనను గెలిపిస్తే ప్రజలకు సేవకునిగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య, జడ్పీ చైర్మన్లు గండ్ర జ్యోతి, జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, రూరల్ అధ్యక్షుడు రాజిరెడ్డి, నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

న్యాయం పొందే అవకాశాన్ని ఏ ఒక్కరు కోల్పోవద్దు...

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత జ్యోతి

నవతెలంగాణ- ములుగు



న్యాయాన్ని పొందే అవకాశాన్ని ఏ ఒక్కరు కోల్పోవద్దని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత జ్యోతి అన్నారు. గురువారం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ దినో త్సవం సందర్భంగా ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ పివిపి లలిత శివ జ్యోతి మాట్లాడుతూ.. ఆర్థిక, ఇతర వైకల్యాల కారణంగా ఏ పౌరుడికి అన్యాయం జరగకుండా చూసేందుకు, లోక్ ఆధాలత్ లను నిర్వహించడం కోసం, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత, సమర్థవంతమైన న్యాయ సేవలను అందించడానికి న్యాయ సేవల అధికార చట్టం ఏర్పాటు చేశారన్నారు. న్యాయసహాయం కోరు వారు వారి ప్రదేశాన్ని బట్టి అందుబాటులో ఉన్న కోర్టు ప్రాంగణం లోని న్యాయసేవాధికార సంస్థను సంప్రదించొచ్చని అన్నారు. భవిష్యత్తులో మెరుగైన సేవలందించడానికి న్యాయసేవాధికార సంస్థలు కృషి చేస్తాయని తెలిపారు. అనంతరం ఎస్పీ గౌస్ ఆలం మాట్లా డుతూ ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిడి రామ మోహన్ రెడ్డి , అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి.వేణు గోపాల్, డీఎస్పీ ఎన్.రవీందర్, డీఎస్పీ డిసిఆర్బి ఎన్ సుభాష్ బాబు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. రవీందర్, సీఐ ఎమ్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న 'గండ్ర'

నవతెలంగాణ-రేగొండ

భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి మండలంలోని కొడవటంచ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ఉదయం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు తప్పకుండా తనను మరొకసారి ఎమ్మెల్యేను చేస్తారని అన్నారు. మూడవసారి తెలంగాణ ప్రభుత్వమే వస్తుందని అన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ, సాయిని విజయ, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, వైస్ ఎంపీపీ కుందూరు ఉమా విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ మహేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, కొల్గిరి రాజేశ్వరరావు, సర్పంచులు పబ్బ శ్రీనివాస్, రంజిత్, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు నాణ్యత వారోత్సవాలు...

నవతెలంగాణ-గణపురం

సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9 నుండి 15వ వరకు బొగ్గు నాణ్యత వారోత్సవాలు జరగనున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు. గురువారం సింగరేణి ఓసీ త్రీలో ప్రాజెక్ట్ సైట్ ఆఫీసులో ప్రాజెక్ట్ మేనేజర్ భాను ప్రసాద్ ఆఫ్ లోడింగ్ క్యాంప్‌లో మేనేజర్ శ్రీనివాస్ పతాక ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు నాణ్యత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోటీ మార్కెట్‌లో నాణ్యత ప్రాముఖ్యతను కార్మికులకు వివరించారు. శావల్ ఆపరేటర్స్ డోజర్ ఆపరేటర్స్ నాణ్యత పెంపొందించి సంస్థ అభివృద్ధికి తోడ్పాటందించాలని కోరారు. అనంతరం కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి క్వాలిటీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరరావు, ఇంజనీరు మోహన్ రెడ్డి, సుధాకర్, వర్క్ మాన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ బాబు రాజబాబు, యూనియన్ ప్రతినిధులు రాము కష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఆరు గ్యారంటీలతో అందరికి సంక్షేమం : గండ్ర సత్యనారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రజలం దరికీ సంక్షేమం సాధ్యమవుతుందని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కా ర్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను, అభివద్ధి ప్రణాళికలను గడప గడపకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు, రైతులకు, యువతకు విద్యార్థులకు పెద్దపీట వేసేలా ఆరు గ్యారంటీలు ప్రవేశ పెట్టిందన్నారు. మహాలక్ష్మి స్కీమ్ కింద మహిళలకు ప్రతి నెలా రూ. 2,000 సాయం తో పాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో పాటు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతు భరోసా కింద భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు సైతం ఎక రాకు సంవత్సరానికి 15 వేల రూపాయల పంట సాయం అందించడంతో పాటు వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000 సాయం చేస్తామన్నారు. రైతులకు పంట మద్దతు ధర కల్పించడంతో పాటు వరి పంటకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. మూడవ గ్యారెంటీ కింద గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందించడంతోపాటు తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు 250 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తామన్నారు. విద్యార్థులకు చదువులో ప్రోత్సహించడానికి విద్యకు సహాయం చేయడానికి 5 లక్షల రూపాయల విద్య భరోసా కార్డు అందిస్తామని, గ్రామాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం లక్ష్యంగా ప్రతి మండలానికి ఒక తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ని ఏర్పాటు చేస్తామన్నారు. వద్ధులకు వితంతువులకు వివిధ పథకం ద్వారా నెలకు 4000 రూపాయల పెన్షన్ అందించడంతోపాటు 10 లక్షల విలువైన రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమాను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి ప్రజలంతా ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ కి అధికారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, టౌన్, మండల నాయకులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ ఆదేశిం చారు. గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వ హించారు. ఓపీ రిజిస్టర్, ఆరోగ్య సిబ్బంది హాజరు రిజిస్టర్లను, రోగుల గదులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించారు. సిబ్బంది 24 గంటలు ఆరోగ్య కేంద్రంలో ఉంటూ ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. లేదంటే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. జిల్లా వైద్యాధికారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆరోగ్య కేంద్రానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, పోగ్రామ్ అధికారి అన్వేషణ, మండల వైద్యాధికారి రాజు,డిడిఎమ్ మధుబాబు, సిసి దినేష్, ఏపడామిక్ టీం, ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు

నవతెలంగాణ-భూపాలపల్లి



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన జరగాలని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా అన్నారు . గురువారం జంగేడు, వేశాలపల్లి మండలంలో పరిధిలో ఉన్న 48, 58 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, నోడల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు, అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని ఆదేశించారు. ఓటర్ హెల్ప్ డేస్ ఏర్పాటు, ఈవీఎం వినియోగంపై ప్రచారం కల్పించాలని అన్నారు.

విద్యుత్ షాక్‌తో మేక మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మేక మృతి చెందిన సంఘటన మండలంలోని కొరికిషాల వాగు సమీపంలో గురువారం జరిగింది. కొరికిషాల గ్రామానికి చెందిన గొర్ల కాపరి బోయిని రాజయ్యకు చెందిన మేక మేత మేస్తుండగా మొగుళ్ళపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన నల్లాల బావి దగ్గర నల్లాల మోటర్ కు కనెక్షన్ ఇచ్చిన వైరు కొంత భాగంలో ఫెయిల్యూర్ కావడంతో దానికి తగిలి విద్యుద్ఘాతంతో మృత్యువాత పడింది. దాని విలువ సుమారు రూ.12 వేలు ఉంటుందని అధికారులు ఆదుకోవాలని బాధితుడు కోరారు.

జాతీయ న్యాయ సేవల దినోత్సవం

నవతెలంగాణ -మహాముత్తారం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలోని గురువారంఘనంగా నిర్వహించారు. నేషనల్ సర్వీస్ డే సందర్భంగా రైతులకు పారా లీగల్ వాలంటీర్స్ పిఎల్‌విఎస్ లింగమల్ల రమాదేవి, పి అంజయ్య, పీక కిరణ్ మాట్లాడుతూ.. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవ అందించడానికి చట్టాలు న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించేందుకు, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ నిర్వహించడానికి లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్టివ్ తీసుకురావడం జరిగిందన్నారు. జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో లీగల్ సర్వీసెస్ అథారిటీలు పనిచేస్తాయని అన్నారు. ఉచిత న్యాయ సహాయం అవసరమైన వారికి సలహాలు, మధ్యవర్తిత్వం, సామరస్యం ద్వారా కేసులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ
1952	కన్నెకంత శ్రీనివాసరావు	పిడిఎఫ్	ఎన్. రెడ్డి	కాంగ్రెస్
	బిఎం చందర్‌రావు	ఎస్‌సిఎఫ్	ఎ. రాజయ్య	ఇండి
1967	తీగల సత్యనారాయణ	సిపిఐ	గండి మల్లిఖార్జున్‌రావు	కాంగ్రెస్
1972	జన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి	కాంగ్రెస్	టి. సత్యనారాయణరావు	సిపిఐ
1978	జన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి	కాంగ్రెస్	బదావత్ బాబు	కాంగీఐ
1983	జన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి	కాంగ్రెస్ ఐ	జి. ఐలయ్య	టీడీపీ
1985	జన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి	కాంగ్రెస్	రావూరి వీరయ్య	టీడీపీ
1989	జన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి	కాంగ్రెస్	బండి పుల్లయ్య	సిపిఐ
1994	బండి పుల్లయ్య	సిపిఐ	జన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి	కాంగ్రెస్
1999	శ్రీరాంభద్రయ్య	టీడీపీ	వి. రాజ్‌వర్ధన్‌రెడ్డి	కాంగ్రెస్
2004	వి. నరేందర్‌రెడ్డి	టీడీపీ	జె. భరత్‌చందర్‌రెడ్డి	జనతా
2009	మాలోత్ కవిత	కాంగ్రెస్	అజ్మీరా చందూలాల్	టీఆర్ఎస్
2014	బి. శంకర్‌నాయక్	టీఆర్ఎస్	ఎం. కవిత	కాంగ్రెస్
2018	బి. శంకర్‌నాయక్	టీఆర్ఎస్	బలరాంనాయక్	కాంగ్రెస్

మానుకోటలో పోటాపోటీ..హ్యాట్రిక్ దక్కేనా..?

కాంగ్రెస్‌లో ఐక్యతారాగం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ నియోజకవర్గం (ఎస్టీ) మైదాన ప్రాంత గిరిజనులు అధికంగా వుండే నియోజకవర్గం. 'లంబాడి' సామాజిక వర్గం అధికంగా వుండే ఈ నియోజకవర్గం గతంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా వుండేది. 2014, 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ ఈ నియోజక వర్గంలో విజయం సాధించింది. మహబూబాబాద్ (ఎస్టీ) నియోజకవర్గంలో ఇప్పటి వరకు 15 సార్లు ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ పార్టీ 8 సార్లు, టిఆర్ఎస్ 2 సార్లు, సిపిఐ, టిడిపి 2 సార్లు, పిడిఎఫ్, ఎస్‌సిఎఫ్ చెరోసారి గెలిచాయి. 1952లో మహబూబాబాద్ నియోజకవర్గం ఏర్పడ్డ, తదనంతరం చిల్లంచెర్ల నియోజకవర్గంగా ఏర్పడింది. ఈ నియోజకవర్గంలో 1957, 1962 ఎన్నికలు జరిగాయి.2014, 2018లో ఇక్కడ టిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ వరుసగా గెలిచారు. తాజా ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా శంకర్‌నాయక్ బరిలో వుండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ మురళీనాయక్ రంగంలో వున్నారు. ఇద్దరి మధ్యే బిగ్ ఫైట్ జరగనుంది. బిఆర్ఎస్‌లో అభ్యర్థి పట్ల పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వుండగా, కాంగ్రెస్ అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించినా పార్టీలో ఐక్యతారాగం వినిపిస్తుంది. దీంతో ఈసారి రెండు పార్టీల మధ్య పోటాపోటీ పోరు నెలకొంది. కాంగ్రెస్ పార్టీ గెలుపు బాధ్యతను డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి భుజాన వేసుకున్నారు.

మహబూబాబాద్ నియోజకవర్గంలో ఈ సారి జరగబోయే ఎన్నికలు రసవత్తరంగా జరగను న్నాయి. ఇప్పటికి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బానోతు శంకర్‌నాయక్ మూడోసారి గెలిచి హాట్రిక్ సాధించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో గతంలో కాంగ్రెస్‌కు కంచుకోటగా వున్న ఈ నియోజకవర్గంలో మళ్లీ జెండా పాతాలని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తుంది. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి పోరిక బలరాంనాయక్‌పై 13వేల మెజార్టీతో విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో శంకర్‌నాయక్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి మాలోత్ కవితపై 9వేల మెజార్టీతో గెలిచారు. ఈసారి గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యే కావాలని భావిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్‌కు చెక్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది.

బిఆర్ఎస్‌లో అసంతృప్తి

సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వ్యవహారశైలిపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వుంది. శంకర్ నాయక్‌కు పార్టీ టికెట్ ఇవ్వొద్దని సైతం పార్టీకి ఫిర్యాదు చేసిన నేతలున్నారు. ఎన్నికల నాటికి అన్ని సర్దుకున్నా ఇక్కడ పార్టీ టికెట్‌ను ఎంపి మాలోత్ కవిత సైతం ఆశించి భంగపడ్డారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎంపి, ఎమ్మెల్యేల మధ్య బిఆర్ఎస్ పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిన విషయం విదితమే. పార్టీలో వున్న వైరుధ్యాలు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఐదుసార్లు గెలిచిన జెన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి

ఈ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి తండ్రి జెన్నారెడ్డి జనార్ధన్‌రెడ్డి 1972 నుండి 1989 వరకు 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన తీగల సత్యనారాయణ 1967లో ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1994లో టిడిపి మద్దతుతో పోటీ చేసిన సిపిఐ అభ్యర్థి బండి పుల్లయ్య ఎమ్మెల్యేగా గెలిచారు.

అత్యధికంగా గెలిచిన కాంగ్రెస్

మహబూబాబాద్‌లో అత్యధికసార్లు గెలిచిన కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా కాంగ్రెస్‌పార్టీనే విజయం సాధించింది. ఈసారి మళ్లీ ఆ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతుంది. మహబూబాబాద్ నియోజక వర్గంలో 13 సార్లు ఎన్నికలు జరగ్గా, అంతకుముందు మహబూబాబాద్ స్థానంలో వున్న చిల్లంచర్ల నియోజకవర్గంలో రెండు ఎన్నికలు జరిగాయి. 1957లో ఎంఎస్ రాజలింగం కాంగ్రెస్ తరుపున బరిలోకి దిగి పిడిఎఫ్ అభ్యర్థి కెజి. రావును ఓడించారు. 1962లో కాంగ్రెస్ అభ్యర్థి జి. మల్లిఖార్జున రావు సిపిఐ అభ్యర్థి కెజి రావును ఓడించారు.







తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాలీ నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం విద్యార్థుల తల్లదండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విధిగా విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు అయ్యే విధంగా చూడాలని అన్నారు. బోర్డు పరీక్షల దృష్ట్యా కళాశాలలో ప్రతి రోజూ స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంసెట్ క్లాస్‌ల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రపల్కల ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ అధ్యాపకులు సమ్మయ్య, సదాశివ్, సరిత, సంధ్య, శ్వేత, రమ , లైబ్రేరియన్ విజయ రామారావు, నాగలక్ష్మి, శైలజ పోచయ్య, పిన్నయ్య, నాన్ టీచంగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య పాల్గొన్నారు.



పదవ తరగతి ఉత్తీర్ణతపై దృష్టి సారించాలి

ఏటీడీఓ దేశి రామ్‌నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పదవ తరగతి ఉత్తీర్ణత పై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఐటీడీఏ ఏటీడీవో దేశీ రామ్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ప్రాజెక్టునగర్ బాలికల ఆశ్రమ పాఠశాలను దేశీ రామ్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు 100 డేస్ ప్రోగ్రాం సక్రమంగా నిర్వహిస్తున్నారా అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులుసం . శ్రీనివాస్ ని అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజూ 10వ,తరగతి ఉత్తీర్ణత దృష్టిలో ఉంచుకొని స్టడీ డ్యూటీ చేయాలని, సెలవు రోజుల్లో టర్మ్ డ్యూటీలు ఉపాధ్యాయులు చేయాలని చెప్పారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ సాంబయ్యకి సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్,స్టోర్ రూమ్ పరిశీలించారు 10వ,తరగతి ఉపాధ్యాయులకు లెసన్ ప్లాన్, టీచర్ డైరీ కచ్చితంగా ఉండాలని,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ని పాఠశాల కు సంబంధించిన అన్ని రికార్డులను అడిగి పరిశీలించడం జరిగింది. తరగతి గదులను డైనింగ్ హాలును మినరల్ వాటర్ ప్లాంట్ ను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు 10/10 రిజల్ట్ తీసుకురావాలని సూచించారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మంగపేట

విధులను నిర్లక్ష్యం చేస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అంకని వీరాజు డిమాండ్ చేశాడు. గురువారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని విధులు నిర్వర్తిస్తున్న కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాల సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. మరికొంతమంది విధులకు రెగ్యులర్ గా హాజరు కావడం లేదని అలాంటి వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు మండల వ్యాప్తంగా విద్యార్థులకు పాఠశాలల్లో మంచినీరు, వాష్ రూమ్ వంటి సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సరిగ బోధన చేయక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఉపాధ్యాయుల తీరుపై మండిపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

బీజేపీలోచేరికలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోనిసూరారం గ్రామానికి చెందిన 50 మంది మండల ప్రధాన కార్యదర్శి సురం మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మంథని అభ్యర్థిసునీల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేరామిరెడ్డి సమక్షంలోగురువారం బీజేపీలో చేరారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేశ్ రెడ్డి అధ్వర్యంలో గుజ్జులా శంకర్, ములుకాల రజమల్లుయాదవ్, తదితరలు చేరారు.



రోడ్డు పనులు సాగక ప్రజల ఇక్కట్లు..!

నవతెలంగాణ-గోవిందరావుపేట





రహదారి అభివృద్ధి పేరుతో రోడ్డును తవ్వారు గోతులు చేశారు వర్షం పడింది ప్రజలు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. పనులు మాత్రం సాగడం లేదు. ఇది మండలంలోని పస్రా గ్రామంలో 163వ జాతీయ రహదారి అభివద్ధి భాగం. 163 వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సుమారు ఒక కిలోమీటర్ లోపు మేర పటేల్ అండ్ కంపెనీ ఫోర్ లైన్స్ పనులు నిర్వహిస్తున్నారు. రెండు సంవత్సరాలు దాటిన ఈ పని పూర్తికాకపోవడం పటేల్ అండ్ కో కంపెనీ పనితనానికి నిదర్శనంగా మారింది. సుమారు 10 నెలల పాటు ప్రజలు ఇబ్బంది పడ్డారు. నిర్మాణ పనులు కొనసాగించాలంటూ రహదారులు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. ఎట్టకేలకు ఆ సైడు పనులు పూర్తి చేసిన కంపెనీ ప్రస్తుతం గత వారం రోజుల క్రితం రెండవ సైడు కొంతమేర మట్టిని తవ్వి తీశారు. ఈ ప్రాంతంలో ఉన్న మూడు వీధుల వాళ్లు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అత్యవసరమై తే 108 వాహనం కూడా రాని పరిస్థితి నెల కొన్నాయని వీధి ప్రజలు అంటున్నారు. వర్షం పడి నీరు నిలబడి పోవడంతో దుర్గంధం వేస్తోందని, మెయిన్ రోడ్డు ఎక్కేందుకు పోసిన అరకొర కంకర తో వాహనాలు దిగబడి పోయి ఇబ్బందులు పడు తున్నామని అంటున్నారు. నేషనల్ హైవే అధికారులను సంప్రదించగా సంబంధిత ఏఈ అడ్రస్ లేకుండా పోగా డిజి కుమారస్వామి సంబంధిత గుత్తేదారుతో మాట్లాడతామని అంటున్నారు. తాగునీరు అందించేందుకు వచ్చిన మినరల్ వాటర్ వాహనం కంకరలో దిగబడి పోగా దానిని తీసేందుకు జెసిబి తీసుకురావాల్సి వచ్చిందని వాటర్ ప్లాంట్ యజమాని తెలుపుతున్నారు. అసలే ఎన్నికల సమయం కావడంతో ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రజల సమ స్యను పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి ఉత్తెదారితో సకాలంలో పనులు పూర్తి చేయించి ప్రజల కష్టాలను గట్టెక్కించాలని కోరుతున్నారు.

చాలా ఇబ్బంది పడుతున్నాం: సమ్మయ్య పాత ఇనుము వ్యాపారి



జాతీయ రహదారి అభివృద్ధి పేరుతో తీసిన గుంతల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. నా జీవితంలో ఇంత ఆలస్యంగా పనులు నిర్వహి స్తున్న గుత్తేదారును ఇంతవరకు చూడలేదు. అధికారుల అలసత్వం వల్లే సమస్యలు తలెత్తు తున్నాయి. అధికారుల మాటకు గుత్తేదారు కాదు కదా సిబ్బంది కూడా సమాధానం చెప్పరు. తవ్వడం గోతులు చేయడం సంవత్సరాల తరబడి మళ్లీ పని ప్రారంభించకపోవడం కాంట్రాక్టర్ కు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. గతంలో కూడా అవతలి సైడు గోతులు తీసి సంవత్సరం తరబడి ఆపడంతో ధర్నాలు రాస్తారోకోలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్న ఫలితం లేకపోయింది. చివ రకు కాంట్రాక్టర్ ఇష్టం వచ్చిన సమయంలో పనులు పూర్తి చేశారు. ఇప్పుడు అదే పరిస్థితి నెలకొంది.

సింగరేణి గార్డెన్ కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు అతలాకుతలం

ఆర్థిక ఇబ్బందుల్లో కార్మికుల కుటుంబాలు

కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్లు

చోద్యం చూస్తున్న సింగరేణి యాజమాన్యం

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో సింగరేణి గార్డెన్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 34 మంది కార్మికులు గత ఏప్రిల్ ఒకటో తారీకు నుండి 8 నెలలుగా వేతనాలు లేక, పని నడవక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు గడవక నానాయాత్ర పడుతున్నారు. దీనికి కారణం కాంట్రాక్టర్ల మొండి వైఖరి, యాజమాన్య నిర్లక్ష్య వైఖరి అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ వరకు పాత కాంట్రాక్టర్ టెండర్ సమయం ముగియడంతో , సింగరేణి యాజమాన్యం కొత్త టెండర్లను ఆహ్వానించగా గోదావరిఖనికి సంబంధించిన కాంట్రాక్టర్కు టెండర్ దక్కగా లోకల్ కాంట్రాక్టర్లు సదర్ కాంట్రాక్టర్ భూపాలపల్లి ఏరియాలో పనిచేయడం ఏమిటని వ్యతిరేకిస్తూ సింగరేణి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వ్యతిరేకించినట్లు, అంతేకాక కార్మికులు కొత్త కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో పని చేయవద్దని, మీకు పనిచేయకుండానే సమస్య పరిష్కారమయ్యే వరకు నెలకు రూ. 5000 చొప్పున ఇంటికి పంపిస్తామని నమ్మబలికి రెండు నెలలు మాత్రమే చెల్లించి గత ఆరు నెలలుగా ఇబ్బందుల పాలు చేస్తున్నారని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయవలసిందిగా కార్మికుల కోరుతున్నారు.

నమ్మించి మోసం చేశాడు

ఎల్దండి శ్యామల, సింగరేణి గార్డెన్ కాంట్రాక్ట్ కార్మికురాలు



కాంట్రాక్టర్లు చెప్పిన మాట వినమని, బయటి కాంట్రాక్టర్లు మనకి మంచిది కాదని, ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్ మమ్మల్ని నమ్మించి మోసం చేశాడు. మా కోసం, మా సమస్యలపై పోరాడుతానని నమ్మబలికి ఇప్పుడు చేతులెత్తేశాడు.

అధికారులు, కాంట్రాక్టర్లు తమకు న్యాయం చేయాలి

కలగూర మల్లేష్, సింగరేణి గార్డెన్ కాంట్రాక్టు కార్మికుడు



అక్టోబర్ 9న గార్డెన్ వర్కర్స్ పని ప్రారంభించుకోమని సింగరేణి అధికారులు ఆదేశాలు జారీ చేసి, పని ప్రారంభించుకున్న వారం రోజులకి 17న పని నిలిపి వేయమన్నారని సదరు కాంట్రాక్టర్ చల్లా తిరుపతిరెడ్డి తెలిపారు. చేసేది ఏమీ లేక పని బంద్ చేసుకొని ఎదురుచూస్తున్నాము. అధికారులు, కాంట్రాక్టర్లు మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాము.

పని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి..

ఎ.వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ)



కార్మిక సంఘాలు, సింగరేణి అధి . కారులు, కాంట్రాక్టర్లు తమ స్వలాభం కోసం అమా యకమైన గార్డెన్ కార్మికు లను దగా చేస్తున్నాయి. వారి జీవితాలతో చెలగాటమా డుతున్నారు. కాం ట్రాక్టర్లకు అధికారులు వత్తాసు పలుకు తున్నారు. వెంటనే యాజమాన్యం చొరవ తీసుకొని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేసి పని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. లేనియెడల ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో పోరాటం తప్పదు.



బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ టిపి మండల అధ్యక్షుడు సోక్కం సదయ్య గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోక్కం సదయ్య తో పాటు ఆయన అనుచరుడు అనుచరులు 50 మంది చేరారు. ప్రభాకర్ (గ్రామశాఖ అధ్యక్షుడు,బస్వారాజు పల్లి)భీష్మ చారి(ఉపాధ్యక్షులు), దామ చేరాలు, దామ సారంగపని, దామ అజయ్, నిమ్మనేని నర్సయ్య, దామ కుమారస్వామి, భూమా లింగయ్య, బొల్ల లింగయ్య, భూమ కుమార్, భూమ మొగిలి, భూమ రాజు, పోలవేణి రమేష్, కంకణాల రవి,పోశాల రాజయ్య, కనుకుంట్ల నరేష్, దాసరి నర్సయ్య ఒన్నాల నాగరాజు, కనకం శ్రీకర్, పల్లెబోయిన యాదగిరి, బూర సాగర్, దామ నవీన్, దామ ప్రవీణ్, కొటాం దేవేందర్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపుకు కృషి చేసి వారి గెలుపులో బాగామావుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు చాడ కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.



కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ బీఆర్ఎస్

బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలన చూశామని,రాష్ట్రం, మంథని నియోజకవర్గంలో నిజమైన అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల లో గురువారం తాడిచర్ల పెద్దమ్మ గుడి ఆవరణలో ఎడ్లపల్లి, తాడిచెర్ల గ్రామాల నుండి ముదిరాజ్ కులస్థులు చొప్పరి రాజు ఆధ్వర్యంలో 200 మంది బీజేపీ మంథిని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకులు చేసిందేమీ లేదని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీకి ప్రజలు పట్టం కడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిసి ముఖ్యమంత్రి నినాదం తో ముందుకు వస్తున్న బిజెపికి ప్రజలు మద్దతు తెలుపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, బిజెపి మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు, గంధం ఓదెలు, కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్ కుమార్, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లగ్గానికి ఎన్నికల కోడ్ పగ్గం.?

వాహాలకు అడ్డంకిగా మారిన నియమావళి

నిబంధనలతో తప్పని ఇబ్బందులు

నగదు చెల్లింపుపై ఆంక్షలు

పంక్షన్ హాళ్లు...వాహనాల కొరత

బంగారం, వస్త్రాల కొనుగోళ్లకు అడ్డంకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు





శుభకార్యాలయాలు చేసేవారికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారి కష్టాలను తెచ్చి పెట్టింది.దీని ప్రభావం ప్రదానంగా పెళ్లిళ్లపై పడుతోంది.నవంబర్ 16 నుంచి వరుసగా శుభ ముహుర్తాలు ఉన్నాయి.వివాహాలకు అన్ని సిద్ధం చేసుకున్నావ్తరుణంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. పెళ్లింటివారు దుస్తులు, బంగారం,వెండి ఆభరణాలు కొనుగోలు, నగదు లావాదేవీలు చెల్లింపులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో కోడ్ అమల్లో ఉండటంతో పోలీసులు ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు.రూ.50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్ళితే సీజ్ చేస్తున్నారు.సాధారణంగా పెళ్లిళ్ల,శుభకార్యాలకు లిక్విడ్ క్యాష్ అవసరం ఉంటుంది. పంక్షన్ హాల్ బుక్ చేయడం,వంట వాళ్లకు టెంట్లకు, దుస్తులు, బంగారం కొనుగోలు వంటి వాటికి నగదు అవసరం. ఎంత లేదన్న రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వెంటా తీసుకెళ్ళాల్సి ఉంటుంది. బంగారం సైతం కొనుగోలు చేసి తీసుకెళ్తారు.అయితే డబ్బు తీసుకెళ్లే క్రమంలో పోలీసులకు పట్టు బడుతున్నారు. శుభ కార్యాల కోసం తీసుకెళ్తున్నామని ఆధారాలు చూపించిన పోలీసులు వినిపించుకోవడం లేదు.డబ్బు పట్టు బడితే దాన్ని విడిపించుకోవడం కోసం పోలీస్ స్టేషన్, ఎన్నికల అధికారులు చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వస్తుంది.

వాహనాలు లేవు...

పెళ్లిళ్లలో అతిథులను తీసుకెళ్లడానికి వాహనాలు అవసరం. సొంత వాహనాలు ఉన్నవారికి పెద్ద సమస్య లేదు. కానీ లేనివారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. పెళ్లి కోసం కార్లు, బస్సులు దొరకడం లేదు. ఎన్నికల షెడ్యూల్ జారి అయిన మరుసటి రోజే అభ్యర్థులు వీటిని బుక్ చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో వాడుకోవడానికి ఒక్కొక్క అభ్యర్థి అధికారికంగా మూడు,నాలుగు అనాదికారికంగా నాలుగైదు వాహనాలు బుక్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది.దింతో పెళ్లిళ్లకు వాహనాలు దొరకని పరిస్థితి.

పంక్షన్ హాళ్ల కొరత...

పక్షన్ హాళ్లను వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచార వేదికలుగా మార్చుకోవడంతో పెళ్లిళ్ల నిర్వహణ ప్రధాన సమస్యగా మారనుంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా అలాగే ప్రచారంలో పాల్గొనే కార్యకర్తలకు భోజనాలు రాత్రుపూటకు బసకు వీటిని ముందే బుక్ చేసుకున్నారు. టెంట్లు, వంట సామాగ్రి కూడా పెళ్లిళ్లకు దొరికే పరిస్థితి లేదు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించిన కలెక్టర్ శివలింగయ్య



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టరేట్ భవన సముదాయం ఎదుట 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను-ఓటు హక్కు వినియోగం' పై ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ పాయింట్‌ను గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు, వినియోగం ఆవశ్యకతపై అనేక కార్యక్రమాల రూపాలలో విద్యార్థులక, ప్రజలందరికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, 30న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరు ఓటు వేసేలా ఇంటింటి ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతను, అన్ని వర్గాల వారిని మేల్కొల్పే విధంగా సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశామని, యువతీ, యువకులు సెల్ఫీలు దిగి వారి మొక్క సోషల్ మీడియా, ఇంస్టాగ్రామ్, వాట్సప్‌లలో నేను ఓటర్‌గా గర్విస్తున్నానని, నా ఓటును నేను పక్కాగా వినియోగించుకుంటానను అనే నినాదాన్ని పోస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి మొగులప్ప, డిడబ్ల్యుఓ జయంతి, కలెక్టరేట్ ఎ.ఒ.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు బయలుదేరిన టిఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-జఫర్‌గఢ్



బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న కడియం శ్రీహరికి మద్దతుగా మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ పై బయలుదేరగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి పార్టీ నాయకులతో కలిసి జెండాఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూమండల నుండి అత్యధిక మెజార్టీ ఇచ్చేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుల్ల మోహన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నర్సింగం, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, కో-ఆప్షన్ నెంబర్ నజీర్, అన్నెపు అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్ తాటికాయల వరుణ్, వార్డు సభ్యులు కుక్కల సారంగం, యాకూబ్, కసర బోయిన రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, కుల రాజు గుడ్డేటి స్వామి, నల్లబోయిన రాజు వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కడియంకు మద్దతుగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

లింగాలఘనపురం : స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి నామినేషన్ కార్యక్రమానికి మద్దతుగా జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండలం నుండి వెళ్లే వాహనాలను నెల్లుట్ల బైపాస్ వద్ద జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భారీ ఎత్తున పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని నర్మెట్ట, మచ్చుపహాడ్ గండిరామవరం, అమ్మాపురం, వెల్దాం, హన్మంతపురం, మలకపేట, బొమ్మకూర్,కన్నెబోయిన గూడెం,ఆగాపేట, గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించాలని సర్పంచ్ ఆమెడపు కమలాకర్, ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చింతకింది సురేష్, మచ్చుపహాడ్ గ్రామంలో సర్పంచ్ శివరాజ్, ఉమ్మడి మండలాల కో-ఆర్డినేటర్ పెద్ది రాజి రెడ్డి, ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



గులాబీ జెండా ఎగరేయడం ఖాయం

- అవకాశమిస్తే సేవ చేసుకుని, సేవకునిగా ఉంటా
- నియోజక వర్గ ఉపాధికై లెదర్ పార్కును పునరుద్ధరిస్తా
- ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేసిన కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఎన్నికల్లో బీఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ పోటీ చేయాలని ఆదేశించి, ఆశీర్వదించి పంపితే, మీ మధ్యకు, కేసీఆర్ ఆశీర్వాదందొరికింది...నియోజక వర్గ ప్రజల ఆశీర్వాద బలంకోసం వచ్చానని ప్రజలందరూ నిండు మనసుతో ఆశీర్వదించి, మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని, నియోజక వర్గంలో ఇంతటి జన ప్రవాహం చూస్తుంటే నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగరేయడం ఖాయంగా స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ధీమా వ్యక్తంచేశారు. గురువారం కడియం శ్రీహరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి ముందు వరంగల్ భద్రకాళి దేవాలయంలో కుటుంబ సభ్యులతో దర్శనంతో మొదలుకొని పూజలు, ప్రార్థనలు నిర్వహించారు, నియోజక వర్గంలో ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనంతరం అమ్మవారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆర్డీఓ కార్యాలయం వరకు వేలాది మందితో బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. మొత్తం నియోజక వర్గ కేంద్రం జనసంద్రంగా మారింది. జై బీఆర్ఎస్.. జై కడియం అంటూ నినాదాలతో హోరెత్తించారు. నామినేషన్ వేసిన అనంతరం ర్యాలీలో కడియంకు జన నీరాజనం పలికారు. పూల వర్షం, డప్పు వాయిద్యాలు, కళాకారుల ఆటపాటలు, గిరిజన మహిళల నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నానంటే, ప్రజల ఆశీర్వాద బలంవల్లేనని అన్నారు. రాజకీయ భిక్ష పెట్టింది స్టేషన్‌ఘనపూర్ అన్నారు. మరొక్క సారి జరగబోయే ఎన్నికల్లో నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. గత 30యేండ్ల రాజకీయ చరిత్రలో ఏరకమైన అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా, నిజాయితీగా నియోజక వర్గ అభివృద్ధికి పాటు పడినట్లు తెలిపారు. నాతో అయిన మేరకు ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తూనే ఉన్నానని అన్నారు. నియోజక వర్గంలో ప్రతీ గ్రామంలో, ప్రతీ ఎకరాకు ఆనాడు భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా దేవాదులకు రూపకల్పన చేసి, ప్రస్తుతం కేసీఆర్ నాయకత్వంలో పూర్తి చేసుకుని అన్ని గ్రామాలకు సాగునీరు అందిస్తున్నామని, అనేక గ్రామాలు గోదావరి జలాలు అందక ఉన్నాయని, ప్రజలు ఆదరించి, అవకాశమిస్తే, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, యుద్ధప్రాతిపదికన ఎక్కడైతే సాగునీరు అందడం లేదో, కాలువలను బాగు చేయించి, అవసరమైతే కొత్త కాలువలు నిర్మించి, చెర్వు, కుంటలు బాగుచేసి, ప్రతీ ఎకరాకు రెండు పంటలకు సాగునీరు అందించే పని తనదని అన్నారు. శివునిపల్లి, చాగల్, స్టేషన్ ఘనపూర్ కలుపుకుని ఆదర్శ మున్సిపాలిటీ సంకల్పం, 100 పడకల ఆసుపత్రి, మథర్ అండ్ చైల్డ్ కేర్ ఆస్పత్రితో పాటుగా, జనరల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు, లెదర్ పార్కు సంబధిత, వ్యవసాయ ఆధారిత పరిశ్రమ నెలకొల్పి యువతకు ఉపాధి, మహిళలకు కుటీర పరిశ్రమ, నియోజక వర్గ ప్రజలు తనకేమీ కొత్త కాదని, తన నిజాయితీ, పనితీరు తెలుసునని మరొక్కసారి అవకాశమిచ్చి నియోజక వర్గ అభివృద్ధికి సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. 2018లో రాజయ్యకు ఎమ్మెల్యే, ఎంపిగా అవకాశం ఇచ్చారని, నియోజక వర్గంలో పార్టీ ఎంత పటిష్టంగా ఉందో, ఇటీవల ప్రచార కార్యక్రమాల్లో తెలిసిందని, ప్రజల అమితమైన ప్రేమ, కేసీఆర్ సంక్షేమ పథకాల పట్ల అభిమానం కాబట్టే గులాబీ జెండాకు మరోమారు పట్టం కట్టాలని చూస్తున్నారన్నారు. కొందరు గ్రామాల పేర్లు తెలియని వాళ్ళు, ప్రజా సమస్యలు తెలియని వాళ్ళు, అభివృద్ధి పై ఆలోచన లేకపోగా, ప్రజలకు అందుబాటులో లేని, హైదరాబాద్‌లో ఉన్నవారు మనకవసరమా...అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొనగిరి ఆరోగ్యం, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, మారుజోడు రాంబాబు, బొల్లపల్లి క్రిష్ణ, మాదాసు వెంకటేష్, జెడ్పీటీసీ బొల్లం అజయ్, సీనియర్ నాయకులు బూర్ల శంకర్, పీకే రావు, ఉమా శంకర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, అభ్యుదయ సంఘం నాయకులు పోశాల క్రిష్ణ,బూర్ల రాజు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి, బీఆర్ఎస్‌కు జై కొట్టిన బొల్లపల్లి క్రిష్ణ

నియోజకవర్గంలో కాంగ్రెసుకు భారీ షాక్ తగిలింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీ వైద్య విధాన విభాగం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ బీఆర్ఎస్‌లో చేరగా వారికి మంత్రి దయాకర్ రావు, అభ్యర్థి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్యలు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల నాడి టిఆర్ఎస్ వైపే ఉందన్నారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చి, పోయే నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,ప్రజా సమస్యలు పరిష్కరించని నాయకులు ఉన్న పార్టీలు ఎదగవని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థికి ప్రజల సమస్యలు కాదుకదా, నియోకవర్గంలో ఎన్ని గ్రామాలు, వారి స్థితిగతులు తెలవని, అలాంటివారు ఎమ్మెల్యే అయితే ప్రజలకు మేలు ఎలా జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే వారిని గుర్తించలేరని, అందుకనే గుర్తింపు కలిగిన వారి మధ్యలో ఉండాలని ఈనిర్ణయం తెలుసుకున్నట్లు స్పష్టం చేశారు. కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు కష్టసుఖాలలో పాలుపంచుకునే గొప్ప మనసున్న నాయకుడని, అపార అనుభవం కలిగిన మేధావిగా వర్ణించారు. ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీకి పైగా గెలుపొందబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటేసి నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించాలని ప్రజలను కోరారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలని కళ్లెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ గ్రామ శాఖ పార్టీ కార్యాలయం ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు ముబ్బు కన్నయ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్, సీనియర్ నాయకులు మార్సు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు,మాజీ పాక్స్ చైర్మన్ బంద చంద్రమౌళి, ముబ్బు కరుణాకర్, మాజీ సర్పంచులు జిలెళ్ల రామకృష్ణ రెడ్డి, ఆరే నరహరి, ఉపసర్పంచ్ శివరాత్రి మల్లేష్, బూత్ కన్వీనర్లు ముబ్బు నర్సయ్య, నిడిగొండ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు ముబ్బు నాగేష్, కొండబోయిన సత్తయ్య యూత్ అధ్యక్షుడు నక్కిర్త కరుణాకర్, సీనియర్ నాయకులు ముబ్బు ఆదం, లింగాల సత్య నారాయణ, మారపాక రవి తదితరులు ఉన్నారు.

జనగామ జిల్లాలో భారీగా నామినేషన్లు

జనగామ-15, స్టేషన్‌ఘన్పూర్-15, పాలకుర్తి-14

నవతెలంగాణ-జనగామ

2023 సాధారణ ఎన్నికలకు జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఆరో రోజు గురువారం జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 44 నామినేషన్లు దాఖలయ్యాయి. జనగామ నియోజకవర్గంలో 15 స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో 15 పాలకుర్తిలో 14 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్లు వేయడానికి ఒకేరోజు మిగిలి ఉండడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. గురువారం నామినేషన్ వేసిన వారిలో ఆయా నియోజకవర్గాలలో ప్రధాన పార్టీలైన టిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం, బిజెపి, స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

షూటింగ్ బాల్ కోచ్‌గా కుమార్ ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



తెలంగాణ జాతీయ స్థాయి షుటింగ్ బాల్ జట్టుకు కోచ్‌గా మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన అన్నెపు కుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగినటువంటి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన జట్టును డిసెంబర్ 23నుంచి జనవరి 2వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు కోచ్‌గా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఇనుగాల యుగేందర్ రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్, భూక్య సుధాకర్, రజాక్, పీఈటీలు సుధాకర్, సఫీర్, రాజు, దిలీప్, చందర్ ఎంపిక పట్ల అభినందనలు తెలిపారు.

దళిత ముఖ్యమంత్రి ఏమైంది కేసీఆర్ ..?

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఇచ్చిన హామీల్ని ఏమాత్రం నెరవేర్చలేదని, దళిత ముఖ్యమంత్రిని ఎక్కడ చేసావ్... కాపలా కుక్కలా ఉంటానన్న మాటలు ఏమయ్యాయని స్టేషన్‌ఘనపూర్ బిజేపి అభ్యర్థి విజయ రామారావు అన్నారు. గురువారం ఆయన బిజేపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ మురళీధర్ గౌడ్, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జపల్లి సుభాష్, చిలుక విజయ రావు, అయిలోని అంజిరెడ్డి, యుగెందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుకు గట్టు క్రిష్ణ, సంపత్, వెంకటేష్ యాదవ్, సురేష్, రాజు, దిలీప్ పాల్గొన్నారు.

ఆపన్నహస్తం అందించడంలో జీవిత సార్థకత

చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అభాగ్యులకు ఆపన్నహస్తం అందించడంలో జీవిత సార్థకత ఉందని చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అన్నారు. చిల్పూర్ మండలం పల్లగుట్ట తన స్వగ్రామానికి చెందిన ఉపాధి లేని వారికి రూ. లక్ష పైగా వ్యయంతో కిరాణా దుకాణం, అంతేగాకుండా గొల్ల కురుమ యాదవులకు ఒగ్గు డోల్లు, ఇతర సామాగ్రి అందించి వారి కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా సాయం అందించారు. తాను చేస్తున్న సేవలకు గ్రామస్తులు, సాయం పొందిన కుటుంబాలు బాబుగారికి ఎంతో ఋణపడి ఉంటామని తెలిపారు. ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులే మిన్న అంటూ గ్రామస్తులు హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేరాలు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు వేల్పుల గట్టేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కుందారం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల రాములు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కుందారంలో గుగ్గిళ్ల రాములు నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, గండి యాదగిరి, జి.రవి, రామకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు లోక్కుంట్ల ఆగరాజు, అనిల్, శ్రీనివాస్, ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
11
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | నవంబర్ 10, 2023 | www.navatelangana.com

నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలి: ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు



బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ సందర్భంగా జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలించేందుకు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ఆధ్వర్యంలో ఆయా మండలాల అధ్యక్షులు ఏర్పాటు చేస్తున్నారు. నాగజ్యోతి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా విజయవంతం చేసేందుకు నాయకులు ఏర్పాటు చేస్తున్నారు.

బుద్ధారంలోఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని బుద్ధారం గ్రామంలో గురువారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు వైద్యాధికారి డాక్టర్ అనూష ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి వారి రక్త నమూనాలను సేకరించి రోగులకు అవగాహన కల్పించారు. 58 మంది రోగులకు రక్త నమూనాలను సేకరించి పరీక్షలు జరిపారు. మూడు రోజులపాటు ఫీవర్ సర్వే చేస్తున్నట్లు వారు తెలిపారు ఈవైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లావణ్య, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఏఎన్ఎం సుజాత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-వాజేడు

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ 12వ ఆవిర్భావం సందర్భంగా వాజేడు మండల కేంద్రం లోని కోమరంభీం విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మందల అధ్యక్షులు ఇర్ప బాలాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలు స్పందించటం లేదన్నారు. ఇప్పటికీ 3డీఏలు పెండింగ్ లో ఉన్నాయని, 1న జీతాలు రాని పరిస్తితి నెలకొందని అన్నారు. జీఓ 317తో స్థానికత సమస్యలతో సతమతమౌతున్నరని, ఏజెన్సీ నాన్ ఏజెన్సీ ఏరియా వ్యత్యాసం ఉండాలని, ఏజెన్సీ ప్రాంత లో జీవోలు అమలు చేయలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిద్ధబోయిన జోగయ్య, వాజేడు మండల నాయకులు పెండ కట్ల బుచ్చిబాబు (పిడి), మడివి నాగేందర్ రావు ,ఇర్ప వెంకన్న, సిద్ధ బోయిన భద్రాచలం, కుంజా సతీష్, చేలె నాగేంద్ర ప్రసాద్,నాలి వెంకటేశ్వర్లు, రామ్ భూపతి,గొడ్డే అనిల్, పి రాజ్యలక్ష్మి(పిఇటి),కుంజ తిరుపతి(పీఈటీ), ఎంజ అనీల్, బోదే బోయిన శ్రీనివాసు, మడే జనార్ధన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులలో కళలను ప్రోత్సహించాలి

క్వాలిటీ కోఆర్డినేటర్ సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

విద్యార్థులలో కళలను ప్రోత్సహించాలని విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. కళా ఉత్సవ్ -2023 సందర్భంగా నవంబర్ 9, 10 తేదీలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగులో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరయ్యారు. జానపద నృత్య, శాస్త్రీయ నృత్య, జానపద సంగీతం, శాస్త్రీయ సంగీతం, వాయిద్య సంగీతం పోటీలకు వివిధ మండలాల నుండి విద్యార్థులు హాజరయ్యారు. జానపద నృత్యం బాలికల విభాగంలో చందుశ్రీ(కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల జవహర్‌నగర్), శాస్త్రీ య నృత్యం బాలికల విభాగంలో అక్షయ(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోయగూడెం), జానపద వాయిద్య సంగీతంలో అజయ్(టిఎస్ఎంఎస్ జవహర్ నగర్ పాఠశాల), జానపద గాత్ర సంగీతం బాలికల విభాగం లో రాధిక(జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు), బాలుర విభాగంలో బన్నీ(టిఎస్ఎంఎస్ జవహర్‌నగర్), శాస్త్రీయ సంగీతం బాలికల విభాగంలో ప్రజ్ఞవేద(టీఎస్ఎంఎస్ బండారుపల్లి) రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా నరసింహ, బాలాజీ రవి, పోరిక రవికుమార్ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించగా కార్యాలయ కోఆర్డి నేటర్లు రమాదేవి, రాజు, సాంబయ్య, డిసిఇబి కార్యదర్శి విజయమ్మ, సహాయ కార్యదర్శి విక్రం రాజ్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలిపించాలని మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి అక్కినేని సుమన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ప్రచారంలో భాగంగా ఎడ్లప ల్లి గ్రామంలో గురువారం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ను గడప గడపకు పంపిణీ చేశారు.పుట్ట మదుకర్ ను గెలిపిస్తే బీఆర్ఎస్ పథకాలతోపాటు,పేదల కోసం తన సొంత స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రాజు,అక్కినవేని శ్రీనివాస్, తోట రమేష్, మంథని బుచ్చయ్య, మంథని బాపు, తోట రాజేశ్వర్ రావు, వేల్పుల రాజేందర్, కుక్కల రాజబాబు తోట రాజ సమ్మయ్య పాల్గొన్నారు.

జోరుగా గడపగడపకు బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని మడతపల్లి గ్రామంలో గురువారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. గృహలక్ష్మి పథకం పేరుతో ప్రజలను మోసం చేశాడని, గ్రామాల లో తిరుగుతుంటే కేసీఆర్ గృహలక్ష్మి ఇల్లు ఇస్తారని ఆశపడి ఉన్న ఇల్లును కూల్చుకున్నారని అన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని ద్రోహం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో కెసిఆర్ కుటుంబాన్ని ఫామ్ హౌస్ పరిమితం చేస్తారని అన్నారు. భూపాలపల్లిలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని చందుపట్ల కీర్తి రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని అన్నారు. గండ్ర సత్యనారాయణ రావు, వెంకటరమణారెడ్డిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని వారిద్దరి స్వభావం ఒకటేనని అవకాశం కోసం పార్టీలు మారే వ్యక్తులని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు లింగంపల్లి ప్రసాద్ రావు సుంకరి మనోహర్ మండల ప్రధాన కార్యదర్శి సురుగురి రాజేందర్ రెడ్డి మెతుకు పెల్లి బుచ్చిరెడ్డి బండారి రవి మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు బిజెపి మండల ఉపాధ్యక్షులు బొట్ల సుమన్ గారు వర ప్రసాదు దొడ్డే కోటేష్, మడతపల్లి గ్రామ కార్యకర్తలు మోరే సుధాకర్ సంతోష్ గాండ్ల రమేష్ కేదారి నరెడ్ల రవీందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సువిధ యాప్‌ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



సువిధ యాప్‌ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి తెలిపారు. గతంలో ఎన్నికల ప్రచారానికి సమావేశం నిర్వహించాలంటే కాగితంపై రాసి కార్యాలయాల చుట్టూ తిరిగితే అధికారుల అనుమతులు ఇచ్చే వారని, సమయం వథా అయ్యేదని, ప్రస్తుతం ఎన్నికల సంఘం సువిధ యాప్ ను తీసుకొచ్చిందన్నారు. అధికారుల వద్దకు వెళ్లాల్సిన పనిలేదని, యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే అనుమ తులు జారీచేస్తారన్నారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోందని, నామినేషన్ వేయగానే అభ్యర్థులు సభలు, సమావేశాలపై దష్టి సారిస్తారని, ర్యాలీలతో హోరెత్తిస్తారని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రచార పర్వంలో నిబంధనలు విధించిందన్నారు. అభ్యర్థులు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలన్నా ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుందని దీని కోసం సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఇలా దరఖాస్తు చేయాలి..

చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి సువిధ యాప్ డౌన్లోడ్ చేసు కోవాలి. సమావేశం నిర్వహించే వివరాలతో పాటు ఏ విధమైన అను మతులు కావాలో యాప్లో నమోదు చేయాలి. మీసేవలో చలానా చెల్లించాలి. చలానా రసీదు, సువిధలో నమోదు చేసిన వివరాలు రిటర్నింగ్ అధికారి కార్యా లయంలోఅందజేయాలి. దరఖాస్తు ఎన్నికల అధికారికి చేరిన 48 గంటల్లోగా ఎలాంటి జాప్యం చేయకుండా అనుమతులు జారీ చేస్తారు.ఏదైనా కారణంతో అనుమతుల్లో జాప్యం జరిగితే సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.

వీటికి అవసరం

ప్రచారంలో వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇంటింటి ప్రచారా నికి, ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహిం చేందుకు, సభల నిర్వహణ, సమా వేశాలు ఏర్పాటు చేయడానికి, తాత్కాలిక ఎన్ని కల కార్యాలయం ఏర్పాటు చేయడానికి, లౌడ్ స్పీకర్లు, జెండాలు, గోడపత్రికలు, కరపత్రాల , వీడియో ఆడియో ల వినియోగం తదితర వాటి కోసం అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిణి తెలిపారు.

బీఎస్పీ తోనే మంథని నియోజకవర్గంలో మార్పుకు నాంది

ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ... ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-కాటారం/మహదేవ్‌పూర్/మల్హర్‌రావు



మంథని నియోజకవర్గ మార్పు బీఎస్పీ తోనే సాధ్యమని బీఎస్పీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా నారాయణరెడ్డి అన్నారు.గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బీ-ఫామ్ అందజేసి నామినేషన్ దాఖలాలు చేశారు .ముందుగా మంథని పెట్రోల్ పంపు సెంటర్ నుండి డా బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీగా వచ్చి అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈసందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృ త్వంలో బహుజనుల ఐక్యతను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేయాలన్నారు. మంథని నియోజకవర్గంలో బహుజన రాజ్యాన్ని తీసుకొచ్చి, దొంగల రాజ్యాన్ని పారద్రోలాల్సారు.హత్యలు చేసే నాయకులను, అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న నాయకులను మంథని నియోజకవర్గం నుండి తరిమి కొట్టి తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థియించారు.



నామినేషన్ ర్యాలీలో తప్పిన పెను ప్రమాదం

మల్హర్‌రావు : బీఎస్పీ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా నారాయణరెడ్డి నామినేషన్ వేయడానికి వెళుతున్న క్రమంలో గురువారం కొందరు వ్యక్తులు కత్తులతో దాడికి యత్నించగా వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా చల్లా మాట్లాడారు. జన సంద్రోహన్ని చూసి ఓర్వలేక తనపై కత్తులతో దాడి చేయించడానికి కొందరు మంథని పెద్ద నాయకులు ఇంత చిల్లర హత్య రాజకీయాలకు తెర లేపారని ఆరోపించారు. మంథని నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమయ్యిందని, ప్రజలారా. అలోచించి ఓటు వేయాలని వేడుకున్నారు.

ఏటూర్‌నాగారంలో జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ



ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీలు గురువారం జోరుగా ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు ప్రచారాన్ని ముందుకు సాగించారు. కేసీఆర్ అందిస్తున్న పథకాలు, రాబోయే ఎన్నికల అనంతరం చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. పార్టీ పథకాలను చూసి ప్రజలు ఆకర్షితులు అవుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ములుగు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ. ఖాజాపాషా సీనియర్ నాయకులు సప్పిడి రామ్ నరసయ్య, దన్నపునేని కిరణ్. కాకులమర్రి భాస్కర్‌బాబు, కుమ్మరి చంద్రబాబు మాదరి, రామయ్య, గండే పెల్లినరసయ్య జాడి.బోజారావు, మెరుగు వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్, ఎస్కె ఖలీల్, ఎండి.అరిఫ్, ముంజ రాజేందర్, కొండాయి చిన్ని, ఎజాజ్, భాష పుల్లయ్య బాసాని శేఖర్, బట్టు రమేష్. బాబా బోడ సారయ్య అబీద్, తాళ్లపెల్లి మోహన్. దేపాక మల్లమ్మ, చిక్కుళ్ళ వినోద్, నారా ప్రశాంత్, గోగు నాగేశ్వరరావు, మార వంశీ తదితరులు పాల్గొన్నారు.

దయ్యాలవాగులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట




మండలంలోని పసర గ్రామ సమీపంలో దెయ్యాలవాగుకు ఈతకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పస్రా ఎస్సై షేక్ మస్తాన్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ప్రాజెక్టునగర్ గ్రామానికి చెం దిన వజ్జ సాంబశివరావు లిలియాస్ దివాకర్(38) పస్రా గ్రామంలో కార్పెం టర్ పనిచేసుకుంటూ జీవనం కొనసాగి స్తున్నాడు. మద్యానికి బానిసై ప్రతిరోజు విపరీతంగా త్రాగుతూ ఉండేవాడు. ఈక్రమంలో మద్యం సేవించి పస్రా గ్రామ సమీపంలోని దయ్యాలవాగు బ్రిడ్జి వద్ద ఈత కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు మునిగి చనిపోవడం జరిగింది. సమాచారం అందిన వెంటనే మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. రాత్రివేళ కావడంతో గాలింపు నిలిపి వేసి గురువారం ఉదయం గాలింపు చేపట్టగా సుమారు 12గంటల ప్రాంతంలో మృతదేహం లభ్యమయింది. మతుని తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



రెడ్డిపల్లిలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ -మహాముత్తారం

కొత్త వ్యక్తులు తమ గ్రామంలో వస్తే సమాచారం ఇవ్వాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహ ముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కార్డెన్ సేర్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికలు తమ గ్రామాల పోలింగ్ భూత్ లలో సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు. మావోయిస్టులకు సహకరించకూడదని రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఎన్నికల కోడ్ వల్ల 144 సెక్షన్ అమలలో ఉంటుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ రంజిత్ రావు, మహా ముత్తారం ఎస్సై దాసరి సుధాకర్, సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు

ఎస్సై షేక్ మస్తాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎన్నికల నేపథ్యంలో అపరిచితులకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఆశ్రయము కల్పించరాదని పసర ఎస్ ఐ షేక్ మస్తాన్ అన్నారు. గురువారం ఎస్ ఐ షేక్ మస్తాన్ తన సిబ్బందితో కలిసి ప్రాజెక్టు నగర్ గ్రామ సమీపంలోని గుత్తి గుంపును సందర్శించి మాట్లాడారు.ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామం కు వస్తే తమకు సమాచారం అందించాలని తెలియచేసారు. గ్రామంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం గుత్తికోయ ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.

శాశ్వత విద్యాసంఖ్య నమోదు తప్పనిసరి : విద్యాశాఖ అధికారి పాణిని



నవతెలంగాణ-ములుగు

పాఠశాల విద్యాశాఖ సెక్రటరీ ఉత్తర్వుల అనుసారం ఈ విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి హాల్ టికెట్లు, మార్కుల మెమోలపై శాశ్వత విద్యాసంఖ్య (పర్మనెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ - పెన్) ను ముద్రించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, ప్రవేశ రిజిస్టర్, రికార్డ్ షీట్, బదిలీ సర్టిఫికేట్ పై కూడా విధిగా ఈశాశ్వత విద్యా సంఖ్యను (పర్మనెంట్ ఎడ్యుకేషన్ నెంబర్- పెన్) అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలని వారు తెలిపారు. అదేవిధంగా అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు విధిగా అడ్మిషన్ రిజిస్టర్ లో ఉన్న విద్యార్థుల పేర్లు తప్పనిసరిగా యు డైస్ ప్లస్ లో నమోదు అయ్యేలా చూసుకోవాలని, దాని ప్రకారం మాత్రమే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, సర్టిఫికెట్ల ముద్రణ, నిధుల విడుదల జరుగుతుందని వారు తెలిపారు.

యుడైస్ ప్లస్ లో సరి చూసుకోవాలి

ఈ విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ యుడైస్ ప్లస్ లో ఉన్న సమాచారం నుండి తీసుకుంటున్న నేపథ్యంలో అన్ని యాజమాన్య పాఠశాలలు విధిగా, ప్రతి విద్యార్థిని యుడైస్ ప్లస్ లో నమోదు చేయాలని, విద్యార్థుల యొక్క పేరు, పుట్టిన తేదీ తదితర అన్ని వివరాలు సరిగా ఉన్నాయా లేదా సరిచూ సుకోవాలని సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్షం రాజు తెలిపారు.



సెక్టోరల్ అధికారి-1 అర్షం రాజు

జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలి

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ భిక్షపతి గౌడ్

నవతెలంగాణ-ములుగు



జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలనీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల భిక్షపతి గౌడ్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం అయినా కూడా జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. పక్క ప్రాంతాలైన భూపాలపల్లి, పరకాల, నర్సంపేట ప్రాంతాలలో బస్సు డిపోలు ఉన్నాయని, ప్రధాన రాజకీయ పార్టీలు బస్సు డిపో ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో అతిపెద్ద పరిశ్రమ అయినా కమలాపూర్ ఫ్యాక్టరీ రాజకీయా స్వార్థాల వలనే ఫ్యాక్టరీ మూత పడ్డదని అన్నారు. ఫ్యాక్టరీ మూతపడటం వల్ల వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఎంతోమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వివిధ రాజకీయ పార్టీల నాయకుల వల్లనే కమలాపూర్ ఫ్యాక్టరీ మూతపడ్డదని ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని, కమలాపూర్ ఫ్యాక్టరీ విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అన్నారు. ఈ రెండు ప్రధాన సమస్యలు ఎమ్మెల్యే అభ్యర్థులు స్పష్టమైన ప్రకటన చేయాలని, లేనిచో ఎన్నికల కోడ్ ఉన్నా కూడా శాంతియుత మార్గంలో చట్టబద్ధతలోనే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాజు, శ్రీనివాస్, ప్రశాంత్, కూలగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి

జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత



నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు సత్వరం పరిష్కారం అవుతాయని, వాటిని సదిద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలను ప్రోత్స హించరాదని, బాల్యవివాహాల ఇబ్బందులను, పరిణామాలను, ఫోక్స్ చట్టం గురించి వివరించారు. విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలికల హక్కుల మీద అవగాహన కల్పించారు. ప్రాథమిక దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లాలు, ప్రధాన కార్యదర్శి నగేష్, న్యాయవాదులు మహేష్, భాస్కర్, కపావతి, సైదులు, శ్రీను, ప్రవీణ్, కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలను ఓడించాలి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మతతత్వ బీజేపీ, నియంత పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాలను ఓడించాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధర్మన్న భవన్‌లో సిపిఐ మండల ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ దళితులు, క్రిస్టియన్లు, ముస్లిం పై దాడులు కొనసాగిస్తూ కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరే విధంగా, కార్మికుల శ్రమను కేంద్ర బిజెపి ప్రభుత్వం దోచుకుంటుందని ధ్వజమెత్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు రాష్ట్రంగా, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పు తెలంగాణగా కెసిఆర్ ప్రభుత్వం మార్చిందన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కేందుకు కేసీఆర్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కుతుందన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ గురించి కనీసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకపోవడం విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌లను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కాసు సాయి చరణ్, దాసరి లింగస్వామి, చొప్పరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌ను గెలిపించండి



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను గెలిపించాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వ్యవసాయ కూలీలను వేడుకున్నారు. గురువారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ పరిధిలో పత్తి ఏరుతున్న రైతు మహిళలను కలిసి పత్తి ఏరుతూ రెడ్యా నాయక్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మహబూబాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుసతీమణి మంజుల,రెడ్యా నాయక్ కోడళ్ళు నిత్య, సుష్మ,మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ గుగులోతు సింధూర, మరిపెడఎంపీపీ అరుణ, జెడ్పిటిసి శారద, బిఆర్ఎస్ నాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ బీసీ కాలనీలో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తుకి ఓటు వేయమని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, కడియాల వెంకట్రామయ్య, బొమ్మ కంటి రాంబాబు, బుర్ర దుర్గారావు, చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, జంపాల కుమార్, పసుపులేటి సతీష్, బోడ సాయి,రాజు, గుండమల్ల నాగేంద్రు, నాగేషు, వీరన్న, శ్రావణ్, భూక్య చిన్న, గట్టు శ్రీను పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఉప్పరపల్లి గ్రామంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమా మురళి నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు బండారు దయాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. ఉప్పరపల్లి బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చాగంటి రాములు, మాజీ వార్డు సభ్యులు ఆవుల లింగయ్య, రైతుబంధు మండల డైరెక్టర్ ఏర్పుల వెంకన్న, ఏర్పుల మహేందర్, గుండెబోయిన మల్లయ్య,జనిగల చంద్రయ్య, జెనిగల సాయిలు, అల్లి రమేష్, మండల సాంబయ్య, ఓర్సు రాజు, సకినాల ఐలయ్య, సబ్బికుంట తండావాసులు, జిల్లా అధ్యక్షులు భరత్ బాబు, ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దుస్తులు నాయక్, మండలాధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, నాగరాజు, అరిగే విజేందర్, మెట్టు రవీందర్, తండా రామయ్య, మద్ది శ్రీనివాస్, రాజబోయిన కుమారస్వామి, మెట్టు ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఆశీర్వదించండి... అభివృద్ధి చూపిస్తా...

- మండలంలో వివిధ గ్రామాలలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు
- కాంగ్రెస్ మహబూబాబాద్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

ఒక్కసారి ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని అనుకున్న దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తా అని కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండలంలోని రాజుల కొత్తపల్లి, జామ తండా, హనుమాన్ నగర్, తండా రత్తిరామ్ తండ నెల్లికుదురు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లుతో కలిసి గురువారం ఆశీర్వాద సభను నిర్వహించి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండలంలోని బంజర గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ చిర్ర సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది, ఎర్రబెల్లి గూడెంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలకృష్ణ, వావిలాలలో నాయిని సత్యపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది, మునిగలవీడులో బుద్ధ వెంకన్న దబ్బటి మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో 20 మంది,రాజుల కొత్తపల్లిలో మాజీ సర్పంచ్ కొండ జగన్నాథరెడ్డి, వై.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది, శ్రీరామగిరిలో రేస్ వెంకన్న, గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 60 కుటుంబాలు చేరినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మార్పు చెందాలని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నందుకు సంతోషకరమన్నారు. నేను ప్రతీ సమస్యను గుర్తించి ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ ప్రాంత వాసుడిగా అందుబాటులో ఉంటానని, ప్రజలు అనుకున్న దానికంటే ఎక్కువ మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్6 గ్యారంటీలను గ్రామంలోని ప్రతీ గడపకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఏర్పాటు చేసిన వెంటనే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే మోసపూరిత మాటలతో కెసిఆర్ అధికారంలోకి వచ్చి ప్రజల మోసం చేస్తున్నాడు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఆరోజు తెలంగాణ ఏర్పడితే నిధులు నీరు నియమకాలు వస్తాయని చెప్పాడన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కరి కూడా ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ఉద్యోగాలు ఇవ్వడంలో యువతను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్నంశెట్టి నాగరాజు, నెలకుర్తి వెంకటరెడ్డి, పొనుగోటి రామారావు, వారిపల్లి ఉప్పలయ్య క్రాంతి రెడ్డి, కదిర జగన్, గంజి గోవర్ధన్, కొప్పు శ్రీనివాస్, కడారి ఐలయ్య, కాసం రంజిత్ రెడ్డి, జిల్లా పర్శ రాములు, నరేష్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



నామినేటెడ్ పదవులు ఇస్తేనే మా మద్దతు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ ఇతర నామినేటెడ్ పదవులు గూడూరు మండలానికి చెందిన ఆదివాసులకు ఇచ్చే రాజకీయ పార్టీలకే మా మద్దతు ఇస్తామని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలోని జిల్లా అధ్యక్షులు బోల్లి సారయ్య అధ్యక్షతన ఆదివాసి దొర పటేల్ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అంగడి సెంటర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వరరావు దొర మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఆదివాసీల ఎస్టీల ఓటు బ్యాంకింగ్ 34000 ఉండగా జిల్లాలోని ఏజెన్సీ గూడూరు మండల కేంద్రంలో ఆదివాసి రాజకీయ అన్యాయం జరుగుతుందని, ఎంపీపీ, జెడ్పిటిసి నామినేటెడ్ పదవులు ఆదివాసీలకు దక్కడం లేదని ఈ పదవులు ఆదివాసి అభ్యర్థులకు కేటాయించే రాజకీయ పార్టీకి ఆదివాసీల మద్దతు ఉంటుందని 34 వేల ఓట్లు మెజార్టీ చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని 37 గూడాల ఆదివాసులు, మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు దొర పటేల్, సర్పంచ్ పూనం యాకయ్య, సర్పంచ్ పూనం ఎర్రయ్య, కొట్టం వజ్జయ్య దొర, మంగయ్య దొర, మూతి బుచ్చి రాములు,బిజ్జా పొట్టయ్య దొర, దానసరి రవి, ముయ్యబోయిన వెంకన్న, పొనక సురేందర్, బోయబోయిన వెంకన్న బూర్కా పాపయ్య, సోలం రవి, బండ నారాయణ దొర పటేల్‌లు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై గురువారం జరిగింది. సన్నూరు వెలికట్టే గ్రామాల మధ్య గీతా ఆశ్రమం వద్ద వరంగల్ ఖమ్మం హైవేపై గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందడం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ జగదీష్ పరిశీలించి మృతున్ని గుర్తించిన వ్యక్తులు తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి మండలం కిష్టపురం గ్రామానికి చెందిన ముద్దెరబోయిన యాకయ్యగా స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

ఐటీ,ఈడీ దాడులతో కాంగ్రెస్ గెలుపును ఆపలేరు

నవతెలంగాణ-బయ్యారం

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటి పై ఐటీఈడీ దాడులతో కాంగ్రెస్ గెలుపును ఆపలేరని కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ చైర్మన్ బానోతు రాము నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో కాంగ్రెస్ గెలవబోతుందని, దానికి ఎలాగైనా అడ్డుకట్ట వేయాలనే ఆలోచనతోటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఐటి ఈడి దాడులు నిర్వహించడం సిగ్గుచేటని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఐటిఈడి దాడులతో భయభ్రాంతులకు గురిచేసి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు తమ్మిశెట్టి రాందాస్, భూక్య రవి నాయక్, బానోత్ సుధాకర్ నాయక్, ఇస్లావత్ మంగీలాల్ నాయక్, పేరం సత్యం, దుబాకుల ఉపేందర్, గుగులోతు విక్రమ్ పాల్గొన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ వైస్ చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటి పై ఐటీఈడీ దాడులను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డిలు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యాదర్శి గట్ల గణేష్, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, రాసమళ్ళ నాగేశ్వర్ రావు, మధుకర్ రాజు, ఏనుగుల రాకేష్, సూరం సుధాకర్ రెడ్డి, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే పొంగులేటి ఇంటిపై ఐటి దాడులు

నవతెలంగాణ-గార్ల

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి భయంతోనే మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటి పై ఐటి దాడులు చేయిస్తున్నారని జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ అన్నారు. స్దానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 3 తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రభుత్వ అసమర్ధత పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్ని అవాంతరాలు సృష్టించిన కాంగ్రెస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు,జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, ఎ.వెంకటేశ్వర్లు, సుందర్, పర్తియా, గుగులోత్ శ్రీను,పృధ్వి, కె.కుమార్ గౌడ్, పాషా,మీరాపఠాన్, నాగరాజు, అశోక్ ,సురేష్, వీరేందర్, లెనిన్, బాధవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా అశోక్ యాదవ్



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన అశోక్ యాదవ్‌ను బ్లాక్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి తెలిపారు. గురువారం ఆయనకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్‌తో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చురుకైన వ్యక్తిగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు ఈ నియామక పత్రాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నూతన కార్యదర్శులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రధాన పాత్ర పోషిస్తానని అన్నారు. సహకరించిన మండల జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బండారు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి అశోక్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు పనికర ఉపేందర్, నాయకులు గుండెబోయిన బాలకృష్ణ, గుండెబోయిన శ్రీశైలం, దేవేందర్, గుండెబోయిన హరికృష్ణ, ప్రమోదు, నర్రవుల కిరణ్, గుండెబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసిలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి సందర్శించి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు నిర్వహిస్తున్న ఎన్నికల విధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వివరిస్తూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సి-విజిల్ యాప్ 1950 కాల్ సెంటర్ మీడియా మోనిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ సువిధ యాప్ పర్మిషన్స్ స్టాటిస్టికల్ సర్వే టీమ్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ పనితీరును తెలియజేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా యంత్రాంగం పోలీసు యంత్రాంగంతో సమన్వయంతో పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబు రాయ కాల్ సెంటర్ నిర్వహణతీరును జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌తో సందర్శించి పరిశీలించారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వ్యయ పరిశీలకులు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా నోడల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల అధ్వర్యంలో వాహన తనిఖీలు

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు రవాణాను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.గురువారం పోలీసుల అధ్వర్యంలో పలు రహదారి కూడలిలో వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తే సీజ్‌చేయడం జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం కేంద్ర బలగాలతో మండలంలోని పలు గ్రామాలలో కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్దానిక పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు బృందం తదితరులు పాల్గొన్నారు.



కల్వల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు నృత్య ప్రదర్శనలో తృతీయ బహుమతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కల్వల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన బాలికలు మహబూబాబాద్ జిల్లా స్థాయి ఫోక్ డాన్స్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్వల విద్యార్థులకు తృతీయ బహుమతి పొందారు. మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జిల్లా విద్యాశాఖ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన 'జిల్లాస్థాయి ఫోక్ డాన్స్' పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల విద్యార్థులు పాల్గొని తృతీయ స్థానం పొందారని, తృతీయ సానం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, సీనియర్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య, తండా సదానందం, గొట్టం రోజా రాణి, వి.నాగేందర్, ఆర్.బిక్షపతి, ఎం.ఏకాంబరం, సిహెచ్ రత్నమాల, వి.రాజేంద్రచారి, బి.బాల షోరెడ్డి, వి.రాము, ఏ.బలరాం, వ్యాయామ ఉపాధ్యాయురాలు బి.జ్యోతి, ఆర్.లక్ష్మీనారాయణ, ఎస్.సునీల్, ఎస్. రాధ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఈ ఎన్నికల్లో రెడ్యాను ఓడించాలి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఆరు పర్యాయాల కాలంలో నియోజకవర్గంలో 10 శాతం కూడా ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం అయిన ఎమ్మెల్యే రెడ్యాను ఈ ఎన్నికల్లో ఓడించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు భవనాలు నిర్మించలేకపోయారన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాహుల్, రాంబాబు, నవీన్, మధు, శివాజీ, రవి, కిరణ్, సౌజన్య అఖిల, రవళి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో తీవ్రమవుతున్న కోతుల బెడద

- పంటలు చేతికి వచ్చే సమయంలో రైతుల బెంబేలు
- ఎన్నికల ప్రచారానికి వచ్చే నేతలు హామీ ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఉన్న 20 గ్రామ పంచాయతీలలో ఉన్న ప్రజలు కోతుల భీభత్సంతో బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంలో పలు ఇండ్లలో రెప్పపాటు సమయంలో ఇంట్లోకి ప్రవేశించి ఆహార పదార్థాలను ఎత్తుకుపోతున్నాయని వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నం చేస్తే మీద పడి కరుస్తున్నాయంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు కోతుల బెడద పెరుగుతున్నప్పటికీ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కోతుల బెడదతో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఒంటరిగా బయటకు వెళ్లాలంటే వానర సైన్యం ఎక్కడ మీద పడి కరుస్తాయోనని భయాభ్రాంతులకు గురవుతున్నారు. ఉదయం పూట పిల్లలను బాక్సులు ఇచ్చి బడికి పంపించాలంటే తల్లిదండ్రులు పనులకు వెళ్లకుండా కోతుల భయంతో వెంట వెళ్లాల్సి వస్తుందని తిరిగి పాఠశాల నుండి తీసుకురావాల్సిన పరిస్థితులు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి వ్యాపారస్తులు కోతుల బెడదతో చిన్నచిన్న ఇనుప జాలీలు ఏర్పాటు చేసుకొని బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

పంటలు చేతికోచ్చే సమయంలో రైతుల అందోళన

వానర సేన కారణంగా ఇండ్లలో మహిళలు, రోడ్ల మీద తిరిగే ప్రజలు, చిన్న పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడడమే కాకుండా చేతికి వచ్చిన పంటలు ఆగం చేస్తుండటంతో రైతులు ఇబ్బందులుపడుతన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వానర సైన్యం దాడులతో వరి, మొక్కజొన్న, పెసర, వేరుశనగ పంటలు దెబ్బతింటున్నాయి.



వరి, మొక్కజొన్న కంకులను, పత్తి కాయలు కొరికి పడి వేస్తుండటంతో పంటలు నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఆహారం దొరక్క గ్రామాలలో ఇండ్ల మీద, పంట పొలాల మీద పడి ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.పొలాల దగ్గర కాపలా మనిషి లేకుంటే పంటలు కాపాడుకోలేని పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులు హామీ ఇవ్వాలి

ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల వాతావరణం కావడంతో ఎన్నికలలో వివిధ పార్టీల నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటి చేస్తున్న అభ్యర్థులు ఎవరు గెలిచిన మండలంలో కోతుల బెడద నివారణకు చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇవ్వాలని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు. కాగా గత నెల రోజుల నుండి గార్ల, ముల్కనూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చిన్న, పెద్దతేడా లేకుండా 12 మందికి పైగా కోతులతో గాయపడిన వారికి వ్యాక్సిన్ అందించినట్లు అయా హాస్పిటల్ వైద్య అధికారులు హన్మంతరావు, రవికుమార్‌లు తెలిపారు.

విద్యార్థుల సమస్యలపై ఏబీఎస్‌ఎఫ్ పోరాటం

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థుల సమస్యల సాధనకు ఏబీఎస్ఎఫ్ అనునిత్యం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ బాలకష్ణ చేతుల మీదుగా రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఏబిస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలతో పాటు, సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఏబిఎస్ఎఫ్ నిరాహారదీక్ష ఫలితంగానే ఇప్పటికీ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొనసాగుతున్నాయని అన్నారు. ఏబిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు బండి బుచ్చన్న ఆశయాలతో విద్యార్థుల ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

నవతెలంగాణ-కాశిబుగ్గ

మహిళా కార్మికుల సమస్యలు తనకు తెలుసని వారి సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. గురువారం కాశిబుగ్గ పార్కులో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న మహిళ కార్మికులతో తూర్పు బిఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా పలువురు మహిళా కార్మికులు మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే నరేందర్ దష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ మహిళా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల అనంతరం మహిళ కార్మికులందరికీ కేసీఆర్ బీమా అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ పోనీ స్వర్ణలతా భాస్కర్, ఆర్టిఏ మెంబర్ గోరంటాల మనోహర్ డివిజన్ అధ్యక్షుడు ఈటెల ఉమేందర్, నాయకులు యాక య్య, గణిపాక సుధాకర్, అంబి రాజు, నూకల రాణి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో ప్రజలకు భరోసా

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలో పాత ముగ్ధంపురం గ్రామంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా బొడ్రాయి వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రజలకు భరోసాను గడప గడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్రంలోని పేద ప్రజలకు, నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్నుమాస వీరస్వామి, ఉప సర్పంచ్ కర్ణాకర్, క్లస్టర్ ఇంచార్జిలు నన్నెబోయిన రమేష్, బొంత శ్రీనివాస్, కుండే కుమార స్వామి, సీనియర్ నాయకులు పోలేపల్లి బిక్షపతి, వేములపల్లి కుమారస్వామి, మేకల చిన్నస్వామి, కట్టూరి లక్ష్మణాచారి, మంచిగా స్వామి, వల్ల ఉప్పలయ్య, గుర్రం బిక్షపతి, ఎస్ కే పాషా, ఎస్.కె బొత్త, సంపత్ , భార్గవ్, కొండపర్తి గంగయ్య యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది తీరుపై ప్రజల ఆగ్రహం

నవతెలంగాణ-మట్టెవాడ

ప్లాస్టిక్ కవర్లను, చెత్తను బయటికి తరలించి అక్కడ తగలబెట్టడం డబుల్ పని ఎందుకు అనుకున్నారేమో గాని మున్సిపల్ సిబ్బంది 25వడివిజన్లో సిసి రోడ్డుపైనే ప్లాస్టిక్ సంచులను ప్లాస్టిక్ పైపులను తగలబెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. దీనిపై స్థానికుల నుండి వ్యతిరేకత, ఫిర్యాదులు అందిన నేపథ్యంలో హుటా హుటిన అంటించిన నిప్పును చల్లార్చి నీటితో కడిగి అంతా శుభ్రం చేసేసాం అనేసారు. వివరాల్లోకి వెళితే గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 25వ డివిజన్ నిజాంపూర్ కృషి హెూటల్ వెనుక వైపు ప్లాస్టిక్ గోనె సంచులు కవర్లు ప్లాస్టిక్ పైపులు వాటర్ బాటిల్స్, కుప్పలుగా పోసేసి వాటికి నిప్పు అంటించారు.గుప్పుగా వచ్చే పొగ దుర్వాసన భరించలేక కాలనీలోని స్థానికులు ఫిర్యాదులు చేయడంతో తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు మున్సిపల్ సిబ్బంది ప్రయత్నించారు. చెత్తకు నిప్పుపెట్టింది తాము కాదని, నూతనంగా గృహాలు నిర్మించే యజమానులు రోడ్డుపైకుప్పలుగా వేసి అంటించారని కాలనీలోని ప్రజలని దబాయించే ప్రయత్నం చేశారు. రోడ్లపై చెత్తను కాల్చివేస్తుంటే ఆ పొగతో తమకు లేనిపోని రోగాలు వస్తున్నాయని స్థానికులు గుర్రు అవుతున్నారు. రోడ్లపై చెత్తను వేసి నిప్పు పెట్టే లాంటి చర్యలు మరెవ్వరు పాల్పడకుండా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నామినేషన్ వేసిన జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే అభ్యర్థిగా, అలాగే ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుపై మరో నామినేషన్ గురువారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి రెండు నామినేషన్లు వేయడం జరిగిందన్నారు. భద్రకాళి అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని నామినేషన్లు అందించినట్లు, తమది కాంగ్రెస్ కుటుంబమని, కాంగ్రెస్ తమకు బీఫాం ఇస్తారనే నమ్మకం అధిష్టానంపై ఇప్పటికీ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకపోతే సింహం గుర్తుతో పోటీ చేస్తానని, ప్రజలు సింహం గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వరంగల్ పశ్చిమలో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు జంగా రాఘవరెడ్డి మధ్య మాత్రమే పోటీ ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తనకు ప్రత్యర్థి కాదన్నారు.

బోధన ప్రణాళికలను ఉపయోగించాలి

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని హైస్కూల్లో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మండల నోడల్ ఆఫీసర్ ఆనందం మాట్లాడుతూ వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, బోధన ప్రణాళికలను ఉపయోగిస్తూ తరగతి గదిలో బోధన చేయాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీరియడ్ ప్లాన్స్ ఆధారంగా టీఎల్ఎం వినియోగిస్తూ విద్యార్థులందరికీ అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలన్నారు. అదే విధంగా ప్రతిరోజు లైబ్రరీ పీరియడును ఉపయోగిస్తూ విద్యార్థుల చేత కథల పుస్తకాలు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్పీలు చుంచుకాల లింగారావు ఇ.వేణుగోపాలస్వామి, సిహెచ్. శ్రీనివాస్, సిఆర్పీలు రాజకుమార్, రేవతి, కాంప్లెక్స్‌లోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాలను పెంపొందించాలి



నవతెలంగాణ-వరంగల్

విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించాలని మాజీ కార్పొరేటర్ ఎలుగం లీలావతి సత్యనారాయణ అన్నారు. 23వ డివిజన్‌లో బ్లూమ్స్‌హైస్కూల్‌లో పిల్లలకు రోటి మేకర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా లీలావతి హాజరై పిల్లలు తయారు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించి తయారీ విధానం తెలుసుకుని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు అన్ని విషయాల్లో స్కిల్స్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రవిరాజు, బోల్లు సతిష్, భాషకర్ల హరిక్రిష్ణ పటేల్, లక్కర్స్ మోగిళి, ఇల్లందుల పద్మ, కోత్తపెల్లి వినయ్, రేహన అష్రఫ్, ఆక్బర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-ఖానాపురం

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో నిబంధనలను ఉల్లంఘించి గోడపత్రికలను, డోర్ పోస్టర్లను ప్రభుత్వ రహదారుల ప్రక్కన బహిరంగంగా అతికిస్తే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ అన్నారు. గురువారం మండలంలోని ఖానాపురం గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల పక్కన గోడపత్రికలను, డోర్ పోస్టర్లను రాజకీయ పార్టీ నాయకులు అతికించడంతో వారు దగ్గరుండి పంచాయతీ సిబ్బంది సహకారంతో పోస్టర్లను తొలగించారు.

ప్రజల ఆకాంక్షలను విస్మరించిన ఎమ్మెల్యే వినయ్ : నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ విస్మరించి దగా చేశారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి విమర్శించారు. గురువారం కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన వేయి స్తంభాల గుడి నుండి భారీ ర్యాలితో బయలుదేరి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, విద్యార్థుల కలలను నిర్వీర్యం చేసింది. టిఎస్‌పిఎస్‌సి వైఫల్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రావటం లేదు. ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే సమకూర్చుకున్నాడన్నారు. విభజనచట్టంలో పొందు పరచిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందింది ఈ ప్రభుత్వాలు ప్రజలకు ప్రజలు ఎప్పుడూ నిర్బంధం భయభ్రాంతులతో బతకవలసిన దుస్థితి నెలకొందన్నారు.

పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకంటే ఎంతో వెనుకబడిపోయిందని రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ, వరంగల్, కాజీపేట సిటీ ఎంతో వెనుకబడి పోయిందన్నారు. ప్రజలకు, ప్రజల ఆస్తులకు, ఇండ్ల స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధించిన ప్రగతి స్వరాష్ట్రంలో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అమలు చేస్తున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వలేదు నిరుద్యోగ యువకులకు కార్పొరేషన్ రుణాలు నిలిపివేశారని, హనుమకొండ నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలోనే 28వ స్థానానికి నెట్టివేశారన్నారు. రాష్ట్రం లోని ప్రభుత్వ విద్య వైద్య సంస్థలను నిర్లక్ష్యం చేసి ప్రజలకు అక్కరకు రాకుండా వాటి పట్ల విశ్వాసం లేకుండా చేశారన్నారు.

హనుమకొండ సిటీని డల్లాస్ చేస్తానని ఖల్లస్ చేసి పట్టణాన్ని సిరిసిల్ల, సిద్దిపేట కంటే వెనుకబడేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ ట్రై సిటీని కక్షతో నిర్లక్ష్యం చేసినారుకట్టించిన డబల్ బెడ్ రూమ్లు కూడా ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. హనుమకొండ నిరుద్యోగులకు పట్టుమని పదిమందికి ఉద్యోగం కల్పించలేదు. ఏ ఒక్క విద్యాసంస్థను పునరుద్ధరించలేదు. వరంగల్ పశ్చిమ ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, కవులు కళాకారులు నగర ప్రజలు నన్ను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంఎల్‌ఏగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీఐ వరంగల్ పార్లమెంట్ ఇంఛార్జి రవీంద్ర ఉత్తమరావుదల్వి, వరంగల్ వెస్ట్ ఏఐసిసి ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, ఏఐసీసీ సభ్యులు కొండపల్లి దయాసాగర్, రాష్ట్ర వఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ ఖుస్రుపాషా, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభా రాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి రాజయ్య, వై.ఎస్.ఆర్ పార్టీ నాయకులు కౌటిల్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జాహన్, అబూబకర్, సుంచు అశోక్, ఏ. నాగరాజు, బుద్ధా జగన్, గుంటి కుమార్, సీనియర్ నాయకులు పులి రాజు, ఎంవి.రాజు, టిపిసిసి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రోహిమున్నిసా బేగం, కర్రె బిక్షపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఎస్.సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకష్ణ, జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోమ్మతి విక్రమ్, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జూడోలో కివి పాఠశాలకు పతకాలు



నవతెలంగాణ-మట్టెవాడ

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 జూడో పోటీల్లో కివి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి గురువారం అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ఐ నిర్వహించిన పోటీల్లో కివి పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపై మక్కువ పెంచుకోవడం కూడా వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. జిల్లాస్థాయిలో బంగారం పతకం, రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించిన ఎస్.చంద్రహాస్, జిల్లా స్థాయి బంగారు పతకం సాధించిన పల్లకొండ సచిన్, జిల్లా స్థాయి రజత పతకం, కాస్య పతకం సాధించిన జి.జశ్వంత్, జిల్లాస్థాయి రజత పతకం సాధించిన ఎం.ఉమేష్ చంద్రలను వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, కోచ్ ఠాగూర్ రోహన్‌సింగ్, అధ్యాపకులు అభినందించారు.

పెద్ది గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా దళితులు పనిచేయాలని తెలంగాణ దళిత ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు దబ్బెట శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని టీడీఎఫ్ పోస్టర్‌ను మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దళిత సమాజానికి సముచిత స్థానాన్ని రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నటువంటి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వాన్ని దళిత సమాజం మొత్తం ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గం ఆర్థికంగా, రాజకీయంగా పెద్దపీట వేసింది పెద్ది సుదర్శన్‌రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి మురళీధర్‌రావు, కొత్తపల్లి కోటిలింగాచారి, కన్నం రాజేష్, సతీష్, కల్లపల్లి నరేష్, శ్రీనివాస్ గౌడ్, బొట్ల పవన్, మాలోతు ప్రతాప్, థామస్, గన్నేబోయిన చేరాలు, ఆకుల సాంబారావు, అశోక్‌లు పాల్గొన్నారు.

ఇంటింటా జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని ఆయా గ్రామాల్లో, గిరిజన తండాల్లో ఇంటింటికి బిఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి పెద్ది సుదర్శన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని పత్తిపాక, నెక్కొండ తండా, అప్పల్‌రావుపేట, నెక్కొండ, అలంకానిపేట, పెద్దకోరుపోలు, మడిపల్లి ,సాయిరెడ్డిపల్లె, కస్నా తండాల్లో మండల నేతలు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య సొసైటీ చైర్మన్ మారం రాము, రవీందర్ రెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, సర్పంచ్ గంగమ్మ, ఉప సర్పంచ్ వీరభద్రయ్య,వెంకన్న, బోల్లబోయిన వీరస్వామి, ఇంద్రసేనారెడ్డి, వెంకన్న, వ్యాగ్యానాయక్, నవీన్మాకుమార్, యాకుబ్, నరేష్, కె.సురేష్, యాకయ్య, బొడ్డుపల్లి రాజు, నరసింహారెడ్డి, మైదం రాజు, రమేష్, యాకాంతం, రవి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చూపు అభివృద్ధి వైపే : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

సీఎం కేసీఆర్ సహకారంతో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివద్ధిని చూసి ప్రజలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి పెద్దిని అధిక మెజారిటీ గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మండలంలోని మనుబోతులగడ్డలో బిఆర్ఎస్ ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు అవసరమైన నిధులు అందించి పల్లెలు పచ్చదనంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిది అని కొనియాడారు. ప్రజల ముందు చూపుతో ఆలోచించి అభివద్ధిని అంగీకరించి బీఆర్ఎస్‌కు ఓటు వేసి రెండవసారి పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్, సర్పంచ్ వల్లపు సోమయ్య, సొసైటీ డైరెక్టర్ అశోక్, కో ఆప్షన్ మెంబర్ మస్తాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో వలసల జోరు

నవతెలంగాణ-నల్లబెల్లి

నియోజకవర్గంలో, మండలంలో జరిగిన అభివద్ధిని చూసి మండలంలోని గ్రామ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలకు చెందిన కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ అన్నారు. మండలంలోని ముచింపుల తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు గురువారం బిఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ చెట్టుపల్లి మురళీధర్, క్లస్టర్ ఇన్చార్జిలు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

బ్రాహ్మణీయ హిందూ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం ఖిలా వరంగల్ పడమరకోట అమరుల స్థూపం వద్ద ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 39వ వర్ధంతి వేడుకలను న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్లుగా నియంత్ర విధానాలను అనుసరిస్తున్న కేసిఆర్ పార్టీని, అదేవిధంగా దేశ వ్యాప్తంగా బ్రాహ్మణ హిందూ ఫాసిస్టు విధానాలను ప్రైవేటీకరణను అమలు చేస్తున్న బిజెపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం హక్కులను కాలరాస్తూ బూటకపు వాగ్దానాలతో మరో సారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందన్నారు. పేదల, దళితుల భూముల ను అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కబ్జాలు చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనా యించి జైలుకు పంపిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్ర మంలో మానవహక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేషన్‌రావు, పాలకుర్తి సత్యనారాయణ వివిధ సంఘాల నాయకులు తీగల కిషన్, మైదం సంజీవ, నర్సింగం, కుమార్, కష్ణ, అక్బర్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమలో మా ఇద్దరి మధ్యే ప్రధాన పోటీ : జంగా



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సింహం గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇక్కడ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు తనకు మధ్య ప్రధాన పోటీ ఉంటుందని జంగా రాఘవరెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి మాజీ డీసీసీబీ చైర్మన్ జంగారాఘవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రెబెల్ గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ముందుగా వరంగల్ భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా బయలుదేరి హనుమకొండ ఆర్డిఓ కార్యాలయంలో తన నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాది కాంగ్రెస్ పార్టీ కుటుంబం నాకు ఇప్పటికీ అధిష్టానం మీద నమ్మకం ఉంది కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇస్తారని ఉద్వేగంతో అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకుంటే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజలు సింహం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ పశ్చిమలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు జంగా రాఘవరెడ్డి మధ్య మాత్రమే పోటీ ఉంటుందని,కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తనకు ప్రత్యర్థి కాదని జంగా రాఘవరెడ్డి స్పష్టం చేశారు.

నరకాసుర వధకు అన్ని ఏర్పాట్లు పూర్తి : మరుపల్లి రవి



నవతెలంగాణ-మట్టెవాడ

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నరకాసుర వధ కార్యక్రమానికి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగింది నరకాసురవధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి అన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం బోగిరోజున ఉర్సుగుట్ట వద్ద జరిగే నరకాసుర వధఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల గురించిన విశేషాలను గురు వారం రంగలీల మైదానం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ శని వారం సాయంత్రం 5 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం మొదలై 8 గంటలకు 70 ఫీట్ల ఎత్తు గల నరకాసురవధ విగ్రహానికి నిప్పు పెట్టి దహనం చేయడం ద్వారా నరకా సుర వధ కార్యక్రమాన్ని ముగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్, అన్న కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, తవటం నరసింహ, కొమ్మురాజులు, తదితరులు పాల్గొన్నారు.

నియంత పోకడలే ధర్మారెడ్డి ఓటమికి పునాది : రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-పరకాల

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియంత పోకడలతో పట్టణంలో ఎలాంటి అభివద్ధి చెందడం లేదని చల్ల ధర్మారెడ్డి నాయకుల ఒంటెద్దు పోకడలు నియంత పాలన నచ్చకనే నచ్చకనే యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు గురువారం పట్టణంలోని 18 19 వార్డులోని యువత టిఆర్ఎస్ చెయ్యని అభివద్ధికి నిరుపేదలకు అందించని సంక్షేమ ఫలాలు కేవలం టిఆర్ఎస్ నాయకులకే అందిస్తున్న సంక్షేమ ఫలాలే నచ్చకనే టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేరుతున్నారని అన్నారు రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి తగిన కనువిప్పు కలిగేలా ఓటమికి ప్రజల ఓటుతోనే నాంది పలుకుతారని అన్నారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువగప్పి పార్టీలో స్వాగతిస్తూ యువతకు అండగా ఉంటానని మీ ఉపాధి ఉద్యోగకు భరోసాగా నిలుస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్ దర్గాలో ఆరూరి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరూరి రమేష్ గురువారం నామినేషన్ దాఖలు చేసిన శుభ సందర్భంగా అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలిదర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలోకి మతపెద్దలు గౌరవ మర్యాదలతో తీసుకువెళ్లగా ఆరూరి మొక్కులు చెల్లించారు.

బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట టిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ గురువారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సుందరయ్య నగర్ లో శాఖ అధ్యక్షుడు జంగం రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి సలీం, నర్సింగరావు, సుదర్శన్, సునీల్, అనిల్, సంతోష్, జావిద్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో...

గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కార్పొరేటర్ ఓరి స్వర్ణలత భాస్కర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోరుతూ వివేకానంద కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాము ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్ నువ్వు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్, ఆర్టిఏ మెంబర్ గోరంటాల మనోహర్, నాయకులు నూకల రాణి వేముల నాగరాజు చిలువేరు పవన్ బానోతు కిరణ్, కిషోర్, సతీష్, నవీన్, నవ్యశ్రీ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా 'దొంతి' నామినేషన్



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిగా దొంతి మాధవరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి దొంతి నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థిగా కంభంపాటి పుల్లారావు, బీఎస్పీ అభ్యర్థిగా గుండాల మదన్ కుమార్ నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల్లో నామినేషన్లు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నూతన కార్యనిర్వాహక కమిటీకి వివిధ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అధ్యక్ష స్థానానికి బొమ్మినేని రవీందర్ రెడ్డి, దిడ్డి కుమారస్వామి, కంది రవీందర్ రెడ్డి, శ్రీరామ్ రవి నామినేషన్ దాఖలు చేయగా ఉపాధ్యక్ష పదవికి మొగిలి చంద్రమౌళి, మంచాల కష్ణమూర్తి శ్రీరామ్ రవి, కొత్త కిషోర్ కుమార్, లు, గౌరవ ప్రధాన కార్యదర్శి పోస్టుకు మాటూరి వేద ప్రకాష్, మంచాల కష్ణమూర్తి, శ్రీరామ్ రవి, కంది రవీందర్ రెడ్డిలు సంయుక్త కార్యదర్శి పదవికి సాగర్ల శ్రీనివాస్, కొత్త కిషోర్ కుమార్, నల్ల సాంబయ్య, శ్రీరామ్ రవి, కోశాధికారి పోస్టుకు ఆల్లే సంపత్, నల్ల సాంబయ్య, దెయ్యాల ప్రభాకర్ లు నామినేషన్ దాఖలు చేయగా కార్యవర్గ సభ్యుల స్థానానికి మరో పదకొండు మంది నామినేషన్ దాఖలు చేశారు. నేడు అభ్యర్థుల నామినేషన్ పరిశీలన 14న నామినేషన్ల ఉపసంహరణ, చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికైన నూతన కమిటీ మూడు సంవత్సరాల పాటు పదవిలో ఉంటుంది.

ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యం

నవతెలంగాణ-పరకాల

ప్రజా సంక్షేమమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని పరకాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ ఖాళి ప్రసాద్ సతీమణి డాక్టర్ స్వర్ణలత అన్నారు. గురువారం ఎన్నికల ప్రచార ప్రక్రియలో భాగంగా పట్టణంలోని తొమ్మిదవ వార్డు పరిధిలో స్థానిక అవార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో ఇంటింటా బిజెపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నిరుపేదల సంక్షేమ అభివద్ధి దేంగా కషి జరుగుతుందని రాబోయే ఎన్నికల్లో మీ బీసీ బిడ్డగా మీ ఊరు బిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తొమ్మిదవ వార్డు ప్రజలు బిజెపి అభ్యర్థి సతీమణితో పాటు నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే మధుగిరి, బిక్షపతి, సతీమణి చంద్రకళ, నిరంజన్, నారాయణదాస్, విజయ్, గోపి, తిరుపతి మహిళా నాయకులు సంధ్యారాణి, సరిత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గొర్ల పెంపకంతోనే యాదవుల ఆర్థికాభివృద్ధి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటనారాయణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గొర్ల పెంపకం ద్వారానే యాదవుల ఆర్థికాభివృద్ధి అని జిల్లా పశు పశుసంవర్ధకశాఖ అధి కారి డాక్టర్ వెంకట నారాయణ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ దేవన్నపేట లో గురువారం గొర్రెలు, మేకలలో వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులు, సిబ్బందికి పీపీఆర్ వ్యాధి నివారణ, జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హన్మకొండ జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 19వ తేదీ వరకు 53 టీముల ద్వారా జిల్లాలోని ప్రతిగ్రామంలో సుమారు 4లక్షల 65 వేల గొర్రెలు, 65 వేల మేకలకు ఉచితం గా పశుసంవర్ధక శాఖ సిబ్బంది ద్వారా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క గొర్రెల కాపరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గొర్రెలు, మేకలలో వచ్చే వ్యాధి నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఇంచార్జి పశువైద్యాధికారి డాక్టర్ అర్చనాక్రాంతి, వీఎల్‌ఓ సురేష్, ఎల్ఎస్ఏ నబీ, సాధిక్, రాహుల్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా రేవూరి నామినేషన్

నవతెలంగాణ-పరకాల



పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రేవూరి ప్రకాష్ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి గురువారం మంచి రోజు కావడంతో నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ నామినేషన్ దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి స్వీకరించారు ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల వెంకటరామిరెడ్డి దొమ్మటి సాంబయ్య గన్నోజు శ్రీనివాస చారి అసెంబ్లీ పరిశీలకులు డాక్టర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : పొన్నం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సంపూర్ణ అభివద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని గొల్లపల్లి, ముస్తఫాపూర్, గట్ల నర్సింగాపూర్, బొల్లోనిపల్లి, మంగళపల్లి, రాంనగర్ గ్రామాల్లో ఆయన గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందలే దన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు ఆనాటి వైఎస్ ప్రభుత్వంలో ప్రారంభించిన గౌరవెల్లి ప్రాజెక్టు నేటికీ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా సతీష్‌కుమార్ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజలు చేతిగుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

హామీలు నెరవేర్చని ఎమ్మెల్యే గండ్ర : కాంగ్రెస్



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల పరిధిలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ హామీ నెరవేర్చని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గండ్రసత్యనారా యణరావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు విస్తరణలో ఇల్లు కోల్పోయిన ప్రజలకు నెలరోజుల్లోముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు పత్రాలు ఇప్పిస్తా నని చెప్పి, సంవత్సర కాలం గడిచిన ఇచ్చినహామీ నెరవేర్చని అసమర్ధ నాయకులు గండ్ర వెంకటరమణారెడ్డి అని అన్నారు. పేదల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తున్నగండ్ర సత్యనారాయణరావుకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, మారేపల్లి బుజ్జన్న, బాసని శాంత, రఫీ, గ్రామశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతల రవిపాల్, మారేపల్లి రాజు, మార్కండేయ, మారెపల్లి రాజేందర్, సుదర్శన్, కట్టయ్య శంకర్, కోల శీను పాల్గొన్నారు.

కళా ఉత్సవాల్లో రాష్ట్రస్థాయికి మధులత ఎంపిక



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థిని మదులత తెలంగాణ కళా ఉత్సవాల పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిని దేవి తెలిపారు. హనుమకొండలో గురువారం జిల్లాస్థాయి పోటీలు నిర్వహించగా మదులత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మదులతకు జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు మధుసూదనారెడ్డి, కమిటీ సభ్యులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన మదులతను పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిని దేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

చల్లాను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గం అవినీతి పరులతో దోపిడికి గురైందని చల్లా ధర్మారెడ్డి ని ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యమని డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కన్నెబోయిన రాజయ్య యాదవ్‌లు అన్నారు. గురువారం ఆత్మకూర్ మండలం ఆత్మకూర్, గూడెప్పాడ్, కామరాం తిరుమలగిరి గ్రామాలలో ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్య కూడళ్ల వద్ద వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలు అభివద్ధి చెందాలంటే మీ అందరూ బీజేపీకే ఓట్లు వేసి గెలిపించాలన్నారు. హౌస్ బుజుర్గ్ గ్రామంలో గత తొమ్మి దేళ్ల క్రితం డబుల్ బెడ్ రూములు, పలు సంక్షేమ పథకాలు ఇస్తామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మోసం చేశారని వారందరూ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో 60 మంది పార్టీలో చేరగా కండువకప్పి కన్నెబోయిన రాజయ్య యాదవ్, మంద ఐలయ్య, వంగాల సమ్మిరెడ్డి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి జయంతి లాల్, ఎంపీటీసీ బయ్యా రామరాజు, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, టింగిల్‌కార్ సత్యనారాయణ, బంగాళ బుచ్చిరెడ్డి జిట్టా మధుపాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రకు పట్టం కట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారం గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కొత్తగట్టు సింగారం గ్రామాన్ని అభివద్ధి చేసిన ఘనత గండ్ర దంపతులకు దక్కుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి ఇంజపూరి సంతోష్ బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు పండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన యువకులు గుమ్మడి రమేష్, గజ్జి శ్రీనివాస్, మనోజ్, గోవర్ధన్, పోలిపాక రాజు, నాగరాజు, బాబు, రామకష్ణ, రషీద్, వంశీ, అజయ్, అశోక్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, పసుల ప్రవీణ్, కందగట్ల ప్రకాష్, జయపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ కు భారీగా తరలి వెళ్లారు.

'పశ్చిమ'లో జంగా నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ స్థానానికి జంగా రాఘవరెడ్డి గురువారం నామినేషన్ వేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎల్. రమేష్ కు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఒకటి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏ.ఐ.ఎఫ్.బి)నుండి మరొకటి (రెండు సెట్లు) నామినేషన్ పత్రాలను అందజేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎల్. రమేష్ తెలిపారు.



మాట తప్పని కేసీఆర్‌ను కాపాడుకుందాం : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

మాట తప్పని కెసిఆర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అప్పుడే అనేకసంక్షేమ పథకాలు వస్తాయని పరకాల టిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన దేవుడు కేసీఆర్ అని అడగకముందే వరాలిచ్చే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కాపాడు కోవాల్సిన బాధ్యత యువకులపై ఉందన్నారు.ఇప్పటికే అనేక అనేక సంక్షేమ పథకాలు అందించామని మళ్లీ ఓట్లు వేసి గెలిపిస్తే పథకంలో గహలక్ష్మి పథకంలో ఇండ్లను అందజేస్తామన్నారు. మహిళల కష్టాలు చూసి 400 రూపాయలకే తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు గ్యాస్ అందజేస్తామన్నారు. రైతులందరికీ రైతుబంధు అందించి వాళ్లని రారాజులు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందన్నారు. ఇప్పటికే పరకాల నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా అభివద్ధి జరిగిందని కొనియాడారు. మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివద్ధి చేస్తానని అన్నారు. బిజెపి అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచేందుకు రాలేదని ఆయన డాక్టర్ గా గ్రామాలలో పేరు సంపాదించుకుని మరో హాస్పిటల్ కట్టుకునేందుకు ప్రయత్నమే అన్నారు. బిజెపి నాయకులకు కూడా నన్ను విమర్శిస్తారా కన్నెర చేస్తే కనపడకుండా పోతారని మండిపడ్డారు.

కామారంలో మహిళలు అడ్డుకునే ప్రయత్నం

మండలంలోని కామారం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డిని రోడ్డు వెడల్పుల గహాలు కోల్పోయిన బాధితులు నెల్లుట్ల రాజు, మర్రి వినోద, బూర సాంబయ్య బాలాభద్ర నాగరాజు, కైలాసపతి, నెల్లుట్ల ప్రకాష్, కారుకుడి పైడి మరి కొంతమంది మహిళలు హామీలు ఇచ్చిన మాకు డబుల్ బెడ్ రూమ్ లు ఎందుకు ఇవ్వలేదని చల్లా ధర్మారెడ్డి ప్రచార రథాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.సీఐ పోలీసులతో బాధితులను బుజ్జగించారు. అనంతరం బాధితులు బరాస నాయకులతో వాగ్వాదానికి దిగారు. ఆత్మకూరు ప్రచారానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డిని వికలాంగులు కాలు కోల్పోయి ఐదు సంవత్సరాలవుతున్న పెన్షన్ రావడం లేదంటూ నిరసన తెలిపాడు.

ఈ ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుంపలపల్లి బుచ్చిరెడ్డి,ఎన్నమాళ్ల రవీందర్, కానగంటి సంపత్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్, రాష్ట్ర సర్పంచులు మచ్చిక యాదగిరి గౌడ్, విజయ అంశాల్ రెడ్డి ,అర్షం బలరాం, ఉపసర్పంచ్లు వంగాల స్వాతి,పూజారి స్వప్న, టిఆర్ఎస్‌జిల్లా నాయకులు భాషబోయిన సదానందం, పొగాకుల సంతోష్, పైడి, రేవూరి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్రంగా ఎన్నికల బరిలో నిలుస్తాం : ఐఐఐ



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

సామాజిక దక్పథంతో తెలంగాణలో అన్ని వనరులను ఎలా ఉపయోగించుకోవాలి అనే తరుణంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ ఇన్నోవేటివ్ పాలిటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రణాళికలు తయారుచేసి ఎన్నికలకు తమ అకాడమీ తరపున స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ట్రిబుల్ ఐపి అకాడమీ డైరెక్టర్ గోపి దాస్ తిలక్ తెలిపారు. గురువారం ములుగు రోడ్‌లోని ట్రిబుల్ ఐపి అకాడమీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రైతు సేవలు, వైద్యరంగం, విద్యారంగం, ఉద్యోగ కల్పన, ఉద్యోగులు చట్టాలు చేయడం, సవరించడం న్యాయ వ్యవస్థ వంటి కార్యక్రమాలతో ఈ ఎన్నికల్లో ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించి ఐదు నియోజకవర్గాలలో తమ అభ్యర్థులు పోటీకి సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే తమ అకాడమీలో రూపొందించిన ఈ ప్రణాళికల ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగు పడటమే కాకుండా స్వయం ప్రతిపత్తిని గరిష్ట స్థాయిలో అధిగమిస్తుందన్నారు. తాము రూపొందించిన ఈ ప్రణాళికల ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రజల ఎదుగుదలకు సామాజిక స్పృహ కలిగింపజేస్తుందని పేర్కొన్నారు. తమ అభ్యర్థులు పోటీ చేసే నియోజకవర్గాల అభ్యర్థులు వరంగల్ తూర్పు జోగి శ్వేత, పశ్చిమ బొమ్మగాని భార్గవ్, వర్ధన్నపేట జోగు శ్యామ్, పరకాల ప్రసాద్ సంగి, భూపాలపల్లి గోపిదాస్ రజిని పోటీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల్లో లబ్ధికే బీజేపీ బీసీ సీఎం జపం

- చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి
- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

బీసీలకుచట్టసభలలో రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టి ఆమోదించని బిజెపి రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని బీసీహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. కేవలం ఎన్నికల లబ్ధి కోసమే బీసీ ముఖ్యమంత్రి రాగం తీస్తున్నారన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సమగ్ర అభివద్ధికి సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు తగిన నిధులు కేటాయించకుండా బీసీలకు తీరని అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు లక్షలాది కోట్ల రూపాయల దేశ సంపదను ధారాదత్తం చేసిందన్నారు. బీసీనని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖనుకూడ ఏర్పాటు చేయకపోవడం బీసీల ఎడల వారికున్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తున్నదన్నారు. చట్టసభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీకుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. మాయ మాటలతో బీసీలను వంచిస్తున్న మోసపూరిత దగాకోరు పాలక పార్టీలకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో బీ ఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు అన్నారు. ఐనవోలు మండలంలోని కక్కిరాలపల్లి లో గ్రామ అధ్యక్షులు పైండ్ల సంపత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రోడ్ షోలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కే.ఆర్ నాగరాజు కక్కిర్యలపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు బాగు పడతాయని ఆశించిన ప్రజలకు నిరాశ ఎదురైందని ముఖ్యంగా నిధులు నియామకాలు నీళ్లతో ఏర్పడిన తెలంగాణలో యువతకు నిరాశ ఎదురయిందన్నారు. కేవలం ముఖ్యమంత్రి కుటుంబం తప్ప తెలంగాణ ప్రజలు ఏమాత్రం బాగుపడలేదు అన్నారు, స్థానికేతరుడైన ఆరూరి రమేష్ ను ఈ ప్రాంత ప్రజలు రెండు పర్యాయాలు శాసనసభ్యులు గా ఎన్నుకుంటే ఆయన అన్ని మండలాలలో గెస్ట్ హౌస్ కట్టుకున్నడు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగితేలుతూ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించాడు అని అన్నారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి శంకరగిరి మాన్యాలు పంపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని నాగరాజ అన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఇదే సరైన సమయం అని అన్నారు . నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా ఆరు గ్యారెంటీలు ఎన్నికల మేనిఫెస్టోను తప్పకుండా అమలు చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సోదరీమణులు, పాత్రికేయ మిత్రులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, వార్డ్ మేంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ప్రజలే తరిమికొడతారు

నవతెలంగాణ-పరకాల



నిరుపేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా తెలం గాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికారాన్ని చేపట్టిన టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పదేళ్లలో నెరవేర్చని కెసిఆర్ ప్రభుత్వాన్ని ఖచ్చితంగా ప్రజలు కూలగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర విజయ చందర్‌రెడ్డి అన్నారు. గురు వారం పట్టణంలోని గ్రామీణ బిజెపి ప్రాంత కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నియోజక వర్గంలో టిఆర్ఎస్ పాలకుల వల్ల ఎలాంటి అభివద్ధి జరగలేదని అన్నారు ఇచ్చిన వాగ్దానాలలో ఏఒక్కటి పూర్తిస్థాయిలో అమలు పరచకపోవడమే టిఆర్ఎస్ పార్టీ లో వ్యతిరేకత మొదలైందని అన్నారు రాష్ట్రంలో పరకాల నియోజకవర్గంలో ఖచ్చితంగా బిజెపి అధికారులకు వస్తుందని ఖచ్చితంగా బీసీనే ముఖ్యమంత్రిని దేశ ప్ర ధాని నరేంద్ర మోడీ చేస్తారని అన్నారు. సంక్షేమ ఫలాలను అందించని టీఆర్ఎస్ నాయకులను రాష్ట్రంలో ప్రజలు తిరగనియ్యరన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చేలా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుట్ట రవీందర్ జితేందర్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి ఎర్రం రామన్న లింగయ్య జంగిలి రాజేందర్ రవు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ రాజ్యమే

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్రం రాబోయేది కాంగ్రెస్ రాజ్యమే మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నూతన కార్యకర్తలకు పారి కండువా కప్పి ఆహ్వానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస నాయక్ పర్వతగిరి బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వంగ సాయికష్ణ, నూనె మల్లేశం, ఏనుగల్లు గుగులోతుతండా గ్రామం నుండి తెలంగాణ ఉద్యమకారుడు వార్డ్ మెంబర్ లావణ్య,ఎస్ ఎం సి చైర్మన్ బానోత్ మోహన్, బానోతు రవి, భానోత్ వంశీకష్ణ, శివ లాల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గొడుగు బిక్షపతి, మండల నాయకులు వంగాల రవీందర్, పర్వతగిరి మాజీ ఉపసర్పంచ్ మట్ట కుమార స్వామి, పెద్ద తండా అధ్యక్షుడు వీరన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చౌటపల్లి మాజీ సర్పంచ్

మండలం లోని చౌటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు గురువారం మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యం లో వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు సమక్షం లో చేరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం జనార్దన్,వర్ధన్నపేట కాంగ్రెస్ మహిళా సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మండలం లోని గోపనపల్లి గ్రామానికి చెందిన గుండమాల బాబు మతి చెందగా గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మిట్టపెల్లి నాగార్జున, ఎంపీటీసీ సురా రమేష్ లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎండీ పాషా, సలీమ్ పాషా,గట్టయ్య కుమారస్వామి,రాజు,సావిత్రి, రమ కొమ్మాలు,దేశాయ్,ముంజాల రాజు, కిరణ్, వేణు, రాము, దేవేందర్, దేవరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నుండి అక్కెనపల్లి యాదగిరి బహిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ

పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున సిపిఎం పార్టీ నుండి అక్కినేపల్లి యాదగిరిని బహిష్కరిస్తున్నట్లుగా సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య తెలియజేశారు. ఈ మేరకు గురువారం పత్రికలకు ఒక ప్రకటనను విడుదల చేశారు. క్రమశిక్షణకు, పార్టీ సిద్ధాంతాలను ఎవరు అతిక్రమించిన, పార్టీకి నష్టం కలిగేల, వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు .యాదగిరి అన్ని నిబంధనలను ఉల్లంఘించి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డాడని అందుకే జిల్లా కమిటీ నుండే కాకుండా, పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తూ బహిష్కరణ వేటు వేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.

కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘుకు డాక్టరేట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ నెట్‌వర్క్ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ సల్లా రఘుకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో డాక్టర్ సల్లా రఘును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి ప్రొఫెసర్ టి.ఆదిలక్ష్మి పర్యవేక్షణలో "ఎ కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్ మోడల్ ఫర్ ఆటోమేటిక్ సెగ్మెంటేషన్ ఆఫ్ బ్రెయిన్ ఎంఆర్ఐ ఇమేజెస్" అనే శీర్షికతో రఘు తన పిహెచ్‌డి థీసిస్‌ను సమర్పించారని తెలిపారు. బ్రెయిన్ ఎంఆర్ఐ చిత్రాలలో బ్రెయిన్ ట్యూమర్‌లను గుర్తించడానికి, విభజించడానికి ఒక ప్రత్యేకమైన డీప్ లెర్నింగ్ మోడల్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఇది మొత్తం కణితి ప్రాంతం, మెదడు ఎంఆర్ఐ చిత్రాలలో సబ్ ట్యూమర్ ప్రాంతాలను విభజించి, ఇది తదుపరి రోగ నిర్ధారణ, చికిత్స ప్రణాళిక కోసం వైద్యులకు సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సూర నర్సింహా రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల్ హెడ్స్, డీన్స్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆరూరికి నామినేషన్‌కు చిన్నారుల విరాళం



నవతెలంగాణ-ఐనవోలు

వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఏ ఆరూరి రమేష్‌కు నామినేషన్ మొత్తాన్ని అందించిన చిన్నారులు. గురువారం ఆరూరి రమేష్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా నామినేషన్ కాషన్ డిపాజిట్ మొత్తాన్ని ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన చిన్నారులు వేముల చాతుర్య, బ్రాహ్మిణి లు అందించారు. ఉదయం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ కు అందించారు. ముచ్చటగా మూడోసారి గెలవాలని ఆకాంక్షించారు. 2018 ఎన్నికల సందర్భంలోనూ ఆరూరి రమేష్ కు ఈ చిన్నారులు నామినేషన్ మొత్తాన్ని అందించారు.

కేయూ కబడ్డీ జట్టు కోచ్‌గా పల్లపు కిషన్

నవతెలంగాణ-హసన్‌పర్తి



దక్షిణ జోన్‌ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పురుషుల టోర్నమెంట్ (2023-2024) కేయూ జట్టు కోచ్‌గా భీమారంకు చెందిన పల్లపు కిషన్ నియమితులయ్యారు. కిషన్ నియామకం పట్ల 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లు యాదవ్, బీఆర్ఎస్ భీమారం అధ్యక్షుడు రాయకంటి సురేష్, 55వ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, నేతాజీ యూత్ అధ్యక్షుడు గడ్డం రమేష్, ఉపాధ్యక్షుడు కొండవలస దేవరాజు, రాయకంటి సుభాష్, సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, బంధువులు, స్నేహితులు, డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	60,760	▼ 440
22 క్యారెట్లు	55,700	▼ 400
కిలో వెండి	76,200	▼ 300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

బిజినెస్

అపోలో హాస్పిటల్స్ లాభాల్లో 14% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో అపోలో హాస్పిటల్స్ ఏడాదికేడాదితో పోల్చితే 14 శాతం వృద్ధితో రూ.233 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.204 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.4,251 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ2లో 14 శాతం పెరిగి రూ.4,846.9 కోట్లుగా చోటు చేసుకుందని ఆ సంస్థ గురువారం వెల్లడించింది. వచ్చే నాలుగో త్రైమాసికంలో తమ డిజిటల్ హెల్త్ వేదిక అపోలో హెల్త్‌కో లాభాల్లోకి రానుందని అపోలో హాస్పిటల్స్ అంచనా వేసింది. సెప్టెంబర్ 27న కోల్‌కత్తా, సోనాపూర్‌లోని రెండు మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్లను కొనుగోలు చేసింది. వీటి సామర్థ్యం 325 పడకలుగా ఉన్నాయి. పూణెలోని కొత్త హాస్పిటల్‌లో రూ.675 కోట్లతో 250 పడకలను పెంచనున్నట్లు పేర్కొంది. దీంతో మహారాష్ట్రలోని ముంబయి, పూణె, నాసిక్‌లోని తమ హాస్పిటల్స్‌లో 1000 పడకలకు విస్తరించనున్నట్లు వెల్లడించింది. గురువారం బిఎస్ఇలో అపోలో హాస్పిటల్స్ షేర్ 3.78 శాతం పెరిగి రూ.5,304 వద్ద ముగిసింది.

ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్‌కు రూ.77 కోట్ల రెవెన్యూ

కూలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.77.02 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.67.31 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇదే సమయంలో రూ.4.63 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం త్రైమాసికంలో రూ.4.47 కోట్లుగా నమోదయ్యింది. 2023-24 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 18.23 శాతం వృద్ధితో రూ.132.22 కోట్ల రెవెన్యూ ఆర్జించినట్లు ఐస్‌మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ సిఎం చంద్రకాంత్ పటేల్ తెలిపారు.

గ్రాన్యూల్స్ ఇండియా లాభాల్లో తగ్గుదల

ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 30 శాతం తగ్గుదలతో రూ.10.21 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.14.51 కోట్ల చొప్పున లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో రూ.4.79 కోట్ల లాభాలు ప్రకటించింది. క్రితం క్యూ2లో కంపెనీ రెవెన్యూ 3 శాతం పెరిగి రూ.118.95 కోట్లుగా నమోదయ్యింది. తమ కంపెనీ ఐటి భద్రతను మెరుగుపర్చుతున్నామని గ్రాన్యూల్స్ ఇండియా సిఎండి డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి అన్నారు.

భారత్‌లో వ్యాపారాన్ని కొనసాగిస్తాం

- డిస్నీ సిఇఒ వెల్లడి

న్యూయార్క్ : భారత్‌లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తామని డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్ స్పష్టం చేశారు. అమెరికాకు చెందిన ఈ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ భారత్‌లోని తన వ్యాపారాలను విక్రయించనుందని గత కొన్ని రోజులుగా వస్తున్న ఊహాగానాలను ఐగర్ ఖండించారు. తమ వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి అనేక మార్గాలను ఆన్వేషిస్తున్నామన్నారు. భారత్‌లో తమ వ్యాపారం సజావుగా సాగుతోందని.. లాభాలను ఆర్జిస్తున్నామన్నారు. అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో మార్కెట్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు.

టీవీఏలో కొత్త కుటుంబాన్ని కనుగొన్నాను.. లోకి సీజన్ 2 టామ్ హిడిల్‌స్టన్

నవతెలంగాణ-హైదరాబాద్ : గాడ్ ఆఫ్ మిస్చీఫ్‌తో మరపురాని ప్రయాణంలో వీక్షకులను తీసుకువెళ్లేందుకు, మార్వెల్ స్టూడియోస్ లోకి సరికొత్త సీజన్‌ను డిస్నీం హాట్‌స్టార్ అందిస్తోంది. మొదటి సీజన్ భారీ విజయం సాధించిన తర్వాత తర్వాత, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కెవిన్ ఆర్. రైట్ మరోసారి అభిమానుల-ఇష్ట పాత్ర లోకిని మళ్లీ తెర పైకి తీసుకురాగా, ఈ పాత్రను ప్రియమైన స్టార్ టామ్ హిడిల్‌స్టన్ పోషించారు. అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న ఒరిజినల్ లైవ్-యాక్షన్ సిరీస్‌కు జస్టిన్ బెన్సన్, ఆరోన్ మూర్‌హెడ్, డాన్ డెలీవ్ మరియు కస్రా ఫరాహానీ దర్శకత్వం వహించారు. లోకి రెండవ సీజన్, ఇప్పుడు డిస్నీం హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతోంది. సీజన్ 1లో దిగ్భ్రాంతికరమైన ముగింపు అనంతరం లోకి టైమ్ వేరియెన్స్ అథారిటీ (TVA) ఆత్మ కోసం పోరాటంలో చిక్కుకుంటుంది. నటీనటులు సోఫియా డి మార్టినో మరియు ఓవెన్ విల్సన్ కల్ట్ షోలో తమ పాత్రలను తిరిగి కనిపించడంతో పాటు కొత్త సాహసాన్ని చేస్తూ లోకిలో చేరారు. మార్వెల్ స్టూడియోస్ లోకి సీజన్ 2ని హిందీ, ఇంగ్లీష్, తమిళం మరియు తెలుగులో ప్రతి వారం కొత్త ఎపిసోడ్‌లతో ప్రసారం అవుతోంది.

నయారా ఎనర్జీ పండుగ రివార్డింగ్ ఆఫర్లు

ముంబయి : ప్రస్తుత పండుగ సీజన్ సందర్భంగా నయారా ఎనర్జీ తమ వినియోగదారులకు ప్రత్యేక రివార్డులను అందిస్తున్నట్లు తెలిపింది. ఇందుకోసం 'సబ్ కి జీత్ గ్యారెంటీడ్'ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ క్యాంపెయిన్‌లో వినియోగదారులు రూ.200 కంటే ఎక్కువ పెట్రోల్ కొనుగోళ్లపై రూ.1,000 వరకు ఖచ్చితమైన వోచర్లను అందిస్తున్నట్లు పేర్కొంది. వోచర్లతో పాటు కస్టమర్లు స్మార్ట్‌ఫోన్‌లు, 2 వీలర్‌ల నుండి కార్ల వరకు అనేక బహుమతులను గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.

పర్ఫెక్ట్ దీపావళి లుక్స్: స్టైలింగ్ మేక్ఓవర్.. డైసన్ ఎయిర్‌వ్రాప్ మల్టీ-స్టైలర్

నవతెలంగాణ-హైదరాబాద్ : దీపావళి సీజన్లో, అనేక దీపావళి పార్టీలు, కార్డ్ రాత్రులు మరియు వేడుకలు చేసుకోవలసిన కారణంగా హెయిర్ స్టైలింగ్ రోజువారీ వ్యవహారం అవుతుంది. అయినప్పటికీ, తరచూ స్టైలింగ్ చేసుకోవడంతో మన జుట్టు దెబ్బ తింటుంది. అలాగే, ప్రతిసారీ సెలూన్‌కి వెళ్లడం చాలా సమయం తీసుకోవడంతో పాటు, ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. ఈ సమస్యలకు పరిష్కారాన్ని అందించేందుకు డైసన్ ఎయిర్‌వ్రాప్ మల్టీ-స్టైలర్ అందుబాటులోకి వచ్చింది. ఇది విపరీతమైన వేడితో జుట్టుకు నష్టం కలుగకుండా, శిరోజాలను బుజ్జగించేందుకు అత్యుత్తమ దీపావళి బహుమతిని అందిస్తోంది. పండుగ సీజన్‌లో విపరీతమైన వేడితో డ్యామేజ్ కలుగకుండా మీ హెయిర్ గేమ్‌లో అగ్రస్థానంలో ఉండేలా డైసన్‌లో గ్లోబల్ లీడ్ స్టైలిస్ట్, అమీ జాన్సన్ కొన్ని హెయిర్ కేర్ మరియు స్టైలింగ్ చిట్కాలను మీ కోసం పంచుకున్నారు.

అయ్యో దానం..పాపం మల్లారెడ్డి

అప్పుల్లో దానం నాగేందర్

- కారు కూడా లేని మంత్రి మల్లారెడ్డి
- ఎన్నికల అఫిడవిట్లో సిత్రాలే సిత్రాలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

అబద్ధాలు ఆడినా అతికినట్టుండాలే అని ఎనకటికి ఒక సామెత ఉంది. తిమ్మిని బమ్మిని చేయడంలో నాలుగాకులు ఎక్కువ చదివిన మన నేతలు అబద్ధాలను నిజాలుగా నమ్మించడంలో ఘనాపాటీలు.. ప్రస్తుత ఎన్నికల్లో పోటీబడుతున్న అభ్యర్థుల అఫిడవిట్లు ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రోల్స్ రాయల్, మెర్సిడార్ బెంజ్, ఆడి లాంటి ఖరీదైన కారుల్లో తిరిగే నేతలు సైతం తమకేమీ లేదని ఎన్నికల్లో అఫిడవిట్లు దాఖలు చేస్తూ జనం చెవిలో పువ్వులు పెడుతున్నారు.

700 ఎకరాలున్నా కారు లేదంట..



ఒకనొక టైమ్‌లో పాలమ్మిన మంత్రి మల్లారెడ్డి నేడు కోట్లకు పడగలెత్తారు. ల్యాండ్ సెటిల్‌మెంట్ల నుంచి విద్యాసంస్థల వరకు ఈయన చేయని వ్యాపారం అంటూ లేదు. ఈ మధ్యన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ దిప్రెస్ కార్యక్రమంలో ల్యాండ్ కబ్జాలకు సంబంధించి ఆయనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ.. "తనకే 700 ఎకరాల భూమి ఉంది.. భూకబ్జాలు చేయాల్సిన అవసరం లేదు" అని కుండబద్దలు కొట్టారు.

హైదరాబాద్ చుట్టు పక్కల ఎకరా భూమి కనీసం రూ. కోటి నుంచి రూ.10 కోట్ల వరకు ధరలు పలుకుతున్నాయి. మంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం చూసినా ఆస్తి విలువ ఎంతుంటుందో ఊహించుకోవచ్చు. తాజాగా ఆయన సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లో మాత్రం తనకు సొంతగా కారు కూడా లేదని చెప్పారు. రూ.90 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు.

అందులో రూ.38 కోట్లు భార్య కల్పన పేరున ఉన్నాయని తెలిపారు. అయితే, తన పేరున రూపాయి కూడా నగదు లేదని పేర్కొన్నారు. వందల కోట్ల భూములు తనకు ఉన్నాయని స్వయంగా ఒప్పుకున్న మంత్రిగారు అఫిడవిట్లో మాత్రం కనీసం కారు కూడా పేర్కొనడం కొసమెరుపు.

అప్పుల్లో దానం నాగేందర్



1994 నుంచి 2018 సాధారణ ఎన్నికల వరకు ఆసీఫ్‌నగర్, ఖైరతాబాద్ నియోజకవర్గాల నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర దానం నాగేందర్‌ది. వైఎస్ రాజశేఖరరెడ్డి, అనంతరం రోశయ్య మంత్రివర్గాల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేశారు. నిత్యం ఖరీదైన కార్లు, విమానాల్లో ప్రయాణం చేసే కార్పొరేట్ మంత్రికి స్థిర చరాస్థుల కంటే అప్పులే ఎక్కువగా ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. తన పేరున రూ.22 కోట్ల ఆస్తులుండగా, బ్యాంకులు, వివిధ సంస్థల్లో రూ.47 కోట్ల అప్పులున్నాయని తెలిపారు. భార్య అనిత పేరున ఉన్న స్థిర, చరాస్థులు సైతం తనుకు ఉన్న అప్పుల కంటే తక్కువగా ఉన్నాయని చెప్పడం గమనార్హం.

పోరాటానికి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

కర్రలాగా సీపీఐ(ఎం) పనిచేస్తుంద న్నారు. రాజకీయాలతో మ్యూజికల్ చైర్స్ ఆడుకునే వాళ్లను గెలిపించుకోవాలా? నిరంతరం ప్రజలు, ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే వాళ్లను గెలిపించుకోవాలా? ఆలోచన చేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీని ఓడించమనే సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా.. కాంగ్రెస్‌కు ఓట్లేయమనడం సహేతుకం కాదన్నారు. వామపక్షాలకు కాకుండా బూర్జువా పార్టీలకు ఓట్లేస్తామనడం సరికాదన్నారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం..

దేశంలో బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్ని ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకొని, అన్ని పార్టీలను ఐక్యం చేస్తున్నామని తెలిపారు. కేరళలో కాంగ్రెస్, బెంగాల్‌లో తృణమూల్‌తో తగాదాలున్నా బీజేపీని ఓడించేందుకు సహకరిస్తున్నామన్నారు. తెలంగాణ లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కొంత ప్రయత్నం చేసిందని, అలాంటి స్థితిలో మునుగోడులో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ గొప్ప పార్టీ అనో.. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తెస్తుందనో.. ప్రజలకు మేలు చేస్తుందనో.. కాదన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సీపీఐ(ఎం) మాత్రమేనని స్పష్టంచేశారు. పోడు భూములు, ఇండ్ల స్థలాల గురించి పోరాటాలు చేస్తుంది సీపీఐ(ఎం) కాదా.. కేసులు పెడుతుంది బీఆర్ఎస్ కాదా.. అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదు..

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడించడానికి బీఆర్ఎస్ ఏమైనా పని కొస్తుందేమో.. అనుకున్నామని, కానీ ఇండియా కూటమిలో భాగస్వాములు కాబట్టి సీపీఐ(ఎం)తో ఎలా కలుస్తామని బీఆర్ఎస్ ప్రశ్నించిందని తెలిపారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కొని ఉందని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. రేపు ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ఊపు ఉంటే దాని చంకన, లేదంటే బీజేపీ చంకన కేసీఆర్ ఎక్కుతాడని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలోనూ బీఆర్ఎస్ లేదా.. అని ప్రశ్నించారు.

కాంగ్రెస్‌కు ఊడిగం చేయాలా?



కాంగ్రెస్ అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. 'ఖమ్మంలో ఒక్క స్థానం లేకుండా పొత్తులో ఎక్కడికి పోవాలి, వారికి ఊడిగం చేయడానికి పోవాలా..' అని ప్రశ్నించారు.

కేరళలో సీపీఐ(ఎం)ను ఓడించాలని.. తెలంగాణలో కమ్యూనిస్టుల ఉనికి లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా.. ఆ పార్టీ కన్నా బీజేపీ ప్రమాదకారి కాబట్టి కాంగ్రెస్‌తోపాటు ఇండియా కూటమిలో ఉన్నామని తెలిపారు. అంబాని, అదానీలు తప్ప ఈ దేశంలో ఎవరూ లేనట్టు బీజేపీ వ్యవహరి స్తోందన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున ఇప్పుడు పోటీ చేస్తున్నవాళ్ల గతంలో ఎక్కడున్నారని, రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా అని ప్రశ్నించారు. వీళ్ల రాజకీయ దళారీలు తప్ప నాయకులు కాదన్నారు. కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు.. హ్యాండ్ ఇచ్చే పార్టీ అని తెలిపారు. పదవులు, అధికారం తప్ప బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందన్నారు. ధనవంతులు, కార్మికులు, వ్యవసాయదారులు, కార్పొరేట్లు, ఉత్పత్తిదారులు దోపిడీదారులకు మధ్య పోటీ ఇదని అన్నారు.

బి.వెంకట్, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం: తమ్మినేని



ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గడ్డిపోచతోనైనా జట్టు కడతామన్నారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపీ గెలిచి ఉంటే రాష్ట్ర రాజకీయాలే మారేవని, కానీ వామపక్షాల అండతో దాన్ని అడ్డుకోవడం వల్లనే బీజేపీని అక్కడ ఓడించగలిగామని తెలిపారు. అనంతరం భారీ ప్రదర్శనగా వెళ్లి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో తమ్మినేని నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఖమ్మం అభ్యర్థిగా యర్రా శ్రీకాంత్ నామినేషన్ వేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తుది జాబితా విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించిన నీలం మధను పక్కన బెట్టి ఆయన స్థానంలో కట్టా శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్ కేటాయించారు. చార్మినార్‌కు మహ్మద్ ముజీబుల్లా షరీఫ్, మిర్యాలగూడకు బత్తుల లక్ష్మారెడ్డి, సూర్యాపేటకు రామిరెడ్డి దామోదం రెడ్డి, తుంగతుర్తికి ఎస్సీ మందుల సునిల్‌ను అభ్యర్థులుగా ప్రకటించారు. నామినేషన్లకు శుక్రవారం చివరి కావటంతో ఆయా నియోజక వర్గాలలో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరిచిన అభ్యర్థులు తుది జాబితాకై ఉత్కంఠగా ఎదురు చూశారు. కాంగ్రెస్ అధిష్టానం తుది జాబితా ప్రకటించటంతో ఆ ఉత్కంఠతకు తెరపడినట్టయింది.

రాజకీయ నాయకులు అపరిష్కృతమైన అవసరాన్ని తప్పక పరిష్కరించాలి

- స్వవు చేంజ్ నాయకులు

నవతెలంగాణ-హైదరాబాద్ : నవంబర్ 30న తెలంగాణ, అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో, స్వవు చేంజ్ నాయకులు అంజు అరోరా, దివ్య రాజేశ్వరి పూపద్రస్తా ప్రారంభించిన ఆన్‌లైన్ పిటిషన్ల పై చర్చ మొదలైంది. అనేక మంది సామాజిక కార్యకర్తల మాదిరిగానే, వారు కూడా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు తగిన పారిశుద్ధ్య సౌకర్యాల ఆవశ్యకత వంటి కొన్ని కీలక సమస్యలు పరిష్కరించబడలేదని నమ్ముతున్నారు. "గత సంవత్సరం, రాజ్యసభలో సమర్పించిన ఒక నివేదిక భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో చూస్తే, తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో అతి తక్కువ మరుగుదొడ్లు ఉన్నాయని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30,023 పాఠశాలల్లో, 2,124 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. పారిశుద్ధ్య సౌకర్యాలు లేని పాఠశాలలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం తెలంగాణ," అని అంజు అరోరా చెప్పారు.

దీపావళి సీజన్ కోసం డిజిటల్ గోల్డ్ పై PhonePe క్యాష్‌బ్యాక్ ఆఫర్లు

నవతెలంగాణ-హైదరాబాద్ : దంతేరస్ (ధన త్రయోదశి), దీపావళి 2023 పండుగ సీజన్‌ను పురస్కరించుకుని, 24K బంగారంపై ఉత్సాహపూరిత క్యాష్‌బ్యాక్ ఆఫర్లను అందించనున్నట్టు PhonePe నేడు ప్రకటించింది. PhonePe నుండి కనీసం రూ. 1000 విలువ కలిగిన డిజిటల్ బంగారం కొనుగోలు చేసే వినియోగదారులు, రూ.3000 వరకు గ్యారంటీ క్యాష్‌బ్యాక్‌లి అందుకోవచ్చు. ఈ ఆఫర్ నవంబర్ 9-12, 2023 మధ్య జరిపే వన్-టైమ్ లావాదేవీలన్నిటికీ (ఒక వినియోగదారుకు ఒకసారి) చెల్లుతుంది.

ఇచ్చంపల్లి నుంచి గోదావరి జలాల తరలింపు యోచన



నదుల అనుసంధానంపై రేపు కీలకభేటి

- డీపీఆర్ ఆమోదం పొందితే రాష్ట్రం హక్కులకు విఘాతం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానాన్ని మళ్లీ తెరమీదికి తెచ్చింది. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా నదుల ద్వారా కావేరికి మళ్లించడానికి ఉపక్రమించింది. రాష్ట్రానికి 1975లో బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన గోదావరి జలాలు ఇంతవరకు వినియోగించలేదు. 980 టీఎంసీల గోదావరి జలాలపై తెలంగాణకు ఉన్న హక్కులో 680 టీఎంసీలు మాత్రమే వాడుకుంటున్నది. గోదావరిపై నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రస్తుతం ఉపయోగంలోకి వచ్చే అవకాశంలేదు. నదుల అనుసంధానంతో తెలంగాణకు నష్టంకలిగే అవకాశాలే కనిపిస్తున్నాయి. ఎలాంటి సమస్యాలేని గోదావరి జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్‌తో కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చోపచర్చలు చేస్తున్నది. ఇలా ఇప్పటికే 17 సమావేశాలు నిర్వహించింది. దీనికి నదుల అనుసంధానం అనే పేరు పెట్టింది. ఏపీకి చెందిన వెదిరె శ్రీరామ్‌ను చైర్మెన్‌గా పెట్టి కార్యక్రమాన్ని నడిపిస్తున్నది.

పునర్విభజన చట్టంలో భాగంగా చేసిన జల కేటాయింపులతోనే ఇప్పటివరకు నడుస్తున్నది. గత రెండేండ్లుగా గోదావరి-కృష్ణా- పెన్నా-కావేరీ నదుల లింక్ పేర గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు తీసుకుపోయేందుకు ఇప్పటికే ఓ ప్రతిపాదన రూపొందించిన సంగతి తెలిసిందే. దీనిపై ఆయా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ప్రయత్నం చేస్తున్నది. ఇందుకు నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీని వేసింది. 18వ అత్యున్నత సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరగనుంది. దీనికి కేంద్ర జలసంఘం చైర్మెన్, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సాగునీటి శాఖ కార్యదర్శులతోపాటు ఇతర సభ్యులు హాజరవుతున్నారు. ఎజెండాలో గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్టు, కెన్-బెట్వా లింక్ ప్రాజెక్టు, పర్బతి-కలిసింద్-చంబల్ ప్రాజెక్టు, కోసి-మెచీ లింక్ ప్రాజెక్టు, ఇతర అంశాలు ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఇందులో కోసి-మెచి లింక్ ప్రాజెక్టు ద్వారా మన దేశానికి సాగునీటిని తీసుకుపోయేందుకు నేపాల్ ప్రభుత్వం అంగీకరించడం లేదు.

బంపర్ హాలిడే షాపింగ్ సీజన్ కోసం సిద్ధంగా ఉన్న అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ఎగుమతిదారులు

నవతెలంగాణ-వరంగల్ : అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్‌లో భారతీయ ఎగుమతిదారులు వార్షిక బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే (బిఎఫ్‌సిఎమ్) సేల్ ఈవెంట్‌ల సందర్భంగా మిలియన్ల సంఖ్య లో 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారని అమెజాన్ ఈరోజు ప్రకటించింది. ఈ సంవత్సరం, వినియోగదారులకు గత సంవత్సరం ఈవెంట్ కంటే షాపింగ్ చేయడానికి ఎక్కువ రోజులు అందుబాటులో ఉంటాయి. భారతీయ ఎగుమతిదారులు అమెజాన్ యొక్క గ్లోబల్ వెబ్‌సైట్‌లలో 50,000 కొత్త ఉత్పత్తులను విడుదల చేశారు, ఇవి నవంబర్ 17న ప్రారంభమై నవంబర్ 27న ముగిసే సేల్ లో అందుబాటు లో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ కస్టమర్‌లు హోమ్ మరియు కిచెన్, STEM టాయ్, దుస్తులు, ఆరోగ్యం వ్యక్తిగత సంరక్షణ, కార్యాలయ ఉత్పత్తులు, ఆభరణాలు, అందం మరియు ఫర్నిచర్ సహా అనేక రకాల ఉత్పత్తులను భారతదేశవ్యాప్తంగా ఎగుమతి దారుల వద్ద కనుగొని ఆనందించగలరు. బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా హాలిడే సీజన్ ప్రారంభానికి గుర్తుగా జరిగే రెండు ముఖ్యమైన కార్యక్రమాలు ఈ సమయంలో కస్టమర్‌లు ఇంట్లో ఉపయోగించడానికి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు బహుమతిగా ఇవ్వడానికి వస్తువులను చూస్తున్నారు.

ఈ పండుగ సీజన్‌లో మీ అతిథుల కోసం 3 ఆలోచనాత్మకమైన బాదం బహుమతులు

నవతెలంగాణ-హైదరాబాద్ : దీపావళి సమీపిస్తున్న వేళ, బహుమతి ఇవ్వడమనేది కృతజ్ఞత మరియు ఆప్యాయత యొక్క అర్థవంతమైన వ్యక్తీకరణ అవుతుంది. ఆలోచనాత్మకంగా ఎంచుకున్న బహుమతులు బంధాలను బలోపేతం చేస్తాయి మరియు సంరక్షణను తెలియజేస్తాయి. ఈ పండుగ సీజన్‌లో మీ అతిథుల కోసం మీరు పరిగణించగల మూడు ఎంపికలు ఇక్కడ ఉన్నాయి. బాదంపప్పులు ఆరోగ్యం మరియు చైతన్యానికి చిహ్నం, మీ అతిథులకు అద్భుతమైన బహుమతి ఎంపికగానూ నిలుస్తుంది. ఫైబర్, ప్రోటీన్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు, అలాగే కొన్ని విటమిన్లు మరియు ఖనిజాలు వంటి పోషకాలను కలిగి ఉన్నాయి. ఆరోగ్య బుట్టను సృష్టించడం అనేది మీ ప్రియమైన వారి శ్రేయస్సు పట్ల నిజమైన శ్రద్ధను తెలియజేసే ఆలోచనాత్మక సంజ్ఞ. బాదం, ఆర్గానిక్ హెర్బల్ టీలు, నో షుగర్ ముయెస్లీ మరియు డార్క్ చాక్లెట్‌లు వంటి పోషకాలు అధికంగా ఉండే ఎంపికలను చేర్చండి.

పండుగలు అంటేనే చిరుతిళ్ళు కనిపిస్తుంటాయి. ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను ఎంచుకోవడం వల్ల మన శరీరానిక్ ఆరోగ్యం జోడించుకుంటూ వేడుకను ఆస్వాదిస్తాం.

పాలస్తీనా పిల్లల ప్రాణాలే లక్ష్యంగా..



ప్రపంచ సమకాలం

పాలస్తీనాకు చెందిన గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిలో హతులవుతున్న వారిలో పిల్లల శాతం ఎందుకు ఎక్కువగా ఉందో చెప్పటానికి లండన్ నుంచి వెలువడే ప్రముఖ పత్రిక "ద ఎకనామిస్టు" ఒక వ్యాసంలో ప్రయత్నించింది. రెండు బలమైన దేశాల మధ్య దీర్ఘ కాలంటీ కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో చనిపోయిన దాదాపు 10వేల మంది పౌరులలో పిల్లల సంఖ్య కేవలం 550. కాబట్టి గాజాలో పిల్లలు ఎక్కువ సంఖ్యలో చనిపోవటానికి ఒక ముఖ్య కారణం పాలస్తీనా జనాభాలోగల యువత ప్రాబల్యమేనని "ద ఎకనామిస్టు" తేల్చింది. అయితే అసలు విషయం ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా పౌరుల ను ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని మారణకాండను కొనసాగిస్తూ యుద్ధ నేరానికి పాల్పడుతోంది. దీనికి పశ్చిమ దేశాల మద్దతు ఉంది. "ద ఎకనామిస్టు" రాసింది పాలస్తీనాలో జరుగుతున్న మానవ హననంపై పశ్చిమ దేశాల మీడియా రాస్తున్న కదనాలకు ఒక చక్కని ఉదాహరణ.

పాలస్తీనా పౌరుల ప్రాణాల విలువ, వేదన ఇజ్రాయిల్ పౌరుల ప్రాణాల విలువకు, వేదనకు సమానం కాదని చెప్పటమే ఇటువంటి కదనాల ఉద్దేశమని మిడిల్ ఈస్ట్ ఇన్స్టిట్యూట్స్ ప్రోగ్రాం ఆన్ పాలస్తీనియన్-ఇజ్రాయిలీ అఫైర్స్ డైరెక్టర్, ఖాలిద్ ఎల్జిండీ న్యూస్ వీక్ పత్రికకు వివరించాడు. ఇతరుల ప్రాణాలు అంతగా విలువైనవి కావనే భావన మానవ హననంలో ప్రధానాంశంగా ఉంటుందని 1948 లో జరిగిన యుఎన్ జినొసైడ్ కన్వెన్షన్ పేర్కొందని, పాలస్తీనాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండ ఒక పాఠ్య పుస్తకంలో రాసినట్టుగా జరుగుతోందని హెూలకాస్ట్ నిష్ణాతుడు రాజ్ సెగల్ అన్నాడు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మానవ హననాన్ని వివరించటంలో పశ్చిమ దేశాల ప్రభుత్వాలు, మీడియా చేస్తున్న వక్రీకరణలు ఇజ్రాయిల్ లోని ఫాసిస్టు పాశవికతను బలోపేతం చేస్తాయి. మరోవైపు పాలస్తీనా వాసులకు సహాయ సహకారాలను అందించాలని ఆశించేవారిని టెర్రరిస్టుల మద్దతుదారులుగా ముద్రవేసి వారిపట్ల సహానుభూతి లేకుండా చేయటానికి ఈ వక్రీకరణలు ఉపయోగపడతాయి.

గాజాలో ఇజ్రాయిల్ కావాలనే పిల్లలను హతమారుస్తున్నదన్న వాస్తవాన్ని దాచిపెట్టి పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటంవల్లనే చనిపోయిన వారిలో పిల్లలు ఎక్కవగా ఉంటున్నారని "ద ఎకనామిస్టు" ఎంతగా వక్రీకరించినా అసలు విషయం దాగదు. ఇజ్రాయిల్ అనుంగు మిత్రదేశం అమెరికా ప్రకారం పాలస్తీనా వాసులను హింసించటం, చంపటం ఇజ్రాయిల్ తన స్వీయ రక్షణ హక్కును కాపాడుకోవటం కొరకే చేస్తోంది. నిజానికి ఇజ్రాయిల్ దురాక్రమణదారు. దురాక్రమణ చేసే దేశానికి స్వీయ రక్షణ హక్కు ఉండదనేది అందరికీ తెలిసిన విషయమే. పాలస్తీనా వాసులు పిల్లల సంఖ్యను పెంచటాన్ని ఆయుధంగా వాడుతున్నందున ఇజ్రాయిల్ తన స్వీయ రక్షణ కొరకు వారిని లక్ష్యంగా చేసుకుని హతమార్చటం సరియైన చర్యేనని "ద ఎకనామిస్టు" ప్రచురించిన వ్యాసం సమర్థిస్తోంది.

ప్రస్తుతం గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దురాక్రమణలో 10వేల మంది పాలస్తీనీయులు చపోయారు. వీరిలో సగం మంది పిల్లలు. ఇంతటి హేయమైన మానవ హననాన్ని సమర్థిస్తున్న అమెరికా ప్రపంచంలో ఒంటరి అవుతోంది. ఈ మారణ కాండను మానవాళి మరువదు. మన్నించదు.

దివాళా అంచున ఉక్రెయిన్!



ఉక్రెయిన్‌ని రష్యాపై యుద్ధానికి ఎగదోసిన అమెరికా తాను అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని స్థిరంగా ఉంచలేకపోతోంది. ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న నిధుల సరఫరా అడుగంటిందని, దానితో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని ఉక్రెయిన్‌కు అందిస్తున్న సహాయాన్ని పర్యవేక్షిస్తున్న అమెరికన్ ప్రభుత్వ ఏజన్సీ హెచ్చరించింది. "మాకు ప్రత్యక్ష బడ్జెట్ మద్దతు ఇక ఎంతమాత్రం లేదు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో చివరి నిధుల విడుదల కూడా పూర్తయింది. రానున్న నెలల్లో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్వహించటానికిగల ఉక్రెయిన్ సామర్థ్యం బలహీనపడటమే కాకుండా యుద్ధాన్ని కొనసాగించగల శక్తిని కూడా ఉక్రెయిన్ కోల్పోతుంది." అని యుఎస్ ఎయిడ్ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్ ఎరిన్ మెకీ సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ ముందు వాంగ్మూలం ఇచ్చింది.

అమెరికా ప్రభుత్వ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్30వ తేదీనాడు ముగిసింది. ఉక్రెయిన్ తన సైనిక, సైనికేతర వ్యయం కోసం అమెరికాపైనే ఆధారపడుతోంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్, ఇజ్రాయిల్ దేశాలకు సంయుక్తంగా అత్యవసర సహాయాన్ని అందించటానికి 106 బిలియన్ డాలర్ల మొత్తాన్ని ప్రతిపాదించాడు. అయితే ఇంతవరకు అమెరికా కాంగ్రెస్ ఉక్రెయిన్ కోసం నిర్దేశించిన సహాయాన్ని ఆమోదించలేదు. అమెరికా తక్షణమే ఉక్రెయిన్ కు సహాయాన్ని అందించకపోతే ఆ దేశం నగదును ముద్రించటం లేక వేతనాలను చెల్లించకపోవటం వంటి చర్యలకు ఉపక్రమించవలసి ఉంటుంది. అదే జరిగితే ఉక్రెయిన్ లో అతి ద్రవ్యోల్బణం వస్తుంది. అది ఆ దేశ యుద్ధ సన్నద్ధతను దెబ్బతీస్తుంది. దానితో యుద్ధంలో రష్యా గెలుపు, ఉక్రెయిన్ ఓటమి ద్వారా అమెరికా ఓటమి కూడా ఖాయం అవుతుంది.